# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, నవంబరు 14, 2002

11వ శా. స. IX స. వాల్యూం -- VIII నంబరు -- 4

శక సంవత్సరము - 1924, కార్తీకం - 23

**THURSDAY, THE 14h NOVEMBER , 2002**

**11 L.A. IX S. VOL-- VIII No. - 4**

23- KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| | | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| | | |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | | |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( తొమ్మిదవ సమావేశము : నాల్గవరోజు )
## గురువారము, నవంబరు 14, 2002
## సభ ఉ. గం. 8.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక

1.సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
3.స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సంతాప ప్రతిపాదనలు
7. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
8. ప్రభుత్వ బిల్లులు

1. 2002, ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ శాసనాల (సవరణ) బిల్లు
2. 2002, ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక మత సంస్థల మరియు దేవాదాయముల (సవరణ) బిల్లు
(ప్రవేశపెట్టబడినవి)

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

1. మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి
2. ఎస్.సి. మరియు ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గురించి

---------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో వున్న భూములన్నీ కబ్జా అవుతున్నాకూడా ప్రభుత్వం ఇంత నిస్సహాయ స్థితిలో వుంటే ఎలా?

(ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన పలువురు సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి 'వార్త' పత్రికను ప్రదర్శించారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- సెక్రటేరియట్‌ను కూడా ఇవాళో, రేపో కబ్జా చేస్తారేమో అనే భయం వున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- యూనివర్శిటీలో జగ్జీవన్‌రాం, అంబేద్కర్, మహాత్మాగాంధీ మొదలగు వారి ఫోటోలు తొలగిస్తున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఇంత ముఖ్యమైన సబ్జక్ట్ వుంటే రెవిన్యూ మంత్రిగారు వినడం లేదు.

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhara Reddy and others regarding grabing of prime Government land worth hundreds of crores of rupees in Hyderabad, Rangareddy districts and neighbouring areas and also irregular allotment of prime land to Golf Court in Rangareddy district has been dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding removal of photographs of Dr. Baba Sahab Ambedkar, Jyothi Rao, Mahatma Gandhi and Babu Jagjeevan Ram in the Andhra University and dictatorial attitude of Vice Chancellor towards students for which the students are agitating has been disallowed.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఒక సబ్‌మిషన్ మేడమ్.

మేడమ్ స్పీకర్:- నో, నో. దయచేసి కో ఆపరేట్ చెయ్యండి. ఇప్పటికే రెండు 304లు, రెండు 74లు వున్నాయి. మీరు ఇంకొక ఫారంలో వస్తే రేపు నేను చర్చకు ఎలా చేస్తాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందున మూవ్ చేయడం మా రైట్. కబ్జా అవుతున్నదా లేదా అనేది చెప్పమనండి.

డా. పి. జగన్మోహనరావు(బొబ్బిలి):-స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇస్తానని మంత్రిగారిని చెప్పమనండి. క్లారిఫికేషన్స్ అడగము. చర్చ కావాలని అడగడం.

మేడమ్ స్పీకర్:- ఎలా చేస్తాను. చర్చ చెయ్యండి. వేరే ఫారమ్‌లోరండి.

SRI K.R.SURESH REDDY: We are suggesting a time saving method. Let them make a statement.

SRI D. NAGENDER: We will not seek any clarification. You give a ruling. You ask them to give a statement. We will not ask any clarification.

మేడమ్ స్పీకర్:- నేను ఎలా చేస్తానని అన్నాను గదా. మీరు సహకరిస్తే ఈ రోజు రూల్ 74 మరియు 304 పూర్తి చేసుకుంటాము. రూల్ 74 క్రింద ఇవ్వండి. మీ టర్మ్ వస్తుంది. నేను చర్చకు ఎలా చేస్తాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- చర్చకు రావు మేడమ్. స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్:- ఎందుకు రావండి. మీరు సహకరించరు. రాదు అనే నిర్ణయానికి వస్తే ఎలా? ఇది కరెక్ట్ కాదు.

శ్రీ పి. జగన్మోహనరావు:- ఒకసారి భూములు పోయిన తరువాత మరల రావమ్మా.

మేడమ్ స్పీకర్:- వేరే ఫారమ్‌లోరండి, మీ టర్న్ ఖచ్చితంగా వస్తుంది. ఎలా చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- టైమ్ లేదు తల్లీ. తమరికి తెలియనిది ఏమీ లేదు.

మేడమ్ స్పీకర్:- ఏ రోజు ఎజెండా ఆ రోజు ముగిస్తే టైమ్ లేకుండా ఎలా వుంటుంది.

శ్రీ డి. నాగేందర్:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. మేము క్లారిఫికేషన్స్ అడగము.

మేడమ్ స్పీకర్:- స్టేట్‌మెంట్‌కు క్లారిఫికేషన్స్ వుండవు నాగేందర్. దయచేసి కూర్చోండి. వేరే ఫారమ్‌లోరండి నేను ఎలా చేస్తాను.

SRI Y. RAMAKRISHNUDU: This type of raising questions should not be a practice and should not be encouraged. Because there was an urgency, the Government came forward to give information to the House on earlier occasion. But every time, they give some notice and press for some information or reply or statement. It is not at all good. It is not specific. They can come in different form. The Government will definitely apply its mind. This is not correct.

SRI K.R.SURESH REDDY(Balakonda): We object to what the Hon'ble Minister says. The Hon'ble Minister says that what we have given is not specific. In our Adjournment Motion we have specifically mentioned that the prime Government land worth hundreds of crores of rupees in Hyderabad, Ranga Redy districts and neighbouring areas is grabbed. It is a matter of utmost public importance. When crores and crores worth of Government land is grabbed, if the Government does not feel,it is a great loss to the Government and therefore, we have come in the right form and we have given the adjournment motion. Let the Government make a statement.

MADAM SPEAKER: You come in another form. I will allow.
ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు
## వర్తక సమస్య పరిష్కార వేదికను గూర్చి వర్తకులకు సమాచారం

**ప్రశ్న నెం. 31 ( 5574)**

**డా. కె. లక్ష్మణ్** (ముషీరాబాద్)- గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) వ్యాపారుల సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన 'వర్తక సమస్య పరిష్కాం వేదిక' గురించి వ్యాపారులకు సమాచారాన్ని ఇవ్వడంతో సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి గురించి ప్రభుత్వానికి తెలుసా?
(ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి ( శ్రీ కె. విజయరామారావు)**

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని రెండు, మూడు ప్రశ్నలకు స్పష్టంగా జవాబు కోరుతున్నాను. వాణిజ్య సంబంధ విషయంలో వర్తకుల మీద అధికారుల హరాస్‌మెంట్ కానీ ఇతర లైసన్సింగ్ విధానంలో కానీ అనేక సమస్యలను వారు ఎదుర్కొంటున్నారు. అందుచేత ఆ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రభుత్వం వారికి అందుబాటులో వుండి ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కారం చేయడానికి కమీషనర్‌గారు ప్రత్యేకంగా 'వర్తక సమస్య పరిష్కార వేదిక ' అనేది ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా? ఇది జులై 6వ తారీఖున ఉత్తర్వులు జారీ చేస్తే ప్రతి నెల రెండవ సోమవారం నాడు విధిగా సమావేశాలు జరిపి వారి సమస్యలన్నీ వేదిక దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేసి వర్తక సంఘాలకు, డీలర్లకు సమాచారం అందజేయాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినట్లుగా మీరు భావిస్తున్న విషయం వాస్తవమేనా? వేదికలు మీరు ఏర్పాటు చేశారా? ఆ వేదికలు ఎవరి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి? ఎంత మంది అధికారులను ఆ వేదికలో పొందుపరిచారు? ఇప్పటి వరకు ఇలాంటి సమావేశాలు ఎన్ని జరిపారు? డివిజన్‌వారీగా, జోనల్‌వారీగా మీరు జరిపినట్లయితే అందులో వర్తకులు ప్రధానంగా ప్రస్తావించిన సమస్యలు ఏవి? వాటిని ఏ మేరకు పరిష్కరించారు? వాటి మినిట్స్ కూడా మెయిన్‌టైన్ చేసి వారికి విధిగా ఆ సమాచారాన్ని అందజేశారా? ఎందుకంటే హైదరాబాద్‌లో అనేకమైన సంఘాలున్నాయి. మా చిక్కడపల్లి ప్రాంతంలో ఫెడరేషన్ ఆఫ్ కామర్స్ వున్నది. ఇలాంటి సమావేశాలు జరిగినట్లు వారి దృష్టికి రాలేదని చెబుతున్నారు. ప్రధానంగా ఈ రాష్ట్రం మొత్తాన్ని ఒక సింగిల్ జోన్‌గా పరిగణించి గూడ్స్ అన్నీ కూడా ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి తరలించడానికి ఫ్రీ జోన్‌గా ఏర్పాటు చేయమని, అదే విధంగా వే బిల్ సిస్టం కానీ, ఆక్ట్రాయ్ కానీ, టోల్‌ట్యాక్స్ కానీ ఇవన్నీ అబాలిష్ చేసి సింగిల్ పాయింట్ సిస్టం క్రిందకు తీసుకురావాలని కోరామని కొన్ని సంఘాలు చెప్పాయి. ఇటీవల ప్రధానంగా హైదరాబాద్‌లో 'ఈసేవా' సెంటర్స్ అనేకం ప్రారంభించారు. ఆ సెంటర్స్ ద్వారా లైసన్సింగ్ వారు పొందే అవకాశాలు మీరు కల్పించారా, లేదా?

శ్రీ కె. విజయరామారావు:- అధ్యక్షా, ఈ వేదికలను ఏర్పాటు చేసిన మాట వాస్తవమే. జూన్ నెలలో ఇది రాష్ట్ర స్థాయిలో అన్ని ఆర్గనైజేషన్స్‌తోటి మాట్లాడి ముఖ్యంగా ఫ్యాక్స్‌తోటి ఎక్కడికక్కడ సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కారించాలన్న అభిప్రాయంతో గ్రీవెన్సెస్ రిడ్రెసల్ ఫోరం ప్రతి డివిజన్‌లో వుండే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ తరువాత ప్రతి నెల రెండవ సోమవారం నాడు ఇది సమావేశమవుతుంది. జులై నుంచి ఆక్టోబర్ వరకు 30 సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ 30 మీటింగుల ప్రొసీడింగ్స్ అన్నీ వున్నాయి. ఆ ఏరియాలో వున్న వాణిజ్య సంస్థలకు, ఆర్గనైజేన్స్‌కు, కొంత మంది డీలర్స్‌కు కూడా ఇంటిమేషన్ చేయడమే గాకుండా వాళ్లందరికి కూడా ప్రెస్ రిలీజెస్ ద్వారా ఏర్పాటు చేయడం జరగింది. 119 గ్రీవెన్సెస్ సమావేశం దృష్టికి రావడం జరిగింది. అందులో 106 సమస్యలు సెటిల్ అయ్యాయి. ఇంకా 13 గ్రీవెన్సెస్‌ను సెటిల్ చేయవలసిన అవసరం వున్నది. ఈ పెండింగ్ గ్రీవెన్సెస్ విషయం కొంచెము సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వున్నది. అవి కొన్ని కమాడిటీస్‌కు సంబంధించిన ట్యాక్స్ రిడక్షన్, అదే విధంగా టర్నోవర్ లిమిట్ పెంచే విషయం గురించి, తరువాత అలవెన్స్ ఆఫ్ డిస్కౌంట్ ఆన్ పేమెంట్ ఆఫ్ అడ్వాన్స్ ట్యాక్స్. అలాగే కమాడిటీస్ క్లాసిఫికేషన్ విషయం కూడా చెప్పడం జరిగింది. కమర్షియల్ ట్యాక్స్ ఆఫీస్ ఇబ్రహీంపట్నం మరియు జగ్గయ్యపేట ఇలాంటి విషయాలు పొందుపరచడం జరిగింది. ఇదే గాకుండా గౌరవ సభ్యులు చెప్పిన విషయం ఒక జోన్‌ను సింగిల్ పాయింట్ అనే విషయంగా మన రాష్ట్రంలో ప్రోగ్రెసివ్‌గా చాలా ఇంటర్నల్ చెక్ పోస్టులనుఅబాలిష్ చేస్తున్నాము. ఇప్పటికే చాలా చెక్ పోస్టులు అబాలిష్ చేశాము. ఇంకా కొన్ని వున్నాయి. వాటిని కూడా త్వరలోనే అబాలిష్ చేయాలని అనుకుంటున్నాము. దీని వలన రాష్ట్రంలో వస్తువుల రవాణా సులభ సాధ్యం చాలావరకు అయింది. ఇంకా

మిగిలిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. తరువాత పే బిల్స్‌ను సరళీకృతం చేయడం కోసం చాలా కంప్లైయింట్స్ వచ్చాయి. పేబిల్స్ ఇవ్వడంలో అలస్యం అవుతుందని చెప్పారు. అందుకని గత ఆరు నెలల నుంచి డోర్ డెలివరీ సిస్టం ఆ పే బిల్ కోసం కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్స్ ఇళ్ల చుట్టు కానీ, ఆఫీసుల చుట్టు కానీ తిరగకుండా ఆ కంపెనీ వాళ్లే అక్కడికే వచ్చేటట్లు అది ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అందరికి ఒకేసారి ట్రాన్స్‌లేట్ చేయడం అంత ఈజీ కాదు కాబట్టి లార్జ్ ట్యాక్స్ పేయింగ్ యూనిట్స్‌ను ముందు ఐడెంటిఫై చేస్తే అంటే ప్రతి 25 డివిజన్స్‌లో ఐడెంటిఫై చేసి వాళ్లకు డోర్ డెలివరీ చేయడం జరుగుతున్నది. బట్ ఇన్ కోర్స్ ఆఫ్ టైమ్ వచ్చే కొన్ని నెలలలోనే, సంవత్సరం లోపల అందరికి డోర్ డెలివరీ ఇవ్వాలనే అభిప్రాయం వున్నది. ఇంకా అంతకంటే అడ్వాన్స్‌గా కుడా వెడుతున్నాము. సాంకేతికంగా కంప్యూటర్స్‌ను వాడుకుని కంప్యూటరైజేషన్ పూర్తి అయిన తరువాత ఎవరి పే బిల్ వారే కంప్యూటర్‌లో జనరేట్ చేసుకునేటట్లు అది వాళ్ల ఎకౌంట్‌లోకి వెళ్లేటట్లు ఏర్పాటు కూడా చేస్తున్నాము. సభ్యులు చెప్పినట్లు 'ఈసేవా' సెంటర్స్ ద్వారా గత సమావేశం నుంచే చేయిస్తున్నాము. రిజిస్ట్రేషన్స్ కూడా 'ఈసేవా ' సెంటర్స్ ద్వారా అయితే బాగుంటుందని అడిగారు. తప్పకుండా ఆ విషయం కూడా త్వరలోనే చూస్తాము. ట్యాక్స్ పేమెంట్ చాలా కాంప్లికేటెడ్‌గా వుంటుంది. వాటి చలానాల విషయంలో ప్రభుత్వం అకౌంటెంట్ జనరల్‌తో కన్సల్ట్ చేసిన తరువాత వాటి ఫార్మెట్ కూడా మార్చడం జరిగింది. ఆ విధంగా ఎన్నో స్టెప్స్ తీసుకోవడం జరుగుతూ వున్నది. సభ్యులు అడిగిన అన్ని పాయింట్స్‌కు సమాధానం ఇచ్చానని తలుస్తున్నాను.
ఉ.8.50

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) : మేడమ్, ఆగష్టులో తాడేపల్లిగూడెంలోనూ,కాకినాడలోనూ, సెప్టెంబరు నెలలో మా నెల్లూరులోనూ ఈ వర్తక సమస్య పరిష్కార సదస్సును నిర్వహించారు. వర్తక సమస్య పరిష్కార వేదిక అనే దాని కన్నా వర్తక సమస్యల వేదిక అంటే బాగుంటుందేమో అని నా అభిప్రాయం. నెల్లూరుకు సంబంధించినంతవరకు, ఇద్దరు డిప్యూటి కమిషనర్లు, ఒక జాయింట్ కమిషనర్ ఆ సదస్సుకు రావలసి ఉండగా జె.సి. రాలేదు. ఈ వేదిక ద్వారా 100 సమస్యల వరకు పరిష్కారం అయ్యాయని మంత్రిగారు చెపుతున్నారు. మా వరకు మేము అడిగిన ఒక్క సమస్య కూడ పరిష్కారం కాకపోగా, ఆ మీటింగ్‌లో వర్తకులను విపరీతంగా దబాయించి, బెదిరించినటువంటి సందర్భాలను మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ మీటింగ్‌కు హాజరయ్యే అధికారులకు వచ్చే దానికి, పోయే దానికి టి.ఎ ., డి.ఎ.లు మాత్రం తీసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. ఈ మీటింగ్‌లు వట్టి బూటకం . మీకు కావాలంటే నేను చూపిస్తాను. పే బిల్స్ విషయంలో కొద్దిగా ఎవరైనా ఏదైనా ఇచ్చినట్లయితే పే బిల్స్‌లో కమోడిటీస్ పేర్లు వ్రాయకుండానే ఇచ్చేస్తున్నారు, ఇవ్వని వారికి పేర్లు వ్రాసి పే బిల్స్ ఇస్తున్నారు. దాని తరువాత, పే బిల్స్‌లో ఏదైన బరువు పెట్టినట్లయితే అందులో వ్యాలిడిటీ డేట్స్ వ్రాయడం లేదు, ఇవ్వని వారికి వ్రాస్తున్నారు. నా దగ్గర రెండు పే బిల్స్ ఉన్నాయి, అవి మీకు పంపిస్తానమ్మా . పే బిల్స్‌ను ఇప్పుడు ఇళ్ల వద్దకే తెచ్చిస్తామంటున్నారు. ఇంటి వరకు పని లెదు, ఆఫీసుకు వెళ్లి అడిగిన వారికి ఇస్తే చాలు . ఒక్కొక్క సి.టి.ఓ. తన ఆఫీసుకు రారాజుగా వ్యవహరిస్తాడు. ఎవరైనా ఇచ్చే బరువులను బట్టి పే బిల్స్ లో తేడాలుంటున్నాయి. కాబట్టి ఆ తేడాలు లేకుండా ఇ--సేవా కాని ఇంకొక సేవ లేదా శ్రీవారి సేవ ఏదో ఒకటి, అటువంటి సెంటర్స్ ద్వారా పే బిల్స్ ఇప్పించి, వర్తకులను కాస్త బ్రతకనిస్తే, వాళ్లు ఏదైన కాస్త ట్యాక్స్‌లు కట్టడానికి వీలుంటుంది. సింగిల్ పాయింట్ ట్యాక్సేషన్ పెట్టాలని కోరుతున్నాను. అదే విధంగా పే బిల్స్‌ను అందరికీ ఒకే విధంగా ఇచ్చే పద్ధతిని తీసుకొని రండి. ఒక్కొక్క సి.టి.ఓ. ఒక్కొక్క రకంగా పే బిల్స్ ఇవ్వడం ధర్మం కాదు అని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. దీంట్లో నుండి మంచి పరిష్కార మార్గం రావాలని కోరుకొంటున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి): అధ్యక్షా, ఇంప్రూవ్డ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వచ్చిన దరిమిలా వీడియో కాన్ఫరెన్స్, టెలి కాన్ఫిరెన్స్ తీసుకొని వచ్చి, ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా నడుస్తున్నదని చెపుతున్నాం . కాని దురదృష్ట వశాత్తు కమర్షియల్ ట్యాక్సెస్ డిపార్టుమెంట్‌లో ఏమవుతున్నదంటే కంప్యూటరీకరణ అని చెప్పి ట్విన్ సిటీస్‌లో ఉన్న జాయింట్ కమీషనర్, డెప్యూటీ కమీషనర్,

సి.టి.ఓ. కార్యాలయాలన్నీ సెంట్రలైజ్డ్ మెథడ్‌లో పెట్టారు. అప్పుడు ఈ మంత్రిగారు లేరు. అయితే దీని వల్ల ట్రేడర్స్ ట్యాక్స్ ఏవేజన్ చేయడానికి వీలుచేసినట్లు అయింది. కుకట్‌పల్లిలో ఉండే ఆఫీసర్ మోజాంజాహి మార్కెట్ దగ్గర ఉన్న ఆఫీసులో అటెండన్స్ వేసుకొని, అక్కడ నుండి ఆయన ట్యాక్స్ కలెక్షన్‌కు వెళ్లుతున్నాడో తెలియదు, ఇంటికి వెళ్లుతున్నాడో తెలియదు, మామూళ్లు వసూలు చేసుకోవడానికి పోతున్నాడో తెలియదు. దీని వల్ల ట్విన్ సిటీస్‌లోని ట్రేడర్స్ ట్యాక్స్ ఎవేజన్‌కు పాల్పడే వీలు చిక్కుతున్నది.

అదే విధంగా డిస్ట్రిక్ట్స్‌లో ఒక డి.సి., సి.టి.ఓ. వన్, టూ, త్రీ అంటూ ఆఫీసులుంటాయి. ఇప్పుడు మీరు జస్టిస్ ఎట్ డోర్ స్టెప్స్ అంటున్నారు. కాబట్టి అక్కడ వే బిల్స్‌ను సకాలంలో సత్వరంగా ట్రేడర్స్‌కు అందేటట్లు చేయండి. ఆ విధంగా అధికారులను చక్కగా పనిచేయించి, మామూళ్ల వసూలు కాకుండా, ట్యాక్స్ వసూలు చేసే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు మంచి హృదయంతో ఈ సలహాలను స్వీకరించవలసిందిగా కోరుతున్నాను. గతంలో కూడ వారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. అధికారులు ట్యాక్స్ వసూలు చేయడం లేదు. దాని వల్ల రాష్ట్రానికి రావలసిన రెవెన్యూ రావడం లేదు.

శ్రీ కె. విజయరామారావు : అధ్యక్షా, సమస్య పరిష్కార వేదికలో ముగ్గురు సభ్యులుంటారు. జె.సి. సభ్యుడుగా ఉండరు. నెల్లూరుకు సంబంధించినంతవరకు డెప్యూటీ కమిషనర్ ప్రెసిడెంట్‌గా ఉంటారు. నేబరింగ్ డెప్యూటీ కమీషనర్లు ఇద్దరు సభ్యులుగా ఉంటారు. ఇది కేవలం అప్పటికప్పుడు ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించడానికి ఉద్దేశించబడింది. వే బిల్స్ గురించి వివేకానందరెడ్డిగారు, వెంకటేశ్వర్‌గార్లు మాట్లాడుతూ వే బిల్స్ జారీ చేసే విషయంలో జరుగుతున్న అవకతవకల గురించి చెప్పారు. వే బిల్స్ కమోడిటిస్ పేర్లు రాయరండీ. గతంలో ఎవరు ఎన్ని వాడుకున్నారు అనే రిస్క్ ఆడిట్ బేసిస్ మీద ఇస్తున్నాం . వాటిని ఇవ్వడంలో విచక్షణ లేదు. ప్రస్తుతం ఉన్న ట్రాన్సిటరీ ప్రాబ్లమ్స్ ఏవయితే ఉన్నాయో, వాటి వల్ల డీలర్స్, ట్రేడర్స్ ఇబ్బంది పడుతున్న మాట వాస్తవం . దానిని సమర్థవంతంగా పరిష్కరించడం కోసమని చెప్పి రిఫామ్స్ తీసుకొని వస్తున్నాం . ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుంది. బొమ్మా వెంకటేశ్వర్‌గారు చెప్పినటువంటి సజెషన్స్ పరిశీలిస్తాం . దాని మీద తగిన చర్య తీసుకొంటాం .

## కేంద్ర ఋణాలపై వడ్డీ రేటు తగ్గింపు

ప్రశ్న నెం . 32(5581)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ)- గౌ. ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ)కేంద్ర రుణాలపై వడ్డీ శాతాన్ని 14 శాతం నుండి 7 శాతానికి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరిన మాట వాస్తవమేనా?
(ఆ) కొన్ని పాత రుణాలను రద్దు చేయవలసిందిగా అప్పీలు చేసిన మాట కూడా వాస్తవమేనా?
(ఇ) అయితే, కేంద్రప్రభుత్వం ఇందుకు అంగీకరించిందా? ఏ మేరకు అంగీకరించింది.

**ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ పై. రామకృష్ణుడు ):-**

(అ) లేదండీ
(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అయితే అధ్యక్షా, మొదటి ప్రశ్నలో ఇచ్చినటువంటి అంకెలు తప్పుగా ఉండటం వల్ల సమాధానం ఆ విధంగా ఇవ్వవలసి వచ్చింది. అయితే, మొన్ననే ఛీఫ్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్‌లో మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడ అడగటం జరిగింది. కేంద్రం నుండి స్టేట్‌కు ఇచ్చే రుణాలపై 11.5 శాతం వడ్డీ ఉంది. స్మాల్ సేవింగ్స్ మీద యాజ్ ఆన్ టుడే, 10.5 శాతంగా ఉంది. అంచేత 1 శాతం తగ్గిస్తూ , స్మాల్ సేవింగ్స్ యొక్క వడ్డీ రేటుకు తీసుకొని రమ్మనమని కోరడం జరిగింది. దాని మీద ఇంకా సెంట్రల్ గవర్నమెంట్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అదే విధంగా రెండవ ప్రశ్నగా పాత రుణాలను రద్దు చేయమని ఏ రోజున కేంద్రాన్ని అడగలేదు. అయితే 11వ ఫైనాన్స్ కమీషన్ ముందర ఏదయితే లా అండ్ ఆర్డర్ గురించి, ఎక్స్‌ట్రిమిస్ట్స్ యాక్టివిటీస్ అదుపులో ఉంచడానికి ఖర్చు పెడుతున్న ఎక్స్‌ట్రా అమౌంట్‌ను మాఫీ చేయమని కేంద్రప్రభుత్వాన్ని అడిగాం . దాని మీద కూడ కేంద్రం సుముఖంగా స్పందించలేదు.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, కేంద్రం అంగీకరించిన ''డెట్స్ ఆఫ్ '' క్రింద ఎక్కువ వడ్డీతో తెచ్చిన హై సెక్యూరిటీ ఋణాలను తక్కువ వడ్డీ క్రిందకు మార్చినందువల్ల రాష్ట్రానికి ఏదైన వెసులుబాటు కల్గుతుందా? ఆదాయం సమకూరుతుందా? కేంద్రం నుండి తెస్తున్న ఋణాలకు రాష్ట్రం చెల్లిస్తున్న వడ్డీ ఎ ంత? విదేశీ సంస్థలు ఇచ్చే ఋణాలపై వసూలు చేస్తున్న వడ్డీ రేటు కన్నా కేంద్ర ఋణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉన్న మాట వాస్తవమేనా? పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో రాష్ట్ర వాటా పెంచాలని, అదే విధంగా సేవా రంగాన్ని ఉమ్మడి జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఏ విధంగా ఒత్తిడి తెస్తున్నది? అదే విధంగా గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఆర్థిక సంస్కరణలను చక్కగా అమలు చేయడం వల్ల రెవెన్యూ ఆదాయంతో పోలిస్తే, రెవెన్యూ లోటు తగ్గించడం వల్ల రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేకంగా ఏదైన గ్రాంటు ఇస్తున్నదా?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, డెట్స్ ఆఫ్ స్కీమ్‌ను కేంద్రం ఇటీవలనే అని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగింది. ప్రత్యేకంగా మనం తెచ్చేటటువంటి అన్ని ఋణాల మీద కాకుండా, స్మాల్ సేవింగ్స్ మీద మాత్రమే ఈ పథకాన్ని చేపడతామన్నారు. దాని ప్రకారం స్మాల్ సేవింగ్స్ మీదనే ఈ పథకాన్ని మనం పెట్టుకోవడం జరిగింది. స్మాల్ సేవింగ్స్ లోన్స్ ఆటోమ్యాటిక్‌గా వస్తాయి. కాని హై రేట్ ఆఫ్ ఇంటరెస్టుతో తెచ్చిన లోన్స్ ఏవయితే ఉన్నాయో, వాటికి ఈ పథకం వర్తించదు. కొత్త ఇంటరెస్టు రేట్లు చాల తక్కువగా ఉన్నాయి. కొత్తగా తీసుకొనే ఋణాల తీసుకోవడానికి, అదే విధంగా పాత ఋణాలను తీర్చడం అనేది ఆటోమ్యాటిక్‌గా జరిగే విధానం కాదు. కొత్తగా బారో చేసే సిస్టమ్ ఎక్కడా లేదు. అంచేత స్మాల్ సేవింగ్స్ కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వెళ్లిన తరువాత దాంట్లో మళ్లీ కొంత పర్సెంటేజ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తారు. ఇప్పుడు నూటికి నూరు శాతం స్మాల్ సేవింగ్స్ కింద ఇస్తున్నారు. అయితే ఇక మీదట దాంట్లో 20 పర్సెంట్ రిటేన్ చేసుకొని దానిని డెట్స్‌కు అకౌంట్ ఫర్ చేయాలని వారు నిర్ణయం తీసుకున్నారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడ ఒప్పుకుంది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం వరకు ఈ సిస్టమ్ అడాప్ట్ చేస్తున్నారు. వచ్చే సంవత్సరం గురించి మళ్లీ డిస్కషన్ జరుగుతుందని కూడ మనవి చేసుకొంటున్నాను.

అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి తీసుకొంటున్న లోన్స్ మీద చెల్లిస్తున్న ఇంటరెస్టు రేటు గురించి అడిగారు. మనకు వచ్చేటువంటి ఋణాల్లో ఇంచు మించు 58 నుండి 60 శాతం వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వస్తున్నాయి. దాని మీద ఇంటరెస్టును మన టైమ్‌లో పే చేయడం జరుగుతున్నది. మనకు ఇచ్చే దాంట్లో ఇంటరెస్టును డిడెక్టు చేసుకొనే మిగతాది ఇస్తున్నారు.

ఉ.9.00

అట్లాగే డెవల్యూషన్ ఆఫ్ ట్యాక్సెస్ విషయానికి వస్తే, మొదటి నుండి కూడ మనం ఒకటే మాట్లాడుతున్నాం . 11వ ఫైనాన్స్ కమిషన్ ముందు కూడ ఒకటే చెప్పడం జరిగింది. ఇప్పుడు ఇస్తున్న 29 శాతం కాకుండా, 50 శాతం డెవల్యూషన్స్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని కోరడం జరిగింది. అదే విధంగా సర్వీస్ సెక్టారులో ఉండేటటువంటి సర్వీసులను కంకరెంట్ లిస్ట్‌లో చేర్చాలని, ఆ విధంగా మీద వచ్చే ట్యాక్స్‌లను రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించాలని కోరగా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంకరెంట్ లిస్టులో చేరుస్తున్నామని అంటూనే దీనికి సంబంధించి రాబోయే సెషన్‌లో ఒక లెజిస్లేషన్ తీసుకొని వచ్చి, కొన్ని కమోడిటీస్ మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని కేంద్రం అంటున్నది. అయితే రాష్ట్రాలన్నీ ఒకే త్రాటి మీద నిలబడి చెప్పడం జరిగింది. సర్వీసు సెక్టారులోని మేజర్ సర్వీసులను కూడ రాష్ట్ర ప్రభుత్వాలకు తరలించాలని వాదించడం జరిగింది. దానిని ఇంకా వారు పరిశీలిస్తున్నారు. అదే విధంగా ఏ రాష్ట్రం అయితే ఫిస్కల్ రిఫామ్స్ చేపట్టి అమలు చేస్తున్నదో, దాని వల్ల ఇంప్రూవ్‌మెంట్స్ జరుగుతున్నాయో, అటువంటి రాష్ట్రాలకు ఏమైన గ్రాంట్లు ఇస్తున్నారా అని గౌ.సభ్యులు ప్రశ్నించారు. దీంట్లో పెద్దగా ఏ విధమైన లాభం జరగడం లేదు. 11వ ఫైనాన్స్ కమీషన్ రిపోర్టును తయారుచేసేటప్పుడు ఏవయితే పర్‌ఫార్మెన్స్ స్టేట్స్ ఉన్నాయో, వాటికి తగిన న్యాయం చేయాలని చెప్పి మన ముఖ్యమంత్రిగారితోబాటు మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడ కేంద్రానికి విన్నవించడం జరిగింది. దానితో కాస్తో కూస్తో ఇవ్వడం జరిగింది. అయితే దాని వల్ల పెద్దగా బెనిఫిట్ రాలేదు. ఇప్పుడు 12వ ఫైనాన్స్ కమీషన్ ముందు ఈ వాదన పెట్టి, రిఫామ్స్ అమలు చేసి, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్న రాష్ట్రాలకు మరిన్ని అదనపు నిధులు ఇవ్వాలని కోరడం జరుగుతుంది.

SRI K.R.SURESH REDDY: Madam Speaker, the Hon'ble Minister for Finance has only stated about the percentage of loss. But, we would like to know as to what is the quantum of loan that is taken from the Government of India so far and what is the yearly payment of principal as well as interest? The second clarification is. Is it a fact that the State Government has become a regular defaulter as far as the loan repayment to the Goverment of India is concerned? If so, is the Government of India insisting upon the State Government to repay the loan amount? Finally, I was told, subject to correction, for the States like Punjab and Jammu & Kashmir, the Government of India has waived off total loan taken by them. If so, why can't the State Government request for waiver of loan taken from the Government of India, when the state is facing so many problems, if not to the same magnitude being faced by the said States in certain sensitive issues? Is the State Government is pursuing with the Government of India on this issue? I request the Government to clarify these points.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చేటటువంటి లోన్ ఎంత అని అడిగారు . అవుట్ స్టాడింగ్ సెంట్రల్ లోన్స్ రూ. 28,292 కోట్లు. ఎప్పుడైనా డిఫాల్ట్ అయ్యారా అని అడిగారు. డిఫాల్ట్ అయ్యే క్వశ్చనే లేదు. ఎంచేతంటే, బడ్జెట్‌లో మనం ఎప్పటికప్పుడు లోన్స్ రీ పేమెంట్ కొరకు నిధులు కేటాయిస్తున్నాం . దాని ప్రకారం మనం పేమెంట్ చేస్తున్నాం . అంతేకాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చేటటువంటి కొన్ని అడిషనల్ గ్రాంట్సును, బారోయింగ్స్‌ను ఒకటిగా చేసి, నెట్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతున్నది. ఎక్కువ పోర్షన్ ఇంటరెస్టు రూపంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వెళ్లుతుంది. 2002-03 బడ్జెట్‌లో ఇంటరెస్టు పేమెంట్స్ కొరకు రూ. 6365 కోట్లను పెట్టుకోవడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఇంటరెస్టు రేట్లు పెరగడం వల్లకూడ ఇంటరెస్టు పేమెంట్స్ ఎక్కువుగా ఉన్నాయి. అయితే గత సంవత్సరం నుండే రేట్సు తగ్గాయి. ఈ సంవత్సరం ప్రత్యేకంగా డెట్స్ ఆఫ్ కార్యక్రమం పెట్టారు కాబట్టి, బహుశా ఫ్యూచర్‌లో ఇంటరెస్టు పేమెంట్స్ కూడ తగ్గే అవకాశం ఉందని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. మూడవ ప్రశ్న అడుగుతూ, పంజాబ్, జమ్మూ కాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో లా అండ్ ఆర్డర్ అదుపు చేయడానికి ఖర్చు పెడుతున్న అమౌంట్‌ను కేంద్రం రైట్ ఆఫ్ చేసింది అన్నారు. అది కరక్టే . అదే పద్ధతిలో మన రాష్ట్రంలో ఖర్చు పెడుతున్న దానినికూడ రైటాఫ్ చేయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కోరితే, అక్కడ ఉన్నటువంటి సిట్యుయేషన్ వేరు, ఇక్కడి సిట్యుయేషన్ వేరు, అక్కడి యాక్టివిటీ వేరు, ఇక్కడి యాక్టివిటీ వేరు అని చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. Still we are pursuing the matter with the Govrnment of India.

## ఆబ్కారీ శాఖలో అవినీతి

ప్రశ్న నెం. 33(3205-పై)

సర్వశ్రీ ఎం .వి. మైసూరారెడ్డి (కమలాపురం ), జె.సి. దివాకర్ రెడ్డి(తాడిపత్రి), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల)- గౌ. మధ్య నిషేధం ,ఆబ్కారి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) ఆబ్కారి శాఖలో అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రతి ఏటా 100 కోట్ల రూపాయలకు పైగా నష్టాన్ని కలుగచేస్తున్న విషయం వాస్తవమేనా?
(ఆ) కల్లు కంట్రాక్టర్ల నుండి అక్రమ మధ్య తయారీదారుల నుండి మామూళ్లను వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఇ) అవినీతిపరులైన ఆబ్కారి అధికారులు ఆ శాఖలోని ఉన్నతాధికారులకు లంచమిచ్చి తాము కోరిన ప్రదేశాలకు పోస్టింగ్ వేయించుకొంటున్నారా?
(ఈ ) అయితే, ఆ విషయంలోతీసుకున్న చర్యలేమిటి?

**మధ్యనిషేధం,ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ టి. సీతారామ్ ):-**

(అ)లేదండీ
(ఆ)లేదండీ
(ఇ)లేదండీ
(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

రెవెన్యూ అన్నది ఎక్సైజ్ శాఖలో ఒక క్రమ పద్ధతిలో వసూలు చేయబడుతుంది. ఐఎంఎఫ్ఎల్ యొక్క షాపుల నుండి, బార్ల నుండి,కల్లు షాపుల నుండి , డిస్టిల్లరీస్ నుండి,బ్రూయరిస్ నుండి ఎక్సైజ్ డ్యూటీ మరియు లైసెన్సు ఫీజు రూపంలో వసూలు చేయబడుతున్నది. సంబంధిత అధికారుల పర్యవేక్షణలో ఎక్సైజ్ డ్యూటీ అన్నది ఫ్యాక్టరీ పాయింట్ వద్దనే వసూలు చేయబడుతుంది. సంబంధిత రిటేల్ లైసెన్సుదార్లకు వారు డబ్బు చెల్లించిన వెంటనే ఆయా ఎపిబిసిఎల్ యొక్క ఐఎంఎఫ్ఎల్ డిపోల ద్వారా స్టాక్ విడుదల చేయడం జరుగుతుంది. తరువాత వినియోగదార్లకు ఆయా షాపుల ద్వారా సరుకు సరఫరా చేయబడుతుంది. ఈ విధంగా ఒక సిస్టమ్ ద్వారా రెవెన్యూ వసూలు చేయబడుతున్నది తప్ప ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న మాట వాస్తవం కాదు. నూటికి నూరు శాతం ట్యాక్సెస్ వసూలు చేయబడుతున్నది. అయినప్పటికీ తప్పు చేస్తున్న మరియు అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతన్నది. అటువంటి కేసుల సంఖ్య 69 . పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసుల సంఖ్య 13, పెండింగ్‌లో ఉన్న డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ కేసుల సంఖ్య 12, పెండింగ్‌లో ఉన్న ఎ.సి.బి. కేసుల సంఖ్య 44 మొత్తం 69 కేసులు .......

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, మేము ఏమి అడిగాం, వారేమి చెపుతున్నారు. ఇక్కడ మాకు ఇచ్చిన ఆన్సర్స్‌లో లేదు లేదు అని చెప్పారు. మాకు ఇచ్చిన దాంట్లోది చెప్పకుండా వేరేది చెపుతున్నారు. దిస్‌ఈజ్ రాంగ్ ప్రాక్టీస్.

శ్రీ టి. సీతారామ్ : ఓ.కే. మీరు అడగండి నేను చెపుతాను.

డా. ఎం .వి . మైసూరారెడ్డి : మేడమ్ స్పీకర్, నేనేమైనా ప్రశ్న తప్పుగా వేశానేమో అనుకొంటున్నాను. ఎందుకంటే, "ఆబ్కారీ శాఖలో అవినీతి విచ్చల విడిగా కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రతి ఏటా 100 కోట్ల రూపాయలకు పైగా నష్టాన్ని కలుగచేస్తున్న విషయం వాస్తవమేనా "అని నేను అడిగిన దాంట్లో "అవినీతి " అనే పదాన్ని తీసేసి "నీతి విచ్చల విడిగా కొనసాగుతూ, ప్రభుత్వానికి 100 కోట్ల రూపాయలకు పైగా నష్టం వస్తున్న మాట వాస్తవమేనా? "అని అడిగి ఉంటే, "లేదండీ, లేదండీ " అనే చెప్పిన ఈ సమాధానం కరెక్టుగా సరిపోయేది. నేను ట్విస్ట్ చేసి పొరపాటు చేసేనేమో అనుకొంటున్నాను.

మంత్రిగారు కొంతవరకు సమాధానం చెప్పారు. ఆబ్కారి శాఖలో బాగానే వసూలు అవుతున్నదని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంలేదని అన్నారు. మేము అవినీతి గురించి ప్రశ్న వేశాం ఆ శాఖలో అవినీతి ఎక్కువుగా ఉందని. మద్యం విక్రయాలు పెంచాలని ఉన్నతాధికారులు జిల్లాల్లో పనిచేస్తున్న మాట వాస్తవం . ఏ రకంగా సేల్స్ పెంచి, రాష్ట్రానికి ఆదాయం పెంచే దాంట్లో ఉత్సాహం చూపిస్తున్నారు కాని , షాపుల్లో జరుగుతున్న అక్రమాలను మాత్రం ఏ మాత్రం చూడటం లేదు. "ఎక్కువ టార్గెట్స్ సాధించవచ్చు, వ్యాపారుల అక్రమాలు సహించినందు వల్ల జేబులు నింపుకోవచ్చు, స్వామి కార్యం స్వకార్యం సిద్ధించవచ్చును అనే పంథాలోనే ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు." ఇది ఈ ఒక్క పేపర్‌లో వచ్చింది కాదు. ఈ రాష్ట్రానికి మూడు తెలుగు వార్తా పత్రికలున్నాయి. ఈనాడు, వార్త, ఆంధ్రభూమి. ఈ మధ్యనే ఆంధ్ర జ్యోతి మళ్లీ వచ్చింది. ఈ పత్రికలన్నింటిలోనూ ఎక్సైజ్ సిబ్బంది అక్రమాల గురించి పుంఖాను పుంఖాలుగా వార్తలు వచ్చాయి.
ఉ.9.10

ఒక పేపర్లో అయితే ఎక్సైజ్ షాపు వాళ్లకు వైన్ షాపు వాళ్లు 5 వేల రూపాయలు, కల్లు కాంపౌడు వాళ్లు 15 వేల రూపాయలు, దాబాలు 7 వేల రూపాయలు ఇస్తున్నారని రాశారు. వీరికి ప్రభుత్వం జీతాలిస్తోందో లేదో నాకు తెలియదు గానీ మామూళ్లు మాత్రం ఖచ్చితంగా ప్రతి నెల 1వ తేదీకి ఒకమారు, 3 నెలలకొకమారు, 6 నెలలకొకమారు కింది నుంచి పై వరకూ ఇవ్వాల్సిందే. ఇది అందరకూ తెలిసిన సత్యమే. మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి కూడా తెలుసు. అయినా చర్యలు తీసుకోవడం లేదు. ఈ శాఖలో ఎవరైనా నీతిమంతులైన అధికారులు ఉంటే ప్రభుత్వం బహుమతులు ఇవ్వవచ్చుగానీ అవినీతిపరుల గురించి చెప్పాలంటే చాలా ఉంది. అవినీతిని అరికట్టాలంటున్నారు గానీ, వారి గురించి మచ్చుతునకలు కొన్ని చెబుతాను.

టాస్క్‌ఫోర్సు ఉంది. అవినీతిని, అక్రమాలను అరికట్టడానికి ఉన్న ఈ టాస్క్‌ఫోర్సుకు డైరెక్టరు సి.వి. నర్సయ్య గారు. ఈయన టీం తణుకులో మామూళ్లు వసూలు చేసుకుని హైదరాబాదుకు వస్తూవుంటే రూ.3 లక్షల క్యాష్‌తో ఎ.సి.బి. వారు పట్టుకున్నారు. వారి మీద ఏం యాక్షను తీసుకున్నారు? చిన్నవాళ్ల మీద తీసుకున్నారు. ఆ డబ్బు ఎవరికి ఇస్తున్నారో విచారణ చేయించారా? ఇంకొకాయన శివరామశాస్త్రి గురించి పేపర్లో వచ్చింది. కొత్తది కాదు. ఈయన అకాడమీ జాయింట్ డైరెక్టరు. రూ.80 లక్షలు డిస్‌ప్రపోర్షనేట్‌గా ఉండగా ఎ.సి.బి. ట్రాప్ చేశారు. వీరి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆయన ఇప్పటికీ ఎకాడమీ జాయింట్ డైరెక్టరుగా ఎట్లా ఉంటారు? ఇంకొకాయన భాస్కరరావు. ఎ.సి. శ్రీకాకుళం జిల్లా. రూ.70 లక్షలు డిస్‌ప్రపోర్షనేట్‌గా పట్టుకున్నారు. యాక్షను తీసుకోలేదు. ఈయనకు ముఖ్యమంత్రి పేషీలో బంధువులున్నారట. ఇది వాస్తవమా? కృష్ణమూర్తి గారు కరీంనగర్ డి.సి. అలాగే కేశవులు నాయుడు ఎ.సి. రంగారెడ్డి జిల్లా. మంచి మంచి పోస్టింగులు రావడానికి, సి.ఎం. పేషీకి సంబంధాల గురించి ఏమైనా వివరాలిస్తారా?

సరే. ఇంకొకటి. ఒకే వ్యక్తి రెండు పోస్టులలో ఉండకూడదని ముఖ్యమంత్రి గారు ఎన్నోసార్లు సెలవిచ్చారు ఈ సభలోనే. కాని కోటేశ్వరరావు గారు, సెక్రటరీ టు కమిషనర్ (ఎక్సైజ్)గా పాలనా వ్యవహారాలు చూస్తున్నారు. ఇది చాలా మంచి పోస్టు.

పేపర్లోనే వచ్చింది. ఇ.ఎస్.లు బదిలీలు కావాలంటే రూ.15 లక్షలు ఇస్తే గాని కావని పేపర్లలో వచ్చింది. అటువంటి పోస్టులో ఆయన డైరెక్టరుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ డిస్టిలరీస్, బివరేజెస్‌కు డైరెక్టరుగా ఏడాది నుంచి ఈ రెండు పోస్టులలో కొనసాగుతున్నారు. రెండూ మంచి మంచి ఆదాయం గలవి. ఈయన రెండు పోస్టులలో ఎట్లా కంటిన్యూ అవుతున్నాడు? ముఖ్యమంత్రి పేషీలో ఈయనకు బంధువులున్నారట. ఆయన వల్లనే కొనసాగుతున్నాడంటున్నారు.

తర్వాత, కల్లు తాగేది పాపం పేదవారు. గీత కార్మికులు ఉన్నారో లేరో మంత్రిగారికే తెలియాలి. నాకు తెలియదు. కాని గీత కార్మికుల పేరుతో సొసైటీలు రన్ చేస్తున్నారు హైదరాబాదులో ఈ దినం. హైదరాబాదులో ఈత చెట్లు ఉన్నాయో లేవో ఎవరిని అడిగినా చెబుతారు. అయితే చెట్లు లేకుండా కల్లు ఎట్లా విక్రయిస్తున్నారు? ఇటీవల కాలంలో 42 శాంపిల్సు తీసుకుని ఐ.ఐ.సి.టి.కి టెస్టు నిమిత్తం పంపితే 'అల్ఫ్రోజన్' అని అది టెస్టుకి కూడా దొరకదట, అట్లానే 29 శాంపిల్సులో ఈ అల్ఫ్రోజన్ ఉందని చెప్పడం జరిగింది. మరి దొరికిన తర్వాత వారిని ఎందుకు క్యాన్సిల్ చేయలేదు. కొత్త సంవత్సరం పాలసీ ప్రకారం గైడ్ లైన్సు మార్చిలో ఇచ్చారు. దాని ప్రకారం ఈ సొసైటీలను ఎందుకు క్యాన్సిల్ చేయలేదు? అంటే కల్తీ కల్లు తాగి చనిపోయిన వారి కంటే కూడా ఈ సొసైటీలో పెద్ద మనుషులే ముఖ్యమా? కారణాలు చెప్పండి. కొన్ని మాత్రమే నేను ఉదాహరణగా చెప్పాను. ఇంకా చెబితే గొంగళీలో వెంట్రుకలు ఏరుకున్నట్లవుతుంది. మీరు ఆత్మవంచన చేసుకోకండి. కోర్టులో పుస్తకం తలపైన పెట్టి నిజం చెప్పండి అంటారు. అయినా సత్యదూరమైనది చెబుతారు. అట్లా చెప్పకండి. ఎక్సైజ్ పాలసీ మార్చినపుడే హైకోర్టు స్ట్రిక్చర్సు పాస్ చేస్తే, కళ్లు మూసుకుని ఆ విధానాన్నే మీరు అమలు చేస్తున్నారు. ఇది నేను పగటిపూట చెబుతున్నాను. సాయంత్రం అయితే పొరబాటనుకోవచ్చేమో. (సభలో నవ్వులు)

సభాసంప్రదాయాన్ని పాటించే వ్యక్తులు ఇక్కడ లేకుండా ఉండటం, వారి పేషీలోనే అక్రమాలు జరుగుతూ వుంటే, అవినీతి జరిగితే కళ్లు మూసుక్కూర్చున్నారు. అవినీతిలో మునిగి తేలుతున్నారేమో.

మేడమ్ స్పీకర్ :- మరి నిన్న సాయంత్రం మాట్లాడింది ఏమనుకోమంటారు?

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- సిఎం గారన్నారు కదా? నేను పగలే మాట్లాడుతున్నాను.

శ్రీ టి. సీతారాం :- మేడమ్ స్పీకర్. గౌరవ సభ్యులు మైసూరారెడ్డి గారు చెప్పినట్లు కొంతమంది టాస్క్‌ఫోర్సు అధికారుల మీద ఎ.సి.బి. రైడ్ చేశారు. దానిలో ఒక డిఎస్‌పి శేషగిరిరావు దొరికిన మాట వాస్తవమే. ఆయనను సస్పెండు చేశాము. జనరల్‌గా ఎసిబి రిపోర్టు అనేది వాళ్ల ఫైండింగ్సు వచ్చిన తర్వాత దానిని బేస్ చేసుకుని ఎంక్వయిరీ కొనసాగుతుంది. ఎసిబి రిపోర్టు ఎంక్వయిరీలో ఉంది. నిజానిజాలు ఫైనల్ రిపోర్టు వస్తే, దాని మీద ప్రభుత్వం చర్య తీసుకోడానికి సిద్ధంగా ఉంది. ముందుగా స్పాట్‌లో దొరికిన డిఎస్‌పిని సస్పెండ్ చేయడం జరిగింది.

రెండవది, రెండు పోస్టులలో కోటేశ్వరరావు గారున్నారన్నారు. డిపార్టుమెంటు రీఆర్గనైజ్ చేస్తున్నాము. ఈ అధికారుల కేటగిరీలో కొంత ప్రాబ్లెం ఉంది. సమర్ధవంతమైన అధికారులను మేము రీఆర్గనైజ్ చేసినపుడు దానిలో తీసుకోడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఒక వ్యక్తి, ఒక పోస్టు అనే దాని మీద ఉంటాము. అధికారుల ప్రాబ్లెం ఉండటం వల్ల స్టడీ చేస్తున్నాము.

శివరామశాస్త్రి గారి ఎసిబి కేసు కూడా ఎంక్వయిరీలో ఉంది. దాని మీద వెంటనే యాక్షను తీసుకుంటాము. అందుకే ఫోకల్ పాయింటు నుంచి తప్పించి నాన్‌ఫోకల్ పోస్టులో అకాడమీలో వెయ్యడం జరిగింది. అట్లాగే భాస్కరరావు, ఎ.సి., కృష్ణమూర్తి, డి.సి.ల కేసులు కూడా. ఈ మధ్య బదిలీలకు సంబంధించి 2 సంవత్సరాల జీవో తీసుకురావడం జరిగింది. ఆ రెండు సంవత్సరాల

జీవో వస్తే ఎక్కువ కాలం ఉండే అవకాశం ఉండదు. ఆ జీవోను బేస్ చేసుకుని, రెవెన్యూ పెర్ఫార్మెన్సు ను బేస్ చేసుకుని ఇ.ఎస్.లను బదిలీ చేస్తున్నాము. పెర్ఫార్మెనును బట్టి ఫోకల్‌లో ఎవరిని వేయాలో, నాన్‌ఫోకల్‌లో ఎవరిని వేయాలో డెసిషన్ తీసుకుని ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నాము.

టాస్క్‌ఫోర్సుకి సంబంధించి డిటెక్షన్ ఆఫ్ కేసెస్, వాళ్లు తీసుకున్న చర్యలను బట్టి ఫోకల్, నాన్ ఫోకల్, ఐడెంటిఫికేషన్ ఆఫ్ క్రైమ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ లా వీటి మీద సమర్థవంతంగా ఎవరు చేస్తున్నారో, పెర్ఫార్మెన్సును బేస్ చేసుకుని చర్యలు తీసుకుంటున్నాము.

తర్వాత, హైదరాబాదులో కల్లు దుకాణాల గురించి చెప్పారు. గౌరవ సభ్యులు చెప్పిన దానితో కొంత వరకూ ఏకీభవిస్తున్నాను. చెట్లు లేకుండా సొసైటీలు ఉన్న మాట వాస్తవం. వాటిపై రైడింగు చేశాం. 26 షాపుల్లో ఎనాలసిస్ వచ్చిన మాట వాస్తవం. వాటిని మేము సస్పెండ్ చేశాం. కాన్సిలేషను చేసే పరిస్థితిలో వాళ్లు కోర్టుకు వెళ్లారు. కోర్టులో కేసు ఉండటం వల్ల తదుపరి యాక్షను తీసుకోడానికి ఇబ్బంది కలిగింది. రిపోర్టు వచ్చేక ఆల్ఫ్రాజన్, క్లోరల్ హైడ్రేట్, డైజోఫాం వంటి వాటి కల్తీ విషయంలో చర్యలు సీరియస్‌గా తీసుకుంటున్నాం. ఆ విధంగా చర్యలు తీసుకోవడంలో వెనక్కి పోవడం లేదు. ఏసిబిలో కొన్ని కేసులున్నాయి. విజిలెన్సు రిపోర్టు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వానికి రెండు ఒపీనియెన్సు ఏమీ లేవని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంకా మీ దృష్టికి వస్తే తెలియజేస్తే, తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- మేడమ్. ఈ కల్లు చాలా తీవ్రమైన సమస్య. ఈ కల్లు తాగి ఇటీవల 15 మంది చనిపోయారు. ఇది స్లో పాయిజన్. పేద ప్రజానీకానికి పాయిజన్ ఇవ్వడం తప్పు, ఇంత దుర్మార్గమైన విషయం మరొకటి లేదు. ఇంతటి అక్రమానికి పాల్పడుతున్న కల్లు సొసైటీలకు పాలసీని మార్చి జీవో ఇష్యూ చేశారు. G.O.Ms.No.758 In the event of shops closed due to cancellation engaging in distillation for any other reasons during the current policy period, they may be revived, filled up in the same location with the same area of operation.

ఈరోజు దీనిని కోర్టు మీద పెడుతున్నారెందుకు? కొత్త పాలసీని రివైవ్ చేసి ఎందుకు ఈ జీవో ఇష్యూ చేశారు? కేవలం ప్రభుత్వంలో ఉండే రాజకీయ నాయకుల జోక్యంతో కోట్ల రూపాయలు చేతులు మారేక ఈ జీవో ఇష్యూ చేశారు. దీనికి పూర్తిగా ప్రభుత్వం బాధ్యత వహించాలి. ఎందుకు పాలసీని మార్చవలసి వచ్చింది?
ఉ.9.20

శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, ఇటీవలి కాలంలో కల్తీ కల్లు దుకాణాల మీద ప్రభుత్వం డ్రైవ్ పెట్టి, కఠినమైన చర్యలు తీసుకున్న సందర్భంగా సుమారుగా 400 టిసిఎస్‌లను రద్దు చేశాం. దాని వల్ల వృత్తి మీద ఆధారపడిన కులాల సంఘాల వారు ప్రభుత్వాన్ని అప్రోచ్ అయ్యారు. దీనివల్ల వృత్తి దెబ్బ తింటున్నదని, ప్రభుత్వం ఆదుకోవాలని, వారు ఒక మహజరు సమర్పించాక, వివిధ సంఘాల నాయకులతో, వారి ప్రజాప్రతినిధులతో 2-3 సార్లు సమావేశమయ్యాం. వారనేది, మీరు సింగిల్ బాటిల్ సిస్టం పెట్టడం వల్ల మా వాదన వినిపించుకునే అవకాశం లేకుండా చేస్తున్నారని. వారి వాదనను వినాలని అడగడం జరిగింది. 3 బాటిల్ విధానాన్ని పెట్టి ఒకటి ప్రభుత్వం వద్ద, మరొకటి సంఘాల ప్రతినిధుల వద్ద, మరొకటి కోర్టులో పెట్టడం వల్ల ఎక్కడైతే కల్తీకల్లు దుకాణాలలో శాంపిల్సు తీసుకున్నామో అది నిర్ధారణ అవుతుందని, కాబట్టి ఆ విధానాన్ని రెస్టోర్ చేయాలని వాళ్లు చెప్పడం జరిగింది. రెండవది, ఎవరైతే ఈ వృత్తి మీద ఆధారపడి ఉన్నారో వారి వృత్తి మీద దెబ్బ తీస్తారని వారు చెప్పడం జరిగింది. దాని వల్ల నిజంగా వృత్తి చేసుకునే కార్మికులను దెబ్బ తీసినట్లు అవుతుందని, వాళ్లకు అవకాశం ఇవ్వాలని అన్నారు. చెట్టెక్కి కల్లు తీసుకునే గీత కార్మికులు మరొక సొసైటీ రూపంలో వచ్చి అప్లికేషను పెట్టుకుంటే వాళ్లను రివైవ్ చేయడానికి అవకాశంతో ఆ జీవో ఇష్యూ చేశాము. అంతేకాని తప్పు చేసిన వారిని కంటిన్యూ చేసే కంటెంట్స్ ఈ జీవోలో లేవు. కొత్త వాళ్లు సొసైటీ పెట్టుకునే

అవకాశం కల్పిస్తూ, చెట్టెక్కి స్వచ్ఛమైన కల్లును అమ్ముకోడానికి సొసైటీని నిర్వహించుకోడానికి అవకాశం ఇవ్వడానికి ప్రభుత్వం చేసిందే తప్ప మరొకటి కాదు. ఈరోజు కల్తీ కల్లు మీద ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటోందే తప్ప వెనక్కి పోయే ప్రశ్న లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చెప్పింది జంట నగరాల గురించి. గ్రామాలలో ఎక్కడైనా వృత్తి చేసుకునే వారు కల్లు అమ్ముతున్నారంటే దానికి అవకాశం ఉంది. జంట నగరాలలో అసలు ఈ వృత్తి చేస్తున్నారా? ఎవరైనా షాపులు నడిపిస్తున్నారంటే బడా నాయకులు తప్ప చిన్న వాళ్లు నడపడం లేదు. ఈ జంటనగరాలలో ఎక్కడైనా ఒక్క కల్లు చెట్టు ఉందా? ఉంటే చెప్పండి, మేము రాజకీయాలకు స్వస్తి చెప్పి పోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఒకటి రెండు శాంపిల్సు తెచ్చి, హైడ్రోక్లోరైడ్, వాటర్ కలిపి అమ్మడం తప్ప నిజమైన కల్లు లేదు. గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ఏ షాపైనా ఫరవా లేదు. వారు చెప్పిన షాపైనా ఫరవా లేదు. ఇవి కేవలం రాజకీయ నాయకులు నడిపిస్తున్న కల్లు దుకాణాలే తప్ప జంట నగరాలలో వేరే వాళ్లు నడపటం లేదు.

అధ్యక్షా, టాస్క్‌ఫోర్సు అంటే మంచి ఆఫీసర్సును వేస్తారు. వారు నిజాయితీగా చేస్తారని. మరి నర్సయ్య గారు టాస్కుఫోర్సులో పని చేస్తున్నారు. లక్షల కొద్దీ డబ్బు దొరికిందంటే వారెలాంటి ఆఫీసరో స్పష్టంగా తెలుస్తోంది. నేను ఈ డబ్బును తీసుకుపోతున్నది డైరెక్టరు గారికి ఇవ్వడానికి అన్న మాట చెప్పారాయన. మరి మీరేం యాక్షను తీసుకున్నారు? ప్రతి వాళ్లనూ మీరు కవర్ చేస్తున్నారు. నేనొకటే అడుగుతున్నాను. గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పగలరా? మీ డిపార్టుమెంటులో రైట్ ఫ్రం ద కానిస్టేబుల్ ఈ ఆఫీసర్సు వరకూ, ఎవరైనా మంచి వాళ్లు 1-2 శాతం ఉండొచ్చు, మిగతా 98 శాతానికి తగ్గకుండా ఇటువంటి వారున్నారా లేదా? కోటేశ్వరరావుకు రెండు పదవులు ఇవ్వవలసిన అవసరం ఏముంది? ఇంకెవరూ మంచి ఆఫీసర్సు లేరా?

మేడమ్, ఈరోజు ఈ డిపార్టుమెంటు ఎంత అధ్వాన్నంగా ఉందంటే వేరే డిపార్టుమెంటు ఆఫీసర్సు ఎంత కరప్టుగా ఉండి మామూళ్లు వసూలు చేసినా, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మినిస్టర్లకు సంబంధం ఉన్న వ్యాపారాల్లో కాస్త జంకి, వెనక్కి తగ్గి కన్సెషన్ ఇవ్వడమో, వసూలు చేయకపోవడమో చేస్తారు. కాని ఈ డిపార్టువెంటులో ఎవరైనా సరే, ఎమ్మెల్యే గాని, ఎంపీ గాని, వాళ్ల తాత ఉండనీ వాళ్ల నుంచి మామూళ్లు వసూలు చేయడం వాస్తవం కాదా? బెల్ట్ షాప్పు ఎందుకు నడుపుతున్నారు...............

ఈ ప్రభుత్వం బ్రతుకుతున్నదే ఆబ్కారీ మీద. వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. మైకు ఆపివేస్తే ఎట్లా మేడం?

మేడమ్ స్పీకర్ :- మీకు అవకాశం ఇచ్చాను కదా?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ ఆబ్కారీ శాఖలో అవినీతి పెరిగిపోవడానికి కారణం ప్రధానంగా ప్రభుత్వ విధాన లోపమే నని చెప్పక తప్పదు. ఈ మాట ఎవరో పత్రికలు రాసింది కాదు. జెమినీ టీవీలో ఎన్‌కౌంటర్ ప్రోగ్రాంలో స్వయంగా తెలుగుదేశం శాసనసభ్యులు గద్వాల్ ఎంఎల్ఏ గట్టు భీముడు గారు వారే ప్రత్యక్షంగా మహబూబునగరు జిల్లాలో కల్తీ కల్లు, అక్రమ మద్య వ్యాపారాన్ని అరికట్టలేకపోవడానికి కారణం ఆబ్కారీ శాఖలో అవినీతి పెరగడమేనని, ముఖ్యమంత్రి కూడా అరికట్టలేకపోతున్నారని చెప్పారు. కావాలంటే వెరిఫై చేసుకోండి. అక్రమ కల్లు, కల్తీ మద్యం వెనుక పేద ప్రజానీకం ఆరోగ్యం చెడిపోవడానికి కారణం ఈ ప్రభుత్వం 1996లో స్వదేశీ తయారీ విదేశీ మద్యం (ఐఎంఎఫ్ఎల్) కు పాక్షికంగా నిషేధం తొలగించడమే. పట్టణ కేంద్రాలలో, మండల కేంద్రాలలో పర్మిషను ఇస్తోంది. అలాగే ఆబ్కారీ శాఖకు టార్గెట్ ఫిక్సు చేసి ఎవరెక్కువ అమ్మితే వారికి బెస్టు పోస్టు - అంటే మోస్ట్ కరప్ట్ పోస్టు ఇచ్చే విధంగా విధాన నిర్ణయం చేయడంతో ఈవేళ రాష్ట్రంలో 20 వేల గ్రామాలలో ఎక్కడైనా ఐఎంఎఫ్ఎల్

అమ్మడానికి వీలు లేని గ్రామాన్ని చూపించండి. ఎక్కడైతే బెల్ట్ షాపుని మీరు ప్రోత్సహిస్తున్నారో ఆ గ్రామాలకు లైసెన్సులు ఇవ్వండి. ఇవ్వకపోవడం వల్ల గ్రామానికి లక్ష రూపాయల చొప్పున 20 వేల గ్రామాలకు 2 వేల కోట్లు ప్రత్యక్షంగా ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతోంది. ఈ రెండు వేల కోట్లు ఎక్కడికి పోతున్నాయి? ఆబ్కారీ శాఖ అధికారులు, పోలీసులు తీసుకుంటున్నారు. ఒకవైపు టార్గెట్ ఫిక్సు చేసి, విస్కీని ప్రోత్సహిస్తున్నారు. దసరా పండగనాడు కేవలం అబ్కారీ వారికి మామూళ్లు ఇస్తే సరిపోదు, పోలీసుల మాటేమిటి అని వాళ్లు అంటున్నారు.

ఉ 9 . 30

ఈ అవినీతిని అరికట్టడానికి స్వదేశీ తయారీ విదేశి మద్యం గ్రామ గ్రామానికి అమ్మకాలు జరుగుతున్నా దీనిని అరికట్టలేక పోతున్నారు . మీరు ప్రోత్సహిస్తున్నారు . వీటికి లైసెన్స్ ఇచ్చినట్లయితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది . కరువుతో తల్లడిల్లుతున్న రాష్ట్రప్రజానీకానికి కొంత వెసులుబాటు ఉంటుంది .

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్): అధ్యక్షా, నా కానిస్టిట్యుయెన్సీలో ధూల్‌పేట ప్రాంతం ఉంది . అక్కడ ఇల్లిసిట్ లిక్కర్ తయారుచేస్తారు . వారికి పునరావాసం కల్పిస్తామని గత మూడు ప్రభుత్వాలు చెబుతూ వస్తున్నారు . గౌరవ ముఖ్యమంత్రిగారు బిసి తీసుకుంటామని హామీ ఇచ్చారు . కొంచెం ఫార్మాలిటీస్ ఉన్నాయి . అక్కడ ఇల్లిసిట్ లిక్కర్ చేయడం కూడా తగ్గింది . వారిపైన దాడులు కూడా తగ్గించడం జరిగింది . 6 మాసాల క్రితం ఉన్న కమీషనర్‌గారు ఎవరయినా తయాచేస్తే వారిని హ్యాంగ్ చేస్తాను అన్నారు . పోయిన నెల 25వ తేదీ అర్థరాత్రి సుమారు 50 మంది ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ వాళ్లు జమ అయి ఇంటింటికి వెళ్లి మహిళలను కొట్టారు . తలుపులు పగులగొట్టారు, గోడల మీద నుండి దూకారు . లక్ష్మణ్‌సింగ్ అనే బిజెపి కార్యకర్త ముందుకు వచ్చి అర్థరాత్రి ఏ చట్టం క్రింద చర్య తీసుకుంటున్నారు అని అడిగితే అతనికి బేడీలు వేసి 4 గంటలపాటు కొట్టడం జరిగింది . అతనిపై 6 కేసులు పెట్టి ఉస్మానియా జనరల్ హాస్పిటల్లో 17 రోజులు పెట్టారు . దానిపై కమీషనర్‌గారితో అన్యాయం జరిగింది, న్యాయం చేయమని అడిగితే, ఎవరో వచ్చి ఏదన్నా చెబితే చేస్తానా అని ఒక ఎంఎల్‌ఏ తో అనడం చాలా విచారకరం దీనిపై విచారణ జరిపి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను . అతనిని అన్ని గంటలు కొట్టడానికి అతనికి ఎవరు అధికారం ఇచ్చారు ? ఇది ఎంతవరకు సమంజసం ? మానవ హక్కులు అందరికీ వున్నాయి . నాలుగు గంటలపాటు అతనిని కొట్టారు . కొట్టడానికి బిజెపి కార్యకర్తలే వున్నారా ? బిజెపి వారికి ఎటువంటి హక్కు లేదా ? మంత్రిగారు దయచేసి ఎంక్వయిరీ చేయించండి . మంత్రిగారు దీనిపై కలుగచేసుకున్నా కూడా ఎటువంటి చర్య తీసుకోవడంలేదు . రాజకీయ నాయకులు ఉండవద్దా ? మా కార్యకర్తలను కొట్టే అధికారం వారికి ఎవరు ఇచ్చారు ? 6 మాసాల క్రితం కూడా సారా కరప్ట్ చేసి అమ్ముకునే వారిదగ్గర డబ్బు తీసుకుని వారు అమ్ముకునేందుకు అనుమతి ఇస్తారు . వారిపై ఎటువంటి చర్య తీసుకోరా ? కార్యకర్తలను ఇష్టం వచ్చినవిధంగా కొట్టి ఉస్మానియా హాస్పిటల్లో వేసి , అతన చనిపోయాడో, బ్రతికి ఉన్నాడో పట్టించుకోని అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతున్నారు . అర్థరాత్రి మహిళలపై అత్యాచారాలు, దాడులు ఆగాలి . నర్సింహులు అనే ఆ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఎక్సయిజ్ శాఖలో అవినీతిని అరికట్టడానికి సంబంధించి రెండు మూడు సూచనలు తమద్వారా చేస్తాను . క్రిందిస్థాయిలో లైసెన్సు, రెన్యువల్, లేక రేషన్, ఎక్స్‌గ్రేషియా కావాలని వెళ్లినప్పుడు ఖచ్చితంగా ఎంతో కొంత అధికారులు రాబట్టుకోవడం తప్పడంలేదు . ఇది ఆన్‌లైన్ వచ్చింది . ప్రస్తుతం గుడుంబా గ్రామాలలో తయారుచేస్తున్నారనే పేరుతో దాడులు చేసి డబ్బు వసూలు చేసే పని పెట్టుకుంటున్నారు తప్ప ఇంకొకటి లేదు . మూడవది హైదరాబాద్ ప్రాంతం గీత వృత్తిలో వున్నవారిలో చాలామంది పేదలే వున్నారు . వారికి లైసెన్సు ఇచ్చి షాపులు పెట్టించితే వారు బయటనుండి తెచ్చి కల్లు అమ్ముతారు . మనం ఆ విధంగా చేయకపోవడం వలన కోట్ల రూపాయలు చేతులు మారి అవినీతి మయం చేస్తున్నారు . ఆ రకంగా చేయాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా కోరుతున్నాను .

శ్రీ టి సీతారాం ః రెండవ సలహా చెప్పండి .

మేడమ్ స్పీకర్ ః రెండవది రిపీట్ చేయమని అడుగుతున్నారు . చెప్పండి .

శ్రీ నోముల నర్సింహయ్య ః ప్రస్తుత పరిస్థితులలో ఎక్స్‌గ్రేషియా వంటి చెక్స్ జారీ చేసేప్పుడు ఖచ్చితంగా ఎంతో కొంత అధికారులు రాబట్టుకుంటున్నారు . ప్రపోజల్స్ పంపేప్పుడు అవినీతికి పాల్పడుతూ లైసెన్స్ రెన్యువల్స్, సర్టిఫికెట్ ఇప్పించేప్పుడు ఈ పరిస్థితి కనిపిస్తున్నది . అక్కడ వున్న మాఫియా గ్యాంగులు కొన్ని రాజకీయ నాయకుల అండతో కల్లు గురించి, కల్లు దుకాణాల గురించి తెలియన వారు రన్ చేస్తున్నారు . వారు వర్కర్ల ద్వారా రన్ చేయిస్తారు . అటువంటి పరిస్థితిలో ఆ వర్కరుకే లైసెన్సు ఇవ్వడం వలన బయటనుండి కల్లు తెచ్చుకుని అమ్మే శక్తి అతనికి ఉంటుంది . పైన తిరిగే వ్యక్తి కేవలం కోట్ల రూపాయలు మార్చడానికి పనికివస్తాడు, కొంతమందిని మేపడానికి పనికివస్తాడు .

جناب سید سجاد - میرا اور پریم سنگھ راٹھوڑ صاحب کا حلقہ ایک دوسرے سے متصل ہے - دھول پیٹ میں رات دو بجے پولیس عورتوں پر ظلم کی اور انہیں ماری پیٹی ہے - میں اسی وقت ہی اس علاقہ کا دورہ کیا تھا - محکمہ آبکاری اور لا اینڈ آرڈر کے اے سی پی سے ملاقات کرتے ہوئے یہاں کے حالات سے آگاہ کیا تھا - اگر میں وہاں پر وقت پر نہیں جاتا تو فائرنگ بھی ہوسکتی تھی اور کئی لوگوں کی جانیں بھی جاسکتی تھیں - یہ بات بلکل صحیح ہے کہ وہاں پر پولیس نے عورتوں پر بہت ظلم و زیادتی کی اور انھیں زدوکوب بھی کی تھی - وہاں پر بہت ہی غریب لوگ رہتے ہیں ان پر ظلم کرنا اچھی بات نہیں ہے - البتہ جو بھی غیر قانونی کام کر رہے ہیں ان کے خلاف قانونی کاروائی کرسکتے ہیں - لیکن آئندہ جو بھی قانونی کاروائی کرنا ہے وہ دن کے اوقات میں کرنا چاہئے اور میں ہوم منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ آئندہ اس قسم کے واقعات رونما ہونے نہ پائیں -

---

శ్రీ టి సీతారాం ః అధ్యక్షా, హైదరాబాదు సిటీలోని షాపులకు సంబంధించి వారు చెప్పినదానితో కొంత ఏకీభవిస్తున్నాను . వీటిపై రెయిడ్స్‌చేసి యాక్షన్ తీసుకుంటున్నాము . ఇది ఒక కులవృత్తిగా వుంది కాబట్టి ప్రభుత్వం దీనిని రీ ఎగ్జామిన్ చేస్తున్నది . ఎవరయితే నిజంగా చెట్టు ఎక్కి నిజమెన స్వచ్ఛమైన కల్లు అమ్ముకునే వాళ్లు, మే సొసైటీ పెట్టి కల్లు అమ్ముకుంటాము, ప్రభుత్వం విధించే గైడ్‌లైన్స్ ప్రకారం అన్నప్పుడు దీనిని ప్రభుత్వ రెస్టోర్ చేస్తుంది తప్ప ఏ విధమైన చెడు అభిప్రాయం లేదు . ఇప్పటికీ కల్తీ కల్లు చేస్తే తప్పనిసరిగా వారిపై చర్య తీసుకుంటున్నాము . హైదరాబాదుకు సంబంధించి ఈ మధ్య కాలంలో సర్వే చేయించాము . మొత్తం మీద 460 చెట్టు సిటీ పరిసర ప్రాంతాలలో వున్నట్లుగా కనుగొన్నాము . షాపులు సుమారు 46 టిసిఎస్ ఉన్నాయి . వాటిపై కొన్నిచర్యలు తీసుకుంటున్నాము . ఈ సొసైటీల వారు ఏమంటున్నారు అంటే పాలు పట్టణాలకు తెచ్చి అమ్ముకుంటున్నారు, విజిటబుల్స్ పండించి పట్టణాలకు తెచ్చి అమ్ముకుంటున్నారు . మమ్ములను ఎందుకు ఆపుతున్నారు, నిజంగా మావద్ద కల్తీ కల్లు ఉంటే పట్టుకోండి అనేది వారి వాదన . దీనిమీద ప్రభుత్వం కొని గైడ్‌లైన్స్ తయారు చేస్తున్నది . దీనిపై ప్రభుత్వం స్పష్టమైన అవగాహనతో, వైఖరితో ఉంది . రెండవ ఆలోచన చేయడంలేదు . కల్తీ కల్లు నిరోధానికి ప్రభుత్వ సిన్సియర్ ప్రయత్నం చేస్తున్నది . బెల్ట్ షాపులకు సంబంధించి కొంతమంది అడిగారు, జీవన్‌రెడ్డి గారు కూడా అడిగారు . ఇది పేపర్లో వచ్చింది . దీని ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకుంటుంది . రెండురోజుల క్రితం సెక్రటరీ గారు, కమీషనర్ గార్లతో సమావేశం అయ్యాము . బెల్ట్‌షాపులను కంట్రోల్ చేయాలని నిర్ణయం తీసుకున్నాము . ఒక పాలసీ నిర్ణయాలు తీసుకునేప్పుడు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి రెండు యాంగిల్స్ ఉన్నాయి . ఒకటి రెవిన్యూ యాంగిల్ రెండవది సోషల్ యాంగిల్ . దీనివలన కొన్ని సమస్యలు వస్తున్నాయి .

అడల్టరేషన్ ఆఫ్ ట్యాడీ గానీ, ఐ డి గానీ, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ గానీ దీనిపై ఇంటిగ్రేటెడ్ అప్రోచ్‌తో స్టడీ చేయడానికి ప్రభుత్వ ఆలోచిస్తున్నది . ఎట్టి పరిస్థితిలోనూ వీటన్నింటిపైన స్పష్టమైన చర్యలు తీసుకుంటున్నాము .
ఉ.9.40

అలాగే ఇంకా ఎక్కడైనా సరే ఈ విధమైన కరప్షన్స్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరుగుతుంటే, వాటి మీద చర్యలు తీసుకుంటాము. తరువాత డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గురించి చెప్పారు. దయచేసి మీకు మనవి చేస్తున్నాను. ఇక్కడున్న రికార్డ్స్ ప్రకారం, మునుపెన్నడూ లేని విధంగా రికార్డ్ స్థాయిలో దీనికి సంబంధించి 11 మంది పెద్ద పెద్ద వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులు బుక్ చేయడం జరిగింది. ఆరోపణలు ఎవరిమీద వున్నా, ఎటువంటి ఇన్‌సిడెంట్స్ జరిగినా, మా దృష్టికి తీసుకురండి, తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ధూల్ పేటకు సంబంధించి మీకందరికీ తెలిసిందే, అది బహిరంగ రహస్యం. దీని మీద శాసన సభలో చర్చకు వచ్చింది, ఈ చర్చ మంచి పరిణామానికి దారి తీస్తే, ప్రభుత్వం ముందుకు వెళుతుంది. అక్కడ జరిగేవి నాకు తెలుసు. అక్కడ అర్ధరాత్రి పూట అధికారులు రెయిడ్ చేసారనే దానిపైన ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. నిన్ననే ఎం.ఎల్.ఎ. గారు చెప్పారు. దాని మీద ఇన్‌ఫర్మేషన్ తెప్పిస్తున్నాము.

తప్పనిసరిగా అందులో ఎవరిది తప్పు వున్నా వారిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది. ధూల్‌పేటకు సంబంధించి, దానిని క్రైమ్ ప్రోన్ ఏరియాగా గుర్తించి, అక్కడ ఒక స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దానిమీద ఇప్పుడు రెయిడింగ్స్ చేయడం జయగుతోంది, కొన్ని కేసులను పెడుతున్నాము, రియాక్షన్స్ వస్తున్నాయి. దానిని పాజిటివ్ మెకానిజమ్‌తో ఎట్లా డీల్ చేయాలనే దాని గురించి ఆలోచిస్తున్నాము. కలెక్టర్లతో మాట్లాడాము, పునరావాసం కల్పించడానికి ఒకవైపు ఎన్.జి.ఒ.లను ఇంట్రడ్యూస్ చేసి, వారికి కావలసిన ప్యాకేజీను, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఎట్లా కల్పించాలనేది ఆలోచిస్తున్నాము.

నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్‌తో ఒకవైపున లింకప్ చేస్తూ, కలెక్టర్లతో మాట్లాడుతూ, ఐడెంటిఫికేషన్ ఆఫ్ క్రైమ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ లా, డిటెక్షన్ ఆఫ్ క్రైమ్ ఏ విధంగా పకడ్బందీగా చేయాలనే విషయంలో ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ చేయాలనేది ఐడెంటిఫై చేసి, ముందుకు పోతున్నాము.

ఈ విషయంలో కొన్ని ప్రాబ్లమ్స్ వున్నాయి. తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను, ఐ.డి. ద్వారా జరుగుతున్న దాని గురించి మనకు తెలుసు, కల్లు ద్వారా జరుగుతున్నది కూడా మనకు తెలుసు. ఈవాళ చర్చను చేపట్టడం ద్వారా ఒక మంచి పరిణామం జరగాలి అనే ఆలోచనతో వున్నామని మీకు మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు సహకరిస్తే, గవర్నమెంట్ డిటర్‌మైండ్‌గా వుంది. కొన్నికొన్ని విషయాలలో మనకు అందరికీ తెలుసు, ఇల్లిసిట్ డిస్టిలేషన్‌ను డీల్ చేసేటపుడు కొన్ని కొన్ని రియాక్షన్స్ వస్తున్నాయి. వాటినన్నిటినీ డీల్ చేయడానికి ప్రభుత్వం స్పష్టమైన, ప్రణాళికాబద్ధమైన చర్య తీసుకోవడానికి సిద్ధంగా వుందని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : ఆయనను రెండు పోస్టులలో కంటిన్యూ చేస్తారా ?

శ్రీ టి. సీతారాం : నేను రెండు పోస్టులు గురించి చెప్పాను. We are in search of a strict and suitable officer. తప్పనిసరిగా within a short span of time, we will replace him.

(శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ చే అంతరాయం)

## మహిళా సబ్ – ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగ నియామకాలు

ప్రశ్న నెం. 34(5656)

శ్రీమతి పి.వరలక్ష్మి(విశాఖపట్నం), డా. డి.శివరామ్(కందుకూరు), శ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర) – గౌరవనీయులైన హోమ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) రాష్ట్రంలో 1972 తరువాత మహిళా ఎస్.ఐ. లను నియమించని విషయం వాస్తవమేనా ?

(ఆ) నిధుల కేటాయింపు విషయంలో కూడా మహిళా పోలీసులకు, పురుష పోలీసులతో సమానంగా న్యాయం జరగడం లేదన్న విషయం వాస్తవమేనా ?

(ఇ) కాన్‌స్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన మహిళలు ఎస్.ఐ.లు కావడం చాలా కష్టతరమన్న విషయం కూడా వాస్తవమేనా ?

(ఈ ) అయితే, మహిళా పోలీసులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**హోమ్ శాఖా మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్)**

(అ) లేదండీ

(ఆ) లేదండీ

(ఇ) లేదండీ

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పి.వరలక్ష్మి : అధ్యక్షా, మారుతున్న సామాజిక పరిస్థితుల దృష్ట్యా, మహిళా పోలీసుల ఆవస్యకత ఈనాడు ఎంతైనా వుంది. అయినా విచారించదగ్గ విషయం ఏమిటంటే, భారత దేశం మొత్తం మీద పోలీసు విభాగాలు అన్నిటిలో చూస్తే, 2% కంటేతక్కువగా మహిళా పోలీసులు వున్నారు. నా మొదటి ప్రశ్న ఏమిటంటే, మన రాష్ట్రంలో మహిళా పోలీసులు ఎంత మంది వున్నారు, వారి నియామకాలను మున్ముందు ఈ శాఖలో పెంచే అవకాశం వుందా ? అలాగే ప్రమోషన్స్ విషయంలో కూడా మహిళలు వివక్షతకు గురవుతున్నారు. పురుషులతో పోల్చి చూస్తే, 14% మాత్రమే మహిళలకు ప్రమోషన్లు వస్తున్నాయి.

కాన్‌స్టేబుల్ నుంచి ఎస్.ఐ. స్థాయికి ప్రమోషన్ రావడమే మహిళలకు గగనం అవుతోంటే, పురుషులకు ఎస్.ఐ. నుంచి ఎస్.పి. స్థాయి వరకు ప్రమోషన్లు వస్తున్నాయి. ఇటువంటి వివక్షత లేకుండా ముందు ముందు మహిళలకు కూడా పురుషులతో సమానంగా ప్రమోషన్స్ ఇచ్చే అవకాశం వుందా అని అడుగుతున్నాను. తరువాత, మహిళా పోలీసు స్టేషన్లను తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు రాష్ట్రంలో వున్న అందరు మహిళల తరపున నేను ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతున్నాను. మహిళా పోలీసు స్టేషన్లు కేవలం కౌన్సిలింగ్ సెంటర్ల మాదిరిగానే వున్నాయి. ఎందుకంటే అక్కడ వున్న ఎస్.ఐ.లకు కేసులు నమోదు చేయడానికి, ఇన్‌వెస్టిగేట్ చేయడానికి ఎటువంటి అధికారాలు లేవు. ఇతర పోలీసు స్టేషన్లలో వుండే ఎస్.ఐ.ల లాగ కేసులు బుక్ చేసే అధికారాలు లేవు.

అవి కేవలం కౌన్సిలింగ్ సెంటర్ల మాదిరిగానే వున్నాయి. కాబట్టి ప్రభుత్వం గెజెట్ ద్వారా నోటిఫై చేసి ఇక్కడ వుండే ఎస్.ఐ.లకు ఇతర పోలీసు స్టేషన్లలో వుండే ఎస్.ఐ.లలాగ అన్ని అధికారాలు ఇవ్వడానికి అవకాశాలు వున్నాయా అని అడుగుతున్నాను. పోలీసులలో చాలా మంది మహిళలు వున్నారు, వారికి ప్రభుత్వం ఏమైనా ప్రత్యేక వసతులు కల్పిస్తుందా ?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్, మహిళా కానిస్టేబుల్స్ కాని, ఎస్.ఐ.లు కాని, వారి సంఖ్య తక్కువగా వున్న మాట వాస్తవం. అందుకని, ఈ సంవత్సరం ఒకేసారి 36 మంది మహిళా ఎస్.ఐ.లను, 16 మందిని కమ్యూనికేషన్లలోను కలుపుకుని, దగ్గరదగ్గరగా 52 మంది వరకూ తీసుకోవడం జరిగింది. అదే విధంగా మహిళా కానిస్టేబుల్స్ విషయంలో 168 మందిని, 14 మందిని కమ్యూనికేషన్స్‌లోను తీసుకోవడం జరిగింది. దానితో కలిపి, మొత్తం 1408 మంది కానిస్టేబుల్స్ వున్నారు. 51 మంది హెడ్ కానిస్టేబుల్స్, 75 మంది ఎస్.ఐ.లు వున్నారు.

కాబట్టి ఈ రోజు వరకూ ఈ సంఖ్యను దృష్టిలో పెట్టుకుని, ఫ్యూచర్ రిక్రూట్‌మెంట్స్‌లో కూడా వీరిని ఎక్కువ శాతం తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా వారి ప్రమోషన్స్‌కు సంబంధించినంత వరకూ ఇంప్రూవ్ చేస్తున్నాము. సర్వీస్ కండిషన్స్‌లో కొన్ని మార్పులు తీసుకురావడం జరిగింది. మహిళా పోలీసు స్టేషన్లను నేను కూడా చూసాను, వారికి కూడా నార్మల్ పోలీసు స్టేషన్స్‌లో లాగ కేసులు బుక్ చేసే విధంగా అధికారాలను ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది, ఆ విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి.వరలక్ష్మి ః మహిళా పోలీసు సిబ్బంది రిక్రూట్‌మెంట్ విషయంలో రిజర్వేషన్స్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నారా అనేది చెప్పాలి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః వారు కొంచం తక్కువ సంఖ్యలో వున్నారు. We are trying to increase their strength.

## తెలంగాణా ప్రాంతంలో చిన్న తరహా నీటిపారుదల కోసం నీటి కేటాయింపు

ప్రశ్న నెం.35(5339)

శ్రీ కె.చంద్రశేఖర రావు(సిద్ధిపేట), శ్రీ ఎస్.పాపారావు(సిరిసిల్ల) – గౌరవనీయులైన చిన్న తరహా సాగు నీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) చిన్న తరహా సాగునీటి కార్యాల కోసం తెలంగాణా ప్రాంతానికి కృష్ణా నది నుండి బచావత్ అవార్డ్ ద్వారా ఎంత పరిమాణం నీటిని కేటాయించారు ?

(ఆ) అందులో నీటి వినియోగ శాతం ఎంత ?

(ఇ) కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకోవడానికి తీసుకున్న చర్యలేమిటి ?

**చిన్న తరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్ )**

(అ) కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ చేసిన కేటాయింపు యావత్ రాష్ట్రానికి సంబంధించింది. ఆంధ్రప్రదేశ్ వాటాను లెక్కగట్టేటపుడు గౌరవ సుప్రీం కోర్టు ఆ కేటాయింపును పునరుద్ఘాటించింది. ఆ ట్రిబ్యునల్ 1960 సెప్టెంబర్ నాటికి

చిన్న తరహా వనరుల ద్వారా వినియోగిస్తున్న 116.26 టి.ఎం.సి.ల నీటిని పరిగణనలోకి తీసుకున్నది. ఈ నీటిలో 90.83 టి.ఎం.సి.ల నీరు తెలంగాణా జిల్లాలకు సంబంధించింది.

(ఆ,ఇ) 811 టి.ఎం.సి.ల మొత్తం కేటాయింపును పూర్తిగా వినియోగించుకోవడమైనది.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానాన్ని మీరు విన్నారు కదా. మీరు దయచేసి మా రెస్క్యూకు రావాలి. I want a ruling also. ఇంత సరళమైన ప్రశ్నకు సమాధానం ఎలా చెప్పారో చూడండి. శాసన సభ అంటే మంత్రులకూ, ప్రభుత్వానికీ ఏ మాత్రం గౌరవం వుందో చూడండి. దయచేసి దీని మీద మంత్రిగారిని మందలించి, ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేసి, మాకు సమగ్రమైన ఆన్సర్ ఇప్పించాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Do you want postponement of this question?

శ్రీ కె.చంద్రశేఖర రావు : మీరే చూడండి. You have to come to our rescue. What is this answer? మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ మొత్తమంతా కలిపి ఆయనే చెబితే ఎట్లా ? ఇంత ఇర్రెలెవెంట్‌గా వుంటారా మంత్రులు ? మీరు మా రెస్క్యూకు రావాలి.

MADAM SPEAKER: Shall I postpone this question?

శ్రీ కె.చంద్రశేఖర రావు : మంత్రులను మీరు మందలించాలి. Ministers are not expected to behave like this. శాసన సభ అంటే ఇదేనా వారికున్న గౌరవం ?

ఉ.9.50

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్‌కి సంబంధించినంత వరకు మాత్రమే నేను చెప్పడం జరిగింది. మీరు నేనిచ్చిన జవాబులో చూడండి116.2 టిఎమ్‌సిల నీటిని మైనర్ ఇరిగేషన్‌కి కేటాయించడం జరిగింది. దాంట్లో 90.83 టిఎమ్‌సిల నీరు తెలంగాణా జిల్లాలకు సంబంధించింది. తెలంగాణా ప్రాంతానికి కృష్ణా వాటర్‌నిఎంత కేటాయిస్తున్నారని వారు అడిగారు. దానికి రిలవెంట్‌గానే సమాధానం చెప్పడం జరిగింది. దీంట్లో మందలించాల్సిన అవసరం ఏముందో గౌరవ సభ్యులే చెప్పాలి.

శ్రీ కె.చంద్రశేఖరరావు:- అధ్యక్షా, చిన్నతరహా నీటి పారుదలకి సంబంధించి తెలంగాణా నీటి పరిమాణం ఎంత? మేము చిన్న తరహా సాగునీటి కార్యాల కోసం, తెలంగాణా ప్రాంతానికి కృష్ణానది నుండి బచావత్ అవార్డు ద్వారా ఎంత పరిమాణం నీటిని కేటాయించారని ప్రశ్నిస్తే 90టి.ఎమ్.సి.లు ఇచ్చామని పాయింట్ లాస్ట్‌లో చెప్పారు. ఎంత వినియోగమౌతోందంటే 811టిఎమ్‌సి లని చెప్పారు. మొత్తం కేటాయించింది 90 టిఎమ్‌సిలు, అందు వాడుతున్నది 811 టిఎమ్‌సిలని చెపితే ఎట్లా? ఇది పద్ధతా? ఇంత భయంకరంగా హౌజ్‌ని మిస్‌లీడ్ చేస్తే ఎట్లా? ఒక బాధ్యతగల మంత్రి శాసనసభకి సమాధానం ఇచ్చే విధానం ఇదేనా? ఇదెక్కడి పద్ధతి ?

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- అధ్యక్షా, మనకు 116.26 టిఎమ్‌సిలు మైనర్ ఇరిగేషన్‌కి బచావత్ ట్రిబ్యునల్ ద్వారా వస్తోంది. దీంట్లో 90.83టిఎమ్‌సి తెలంగాణా జిల్లాలకి సంబంధిచింది పూర్తిగా వినియోగిం చడం జరుగుతోందని బి మరియు సి ప్రశ్నలకు సమాధానముగా చెప్పడం జరిగింది. పూర్తిగా యుటిలైజ్ అవుతోందనే గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు:- అధ్యక్షా, The spirit of the question is.... తెలంగాణా ప్రాంతానికి మైనర్ ఇరిగేషన్‌లో ఎంత కేటాయింపు చేశారు. చేసిన ఆ కేటాయింపు వినియోగమౌతోందా? లేదా? లేకపోతే వినియోగానికి గవర్నమెంట్ ఏమి చర్యలు తీసుకొంటోంది. అని ప్రశ్నించాను. ఆయన 811 టిఎమ్‌సిలు పూర్తిగా వినియోగం ఔతోందంటే ఏమి అర్థం చేసుకోవాలని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- మనకు కేటాయించిన నీటిలో భారీ నీటిపారుదలకి, మధ్యతరహా నీటిపారుదలకి అన్న విషయం చెప్పడం లేదు. చిన్నతరహా నీటి పారుదలకి సంబంధించే 116.26 టి.ఎమ్.సి.ల నీరు ఆంధ్ర ప్రదేశ్‌కి అలకేషన్ వచ్చింది. దాంట్లో 90.83 టిఎమ్‌సిలు నీరు తెలంగాణాకి సంబంధించింది. దీంట్లో 811లో మొత్తం వినియోగమౌంతోందంటే మీకు కేటాయించిన తెలంగాణా జిల్లాకి సంబంధించిన నీరు మొత్తం యుటిలైజ్ అవుతోందని గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని గౌరవ సభ్యులకు తెలుసు. ఆ నీటిని మొత్తం వాడుతున్నారు. మనకు అప్పుడు 154 టిఎమ్‌సిలు డిమాండ్ ఉంటే యుటిలైజేషన్‌ని బట్టి 116 టిఎమ్‌సిలని ఇవ్వడం జరిగింది. ఆ 116టిఎమ్‌సిలు ఆంధ్ర ప్రదేశ్ మొత్తానికి యుటిలైజ్ ఔతున్నాయి. దీనితోబాటు తెలంగాణా జిల్లాలకు సంబంధించి 90.8టిఎమ్‌సి లు కూడా పూర్తిగా వినియోగం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్ష, మీరు మా రెస్క్యూకి రావాలి. 90 టిఎమ్‌సిల నీటిలో, కనీసం 9 టిఎమ్‌సిలు కూడా నీటి వాడకం జరిగి ఉంటే I will challenge this. మొత్తం చెరువులు నాశనమయ్యాయి. వాటిపై ప్రభుత్వం శ్రద్ధ చూపించడంలేదు. ఏ జిల్లాలో ఎన్ని చెరువులు ఉన్నాయి, ఎంత వ్యవసాయం జరుగుతోంది, క్రాప్ ఎంత ఏరియాలో కవరైనది లాంటి పూర్తి సమాచారం అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఉంటుంది. నీటిని కరెక్టుగా వినియోగించడానికి ఏమి చేస్తున్నారన్నది spirit of the question. ఆయన 811 టిఎమ్‌సిలు వాడుతున్నారు అంటే ఎక్కడ వాడుతున్నారు. ఎంత తెలంగాణాలో వాడుతున్నారు. What is this answer?

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- అధ్యక్షా, మరో మారు చెపుతున్నాను. బచావత్ ట్రిబ్యూనల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మొత్తానికి 116.26టిఎమ్‌సిల అలకేషన్ వస్తే, ఆ 116.26టిఎమ్‌సిల్లో 90.83 తెలంగాణా జిల్లాలకి సంబంధించింది. ఆంధ్రా, రాయలసీమ, రీజియన్స్‌లో కంపేర్ చేస్తే, తెలంగాణాకి సంబంధించినంత వరకు 4893 ట్యాంకులు ఉన్నాయి. వీటి గురించి 13లక్షల మూడు వేల నాలుగువందల ఎకరాలు సాగౌతోంది. ఆంధ్రా ప్రాంతానికి 11.54 టిఎమ్‌సిలు రిలీజ్ అయ్యింది. 116.26 టిఎమ్‌సిల అలకేషన్ అని చెపుతున్నాను. ఇది మొత్తం పూర్తిగా వినియోగించబడుతోందని చెప్పాను. పూర్తిగా ఎక్కడ వినియోగించబడుతోందంటే, 4893 ట్యాంకులకి కృష్ణా బేసిన్‌లో ఉన్న అలకేషన్ పూర్తిగా యుటిలైజేషన్ అవుతున్న మాట వాస్తవం. అందరికీ తెలిసిన విషయమే. ఈరోజు రాష్ట్రానికి వచ్చిన 811 టిఎమ్‌సిలలో 800 అలకేషన్‌కాగా, 11 టిఎమ్‌సిలు రీ జనరేషన్ లో అలకేట్ కాబడింది. పూర్తి వినియోగించబడుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు :-అధ్యక్షా, సభ అంతా గమనిస్తునే ఉంది. దయచేసి మీరు ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి. తెలంగాణా జిల్లాల్లో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఎన్ని ఉన్నాయి? దాని క్రింద ఎంత వాడకం జరుగుతోంది ? సరైన వివరాలు చెప్పించండి.

మేడమ్ స్పీకర్ :- వారు చెపుతారు మీరు వినండి.

శ్రీ కె.చంద్రశేఖరరావు :-అధ్యక్షా, నేను వారుచెప్పిన సమాధానం వినే మాట్లాడుతున్నాను. 811 టిఎమ్‌సిలు....

MADAM SPEAKER; Do you want this question to be postponed? O.K., Postponed the question at the request of the member.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- అధ్యక్షా, మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. పోస్ట్‌పోన్‌మెంట్ ఎందుకు?

మేడమ్ స్పీకర్ :- మీరు రెడీగా ఉన్నా, వారు పోస్ట్‌పోన్‌మెంట్ గురించి అడుగుతున్నారు.

## అనియత విద్య ఉపాధ్యాయుల సర్వీసులు

ప్రశ్న నెం. 36(5206)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల), జక్కంపూడి రామ్మోహనరావు(కడియం), ధర్మాన ప్రసాదరావు(నర్సన్నపేట) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) సర్వ శిక్ష అభ్యాన్ పథకం క్రింద అనియత విద్యా సూపర్‌వైజర్లు, టీచర్ల సర్వీసులను కొనసాగించడానికి ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?
(ఆ) 16.4.02 తేదీన వారికి పునరావాసం కల్పించడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు డయల్ యువర్ సి.ఎమ్. కార్యక్రమం ద్వారా హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా ?
(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీ ఎమ్.వెంకటేశ్వరరావు )**

(అ) (ఆ) (ఇ) సర్వ శిక్ష అభ్యాన్ మార్గదర్శకాలను అనుసరించి, రాష్ట్రంలో విద్యా హామీ పథకం (ఇ.జి.ఎస్.) ప్రత్యామ్నాయ, వినూత్న విద్యా (ఏ.ఐ.పి.) కేంద్రాలను నెలకొల్పడమవుతున్నది. అట్టి కేంద్రాలలో మునపటి అనియత విద్యా సూపర్ వైజర్లు (ఎన్.ఎఫ్.ఇ), ఇన్‌స్ట్రక్టర్లను వరుసగా క్లస్టర్ రిసోర్సు పర్సన్స్ (సిఆర్‌పిలు)లను విద్యా వాలంటీర్లుగా పాఠశాల విద్యా కమిటీలు నియమించుకునే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు జవహర్‌లాల్‌నెహ్రూ గారి జయంతి. ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అటువంటి రోజున ఈ ప్రశ్న వచ్చింది. గడచిన 18 సంవత్సరాలుగా ఈ అనియత విద్యకు సంబంధించి 25,400 మంది బోధకులు, 2500 మంది సూపర్‌వైజర్లు ఉన్నారు. అందు బోధకులకు నెలకు రూ.200లు, సూపర్‌వైజర్లకు నెలకు రూ.500లు ఇస్తున్నారు. ఎల్లకాలం వీరి పరిస్థితి ఇంతేనా? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారంగా, గత సంవత్సరం మార్చి నుండి అనియత విద్యా సంస్థలను రద్దు చేశారు. వారిచ్చిన మార్గదర్శక సూత్రాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టమైతే క్లస్టర్ రిసోర్సు పర్సన్స్ (సిఆర్‌పిలు)గాను, విద్యా వాలంటీర్లుగాను తీసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఏజ్ కూడా రిలాక్స్ చేసుకోమని చెప్పింది. అలా చెప్పి సంవత్సరం 8 నెలలు అయినప్పటికి వీరిని తీసుకొనే కార్యక్రమాన్ని ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఒకవేళ అదనంగా తీసుకోడానికి వీలులేకపోతే విలేజీ సెక్రెటరీల పోస్టులు ప్రతి జిల్లాలో రెండు నుండి మూడు వందల వరకు ఖాళీగా ఉన్నాయి. గడచిన 18 సంవత్సరాల నుండి పని చేస్తున్న అనియత విద్యకు సంబంధించిన బోధకులు, సూపర్వైజర్లను విలేజీ సెక్రెటరీలుగా నియమించుకొనే కార్యక్రమం చేస్తారా? లేదా? నెలకు రెండు నుండి మూడు

వేల రూపాయలైనా వీరికి రాకపోతే వీరి(బతుకు ఎట్లా ఉంటుందో ఆలొచించండి. మానవతా దృక్పథంతో ఆలోచించాలని కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, గతంలో 23 జిల్లాలలోనూ ఈ ఎన్.ఎఫ్.ఇ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఎంప్లాయీస్ అందరినీ రెగ్యులర్ ఎంప్లాయీస్‌గా కాకుండా సెంటర్స్‌ను నడిపేందుకు మాత్రమే తీసుకోవడం జరిగింది. అలాగే వీరి సర్వీసెస్ రెగ్యులర్‌కావం. అయినప్పటికీ వీరికి సంబంధించిన ఇన్ఫర్మేషనును రెప్రజెంటేషన్ ఆధారంగా గేదర్ చేయడం జరుగుతోంది. ఈ పథకాల వల్ల సత్ఫలితాలు లేవని దానిని రీ ఓరియంట్ చేసి సర్వ శిక్ష అభియాన్ కింద తీసుకునే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం యొక్క గైడ్‌లైన్స్ ప్రకారం , దానికి అనుగుణంగా వీరికి కూడా అవకాశం వుంటే, ఎలిజిబిలిటీ ఉంటే , దానికి ఫిట్ అయిన వారందరినీ మళ్లీ తీసుకునేందుకు పునఃపరిశీలన చేయడం జరుగుతోంది. ఆ విధంగా తీసుకోవడం జరుగుతుంది అలాగే వారు చెప్పినట్లుగా మిగతా సర్వీసెస్‌లాగా విలేజ్ సెక్రటరీలకు కన్సిడర్ చేయమని వారు అడిగారు. కాని దీనికి రెగ్యులారిటీ ఉన్న విలేజ్ సెక్రటరీలకు చాలా వ్యత్యాసం ఉంది. ఐనప్పటికీ వారు చెప్పినటువంటి దానిని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, సర్వ శిక్షా అభియాన్ లో వారిని తీసుకునే ప్రయత్నం చేస్తామంటున్నారు. ఆ ప్రయత్నం ఎప్పటికి పూర్తి చేస్తారు? ఏప్రెల్ 1, 2001 సంవత్సరం నుంచి అంటే ఆల్‌మోస్ట్ ఒకటిన్నర సంవత్సరం దాటి పోయింది. ఇంకా తీసుకోలేదు. ఇంకా ఎన్ని రోజులు పరిశీలన చేస్తారు? వారు అక్కడా, ఇక్కడా, ఎక్కడా కాకుండా ఉండి పోతున్నారు. వారు రూ. 200 , 400 ల జీతంతో వారు ఏ విధంగా బ్రతుకుతారు? ఉద్యోగాలు లేవంటే ఏదో వారి అగచాట్లు వారు పడతారు. కానీ వీరు దాదాపు 15 , 16 సంవత్సరాలుగా దీనిలో రూ. 400 లకు పనిచేస్తున్నారు. వాళ్లను ఇంకా ఎన్నాళ్లు ఇలా గాలిలోఉంచుతారు? సర్వ శిక్ష అభియాన్‌లో ఇవ్వండి. లేదా విలేజ్ సెక్రటరీలుగా అయినా ఇవ్వండి. ఏదో ఒకటి చేయండి. అందుకు ఇంత కాలంలో చేస్తామని టైము ఫిక్స్ చేయండి. వారు అంత కాలం నుంచి ఇక్కడ పని చేస్తున్నారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని 5 వారాలో లేక 6 వారాలలోనో పూర్తి చేస్తామని మంత్రి గారు ఈ సభకు హామీ ఇస్తారా?

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. ఈ సర్వ శిక్ష అభియాన్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చినప్పటికీ మొత్తం స్కీము ఇంకా లాడ్జ్ కాలేదు మన వద్ద కూడా 5 నుంచి 15 సంవత్సరాల వయసు గల వారిని మనమే స్కూలుకు తీసుకుని రావాలని , ఇప్పటికే కోటీ యాభై ఆరు లక్షల మందిని తీసుకు వచ్చాము. మిగిలిన సుమారు 5 లక్షల విద్యార్థులను ఈ స్కీము ద్వారా తీసుకు రావలసి ఉంది. వీలైనంత వరకూ దీనిలో ఎన్‌జిఓలకు, విద్యా కమిటీలకు కూడా ఈ ఎడ్యుకేషన్ గ్యారంటీ స్కీమును ఇచ్చారు. ఆ విధంగా ఈ ప్రాసెస్ జరుగుతున్నది ఇప్పటికే కొన్ని సెంటర్స్‌ను తీసుకోవడం, స్టేట్ గవర్నమెంటు వాళ్లకు ఎల్ఓసి ఇవ్వడం జరిగింది. అదే విధంగా ప్రాసెస్ సెంట్రల్ గవర్నమెంటుకు పంపడం జరిగింది. ఆ సెంటర్స్ అన్నీ తొందరలోనే ఈ బోధనా కార్యక్రమాలను మొదలు పెడతాయి. అందులో వచ్చిన వారిని వారి ఎలిజిబిలిటీని బట్టి విద్యాకమిటీల ద్వారా, ఎన్‌జిఓల ద్వారా తీసుకునేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ పనిని స్పీడప్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## పంటల భీమా పథకం

ప్రశ్న నెం .37(5654)

Smt. K.Pushpa Leela(Ibraheempatnam), Sri M.Dharma Rao(Hanmakonda), Sri N.Indrasena Reddy (Malakpet)- Will the Minister for Agriculture be pleased to state:

(a) Whether t is a fact that Crop Insurance Scheme is being implemented in the State:

(b) if so, the ratio of contribution between State and Central Governments in the said scheme;

(c) the amount paid by the State Government towards its share of contribution so far and the amount still to be paid;

(d) the number of ryots benefited together with the acreage under the scheme?

MINISTER FOR AGRICULTURE (SRI VADDE SHOBHANADREESWARA RAO):

(a) Yes, Madam.

(b) From kharif 1985 to Kharif 1999, the ratio was 1:2 between State and Centre. From Kharif 2000 onwards the ratio is 50:50 between State and Centre,

(c) The amounts paid to General Insurance Corporation of India towards State share of contribution is Rs.45.15 crores. The amounts still to be paid to General Insurance Corporation of India towards State share of contribution are Insurance premium - Rs.12.42 crores and State share of Corpus fund -Rs.,22.84 crores.

(d) The number of farmers covered from kharif 2000 to Kharif 2002 is 72,06,273 and area coverage is74,85,165 hectares.

శ్రీ ఎమ్. ధర్మారావు :- అధ్యక్షా, క్రాప్ ఇన్స్యూరెన్స్ ద్వారా 2000 ల సంవత్సరం నుంచి 2002 వ సంవత్సరం వరకు రాష్ట్రంలో ఈ పథకం ఇంప్లిమెంటేషన్ మొదలు చేసినప్పటి నుంచి దీనిలో రైతాంగానికి వెసులు బాటు ఉన్నట్లు ఎక్కడా లేదు. ఇది వాస్తవమా? ముఖ్యంగా రైతులకు కమర్షియల్ బ్యాంక్స్ ,ఇతర బ్యాంకులు అప్పులు ఇస్తున్నాయి. వారికి మాత్రమే ఈ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీము వర్తింప చేస్తున్నారా? మరి మీరు జనరల్ ఇన్స్యూరెన్స్, ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీకి చెల్లించడానికి బకాయిలు ఉన్నట్లు చెబుతున్నారు. అవి ఉన్నట్లైతే రైతాంగానికి ఏ విధంగా ఇన్స్యూరెన్స్ కంపెనీలు వెసులు బాటు కల్పిస్తాయి? ఆ విధంగా మీరు సుమారు 70 లక్షల ఎకరాలకు సంబంధించిన వ్యవసాయ భూమికి ఈ బీమా వస్తుందని అంటున్నారు. మరి అదనంగా రాష్ట్రంలోని అందరు రైతులకు ఈ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీము వర్తింపజేసే విధంగా ఈ ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? రాష్ట్ర, కేంద్ర యొక్క నిష్పత్తి రేషియోను సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ధర్మారావు ఈ పంటల బీమా పథకం పూర్తిగా ఉపయోగకరంగా లేదనేటువంటి భావనను వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి రైతుకు పంటల బీమా పథకం ఎంతైనా అవసరం . ముఖ్యంగా అనేక పర్యాయాలు కరువు, తుఫాను, ఉప్పెనలు గాని, వడగండ్ల వానలు గానీ ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు లోగడ మన ప్రభుత్వం చంద్రబాబు నాయుడి గారి కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం ఆనాడు చీడపీడల వలన నష్టం చేకూరినా కూడా ఈ బీమా పథకం వర్తింప చేశారు. ఏ విధంగా నష్టం జరిగినప్పటికీ రైతులను ఆదుకునేందుకే ఈ పంటల బీమా పథకం. ఇతర

రకాల సహాయం నామ మాత్రమే. ఇది ఒక్క లోనీ ఫార్మర్స్‌కు, నాన్ లోనీ ఫార్మర్స్‌కు వర్తింపజేయడానికి దీనిలో ఇంతకు ముందు చెప్పడం జరిగింది. 2002 ఖరీఫ్, 2002 రబీ పంటలకు ఈ ప్రీమియం స్టేట్ గవర్నమెంట్ షేర్ దానికి కట్టే అమౌంటును మెన్షన్ చేశాము. రైతాంగానికి సంబంధించినంతవరకు బాకీలు లేవు . అందరు ఫార్మర్స్‌కు ఇది వర్తిస్తుంది. దీనిలో మొదట్లో 1 ః 2 గా అప్పట్లో ఉండేది. దానిని 50 ః 50 చేయడం వల్ల రాష్ట్రం ప్రభుత్వం మీద భారం ఎక్కువ పడుతున్నది. మొట్టమొదట్లో కేంద్ర ప్రభుత్వాన్ని ఈ విషయం అడగడం జరిగింది. ఈ విధంగా చేయడం న్యాయం కాదని 1ః2 రేషియో కంటిన్యూ చేయండని అడిగాము. కానీ కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా అంగీకరించలేదు. ఆ పరిస్థితులలో అంగీకరించకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం మీద ఎక్కువ భారం పడే పరిస్థితి ఉన్నప్పటికీ కూడా రైతాంగాన్ని ఆదుకోవాలని, కాపాడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం 50 ః 50 కి అంగీకరించింది.

అలాగే నిన్న గౌరవ సభ్యులు అడిగారు. ఇది స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు ఇదివరకు ప్రీమియమ్ కట్టవలసిన దానిలో 50 శాతం ఉంటుంది. క్రమంగా ఇది తగ్గే విధంగా విధానం పెట్టారు. ఇది కూడా న్యాయం కాదు. మన భారత దేశంలో నూటికి 80 మంది సన్నకారు చిన్నకారు రైతులు ఉన్నారు. చాలా మందికి లోన్స్ దొరకడం లేదు. కాబట్టి వీళ్ల మీద ప్రీమియం భారం ఎక్కువగా వేయరాదని, అలా చేయడం న్యాయం కాదని, ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రులతో రెండు మూడు సార్లు సమావేశాన్ని నిర్వహించి పునఃపరిశీలనకై కోరడం జరిగింది.

ఉ.10.10

శ్రీ ఎం .ధర్మారావు : అధ్యక్షా, 50 :50 నిష్పత్తి వుందని రైతు చెల్లించేటటువంటి భారాన్ని ఎక్కువ వుందని మీరు కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లుగా తెలియచేస్తున్నది. మొత్తం కేంద్రమే భరించాలి, కేంద్రం ద్వారా మొత్తం లభించే దానికి ఏర్పాటు చేసుకోండి చెబుతున్నారు. ఇది రాష్ట్రంయొక్క రైతాంగానికి స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం భాద్యత వుంది. రాష్ట్రం యొక్క పేరు ఇంప్రూ చేసుకోవలసిన అవసరం వుందని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం భావించడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం 50:50 షేర్ అని మీరు చెబుతారు. కాని రైతులకు, రాష్ట్రం, కేంద్రం అనేది కాదు. నష్టపరిహారం ఇచ్చే విషయం రైతులు చూస్తున్నారు. భారీ భారానికి ఇప్పటికే రైతు చితికిపోతున్నాడు. కేంద్రంలో వాజ్ పేయిగారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి పథకం ఇది. 55 సంవత్సరాల తరువాత, మొట్టమొదటిసారిగా, కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకం ఇది. చిన్న, సన్నకారు రైతాంగానికి అధిక లాభం చేకూర్చే పథకం ఇది. దీని ద్వారా చీడపీడలకి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇన్‌క్లూడ్ చేసినట్టు మనకు తెలిసింది. ఇప్పుడు కూడా చెప్పడం జరిగింది. 36 కోట్ల 26 లక్షల రూపాయలు ఇన్సూరెన్సు కంపెనీలకు ఇప్పటికి కూడా చెల్లించవలసిన బకాయిలు చెల్లించ లేదని అంటున్నారు. దీనివల్ల రైతాంగం నష్ట పడి గ్యాప్ ఏర్పడుతుంది . గ్యాప్ పిరియడ్‌లో కవరేజ్ ఏ విధంగా అవుతుంది క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా 74 లక్షల ఎకరాలకు వర్తింపచేయడానికి ఏర్పాటు చేసిన ఈ యొక్క పథకం ద్వారా ఇప్పటికే రైతాంగానికి ఎన్నికోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించారో చెప్పగలరా, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వడ్డే శోభనాదీశ్వరరావు: అధ్యక్షా, నూతన అగ్రికల్చర్ ఇన్సూరెన్సు స్కీమ్ పెట్టిన తరువాత ఖరీఫ్ 2000-01 లో 34.91 కోట్ల రూపాయలు క్లెయిమ్ పే చేయడం జరిగింది. 2001-02లో 88.39 కోట్ల రూపాయలు పే చేశాము. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో ఇవ్వవలసినటువంటి జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ వారు అంచనాలు తయారుచేస్తున్నారు. నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు సూచన ప్రకారంగా చెప్పారు. ఫైనల్ ఫిగర్సు ఎకనామిక్స్ స్టాటిస్టిక్సు బ్యూరో నుంచి వాళ్లు తీసుకున్నటువంటి సమాచారం క్రోడికరించి ఫార్ము లా ప్రకారం లెక్కకట్టి కరెక్టు ఫిగర్ తెలియపరుస్తారు. ప్రభుత్వ పక్షంగా రైతులకు భీమా చెల్లించే

దాంట్లో ఆలశ్యం జరగదని చెప్పి తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు ధర్మారావుగారు చెప్పినట్లు రైతుల మీద భారం పడకూడదు, బాగా తక్కువ పడాలనే దాంట్లో మేము నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తాం . అభివృద్ధి చెందిన దేశాల్లోనే చాలా హెచ్చు మొత్తం అమెరికాలో ఇన్సూరెన్సు దాంట్లో 25 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. బ్రెజిలో 50 శాతం ఇస్తున్నారు. కొన్ని దేశాల్లో అయితే 80 శాతం ఇస్తున్నారు. మన భారత దేశంలో గ్రీన్ బాక్స్ మనం తగ్గించవలసిన అవసరం లేదని, అటువంటి వాటిల్లో ఇన్సూరెన్సు కూడా ఉన్నది. అందువల్ల సన్‌సెట్ పద్దతి అనేది వద్దు లోగడ గవర్నమెంటు వచ్చినప్పుడు, దానిని మార్చండి అని అన్నాము. మాకు తెలుసు సమాచారం ఖచ్చితంగా చాలా దృఢంగా 3,4 పర్యాయలు కూడా చెప్పాము దాని పైన ఇప్పుడు ప్రభుత్వం పునపరిశీలిస్తుందని అటువంటి సమాచారం తెలుస్తావుంది. ఆ విధంగా జరిగితే మరింత మేలు జరుగుతుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను.

మేడమ్ స్పీకర్: క్వొశ్చన్ నెం. 38( 5208) పోస్టుపోన్డు ఎట్‌ద రిక్వెస్టు ఆఫ్ ద మెంబర్. క్వొశ్చన్ నెం .5451

## వర్షాభావ పీడిత ప్రాంతాలలో పశు గ్రాసం పంపిణి

ప్రశ్న నెం .39(5451)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఎస్.ఉదయభాను (జగ్గయ్యపేట), ఆనం రామనారాయణరెడ్డి(రాపూర్), కె. వెంకటరెడ్డి(నల్గొండ), జి.చిన్నారెడ్డి(వనపర్తి), కె.ప్రభాకరెడ్డి(తంబళ్లపల్లి)– గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా

అ) రాష్ట్రంలోని 22 కరువు పీడిత జిల్లాలలో పశుగ్రాసం పంపిణీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ పశుగ్రాసం కోసం ఏ మేరకు గ్రాంటులను విడుదల చేశారు?
ఇ) కరువు పీడిత ప్రాంతాలలో పశుగ్రాసం, లబ్దిదారుల జాబితాలను రూపొందించిన విషయం వాస్తవమేనా?

**పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మాత్యులు (శ్రీ ఎస్. క్రిష్టప్ప)**

అ)లేదండి.
ఆ) రూ.10 కోట్లు.
ఇ) లేదండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి:అధ్యక్షా, పశుగ్రాసం లేక పశువులను ఒక ప్రక్క సంతలో ఎట్లా వుంటే అట్లా అమ్మేస్తావుంటే సప్లయి చేయలేదని అంటున్నారు. మేము గడ్డి ఇస్తున్నాము, విత్తనాలు ఇస్తున్నామని 3 నెలలకు ఒక సారి స్టేటుమెంట్సు వస్తున్నాయి. 10 కోట్ల రూపాయలు ఖర్చుచేశామని అంటున్నారు, దేనికి ఖర్చు చేశారు? మంత్రిగారి గోరంట్ల నియోజకవర్గంలో సంత జరుగుతుంది. 15, 20 వేలు ఖరీదు చేసే పశువులను సంతలో 2,4 వేల రూపాయలకు తెగేసి అమ్ముతున్నారు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో గరికె మొలవని భూదేవిని చూస్తే మనకు బాధవేస్తుంది. అటువంటి దానిని పట్టించుకోకుండా ఏకంగా లేదని చెప్పివేశారు. పాలు ఇచ్చే పశువుల మీద ఆయనకు కనికరం లేదా అని నేను అడుగుతున్నాను. వేలరూపాయలు విలువచేసే పశువులను ప్రతి సంతలోను అమ్ముకొంటున్నారు. కొన్ని వేల పశువులు పోతున్నాయి. దాదాపు 31.24 మెట్రిక్ టన్నులు

పశుగ్రాసం తక్కువ అయినది. ఆవుల సంఖ్య ఒకసారి చూస్తే 1.01 కోట్లు దాకా ఉంటాయి, గొర్రెలు 1.99 కోట్లు ఉన్నాయి, మేకలు 58.65 లక్షలు ఉన్నాయి, మొత్తం 9.7 కోట్ల పశువులు ఉన్నాయి . కనీసం వాటికి పశు గ్రాసం ఇచ్చే పరిస్థితిలో లేము. ఈరోజు 3 కోట్ల 65 లక్షల టన్నులు మేత కావలసి వుంటే లభ్యం అయ్యేది కేవలం 13 లక్షల టన్నులు మాత్రమే అని ఈ సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నీరు లేని ప్రాంతాలలో విత్తనాలు ఇస్తున్నారు. నీరు లేకుండా విత్తనాలు ఏ విధంగా మొలకెత్తుతాయో ఒకసారి ఆలోచించండి. కోస్తాలో ఇప్పుడు వర్షం వచ్చింది, 3 నెలలు దాకా పశుగ్రాసం కొరకు ఏమి చేయాలని మీరు ఆలోచన చేశారు. ఒక్క నెల్లూరు జిల్లాకు సంబంధించి యాక్షన్ ప్లాన్‌లో సెప్టెంబర్ నెలకే 170 మెట్రిక్ టన్ను ఇస్తామన్నారు. సెప్టెంబరు వరకు ఇవ్వలేదు, 70 టన్నులు డిస్ట్రిబ్యూట్ చేశామని అంటున్నారు, అది కూడా చేయలేదు. మా నెల్లూరుకి ఎన్ని విత్తనాలు ఇచ్చారు అనేది మాకు తెలియాలి. నెల్లూరు జిల్లా నుంచి ఎన్ని పశువులు మద్రాస్‌కి కబేళాలకు తరలించారో మీ దగ్గర లెక్కలు వుంటే చెప్పమని అడుగుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా కృత్రిమ పశుగ్రాసం సప్లయిచేసే అవకాశం ఉందా అనేది మంత్రిగారు చెప్పాలి. ప్రక్క రాష్ట్రాల నుంచి పశుగ్రాసం కొనుగోలుచేసి సరఫరా చేసేటటువంటి అవకాశం ఏదైనా వున్నదా? ముఖ్యంగా కరువు ఎక్కువగా ఉండే ప్రాంతాలుగా ప్రకటించిన కడప,చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, ప్రకాశం జిల్లాలు సరఫరా చేసేటటువంటి అవకాశం ఏమైనా ఉన్నది. అదే విధంగా అప్‌ల్యాండ్ ఏరియాలో జొన్న విత్తనాలు 2 వేల రూపాయలకు ప్రభుత్వం వారు కొనే పనైతే రైతులు అమ్మడానికి సిద్దంగా ఉన్నారు. రేటు ఇచ్చేదానికి ప్రభుత్వం ఏమైనా సిద్దంగా వుందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ ఎన్. క్రిష్టప్ప: అధ్యక్షా, పశుగ్రాసం కొరత జనవరి, ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్ నెలల్లో వస్తూంటుంది. కాని ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులవల్ల ఆగస్ట్, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే ఈ పరిస్థితి వచ్చింది. వీడియో కాన్ఫరెన్స్‌లో అందరు జె.డి.లవద్ద ఇన్ఫర్మేషన్ కలెక్ట చేసినప్పుడు ప్రకాశం జిల్లాలో కొంత భాగం, అనంతపురంలో మొత్తం మీద ఈ పశుగ్రాసం కొరత ఏర్పడిన విషయం వారినుండి సేకరించాము. పశుగ్రాసం కొంత సప్లై చేసి కొన్ని క్యాంప్స్ కండక్ట్ చేయాలనే ఆలోచన చేశాము. అన్ని జిల్లాల్లో ఎంక్వయిరీ చేశాము. ఎక్కడెక్కడ పశుగ్రాసం దొరుకుతుందో, ఎక్కడెక్కడ సప్లై చేయగలమో ఆలోచన చేసినప్పుడు వెస్ట్‌గోదావరి, ఈస్ట్‌గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు పశుగ్రాసం కొంత సప్లై చేయగలమనే విధంగా ముందుకురాగలిగాయి. టెండర్స్‌వేసి ఎన్ని టన్స్ వస్తే అన్ని టన్స్ సప్లై చేయమని ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. కలెక్టర్‌ను ఛైర్మన్‌గాపెట్టి నలుగురు అధికారులు సభ్యులుగా ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసి వారే రేట్లు ఫిక్స్‌చేసుకుని సప్లై చేయమని చెప్పాము. టెండర్స్ పిలిచాము, తదుపరి ఫైనలైజ్ చేసి సప్లై చేద్దామనే విధంగా ప్రయత్నం చేశాము. లారీలద్వారా సప్లై చేస్తే ఆలస్యం అవుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వంను రైల్వే వాగన్స్ ఉచితంగా ఇవ్వమని కోరాము, వారు అందుకు అంగీకరించారు. సప్లై ఆర్డర్ కూడా ఇచ్చాము. సప్లై చేద్దామనుకునే సమయంలో 20, 25 రోజులనుండి పశుగ్రాసం సప్లై చేయటానికి ముందుకువచ్చిన జిల్లాల్లో వర్షాలుపడటంవల్ల పశుగ్రాసాన్ని తీసుకురావటానికి వీలులేకుండా ఉంది. గత నెల 31వ తేదీతో కేంద్రప్రభుత్వం ఉచితంగా వ్యాగన్స్ ఇచ్చిన టైమ్ అయిపోయింది. ఇంకొంత టైమ్ ఇవ్వండని కేంద్రప్రభుత్వానికి లేఖ వ్రాశాము. అక్కడనుండి పర్మిషన్ వచ్చిన తక్షణమే ఏయే జిల్లాల్లో పశుగ్రాసం అసరమో ఆయా జిల్లాలకు పశుగ్రాసం ఎవైల బిలిటి ఉన్న జిల్లాలనుండి సప్లై చేస్తాము. గౌరవసభ్యులు ప్రశ్నలో పశుగ్రాసం కోసం ఎంత శాంక్షన్ చేశారని అడిగారు, రూ.10 కోట్లు శాంక్షన్ చేశామని చెప్పాము. నెల్లూరు జిల్లాకు అందులో ఎంత కేటాయించారని అడిగారు. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌గా విడుదల చేసిన రూ.5 కోట్లలో నెల్లూరు జిల్లాకు రూ.25 లక్షలు ఇచ్చాము. గోరంట్ల సంతగురించి గౌరవసభ్యులు చెప్పారు. గత 30, 10 సంవత్సరాలనుండి నిరంతరంగా ఆ సంత జరుగుతూనే ఉంది. పశుగ్రాసం కొరత వచ్చినప్పుడు, ఎక్కువైనప్పుడు మాత్రమే జరగటంలేదు, నిరంతరంగా జరుగుతూనే ఉంది. కాబట్టి గౌరవసభ్యులు దయచేసి ఆలోచన చేయాలి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: ఆయన ఏమి చెప్పారో మీరే విన్నారు కదా. కనీసం పశువులకు గడ్డి కూడా ఇవ్వనంటున్నారు. ఎండిపోయిన డొక్కలతో ఉన్న పశువులు ఏమి కావాలి? చాలా ఆవేదనతో ఆ తల్లులను కాపాడమని అడిగితే అసలు మేమేమీ ఇవ్వలేదంటారు. రూ.25 లక్షలు నెల్లూరు ఇచ్చారు. 170 మెట్రిక్ టన్నులు అవసరమైతే 70 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారు. రేటు సరిగా ఇవ్వలేదు. రేటు సరిగా ఇస్తే ఈరోజుకు కూడా అక్కడ గడ్డి ఉన్నది, ఆ ప్రాంతంనుండే సప్లై చేయవచ్చు. గోమాతలను పశుగ్రాసం లేనందున సంతలలో అమ్మి చంపేస్తూ ఉంటే సంత కంటిన్యువస్‌గా జరుగుతుందంటారు. గోమాతలను చంపేస్తామంటారా? ఈ పరిస్థితి ఏమిటి సర్? ఇంతటి దైన్యం ఏమిటి?

శ్రీ ఎన్. క్రిష్టప్ప: ఇప్పుడు దరిదాపుగా వర్షాలు పడ్డాయి. అన్ని జిల్లాల్లో కూడా కొంత పచ్చని గడ్డి వచ్చింది. ఏ జిల్లాలోనైనా ఇప్పుడు ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చి పశుగ్రాసం కొరత ఏర్పడినట్లయితే తప్పకుండా అక్కడ పశుగ్రాసం అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. వేరేవిధంగా అర్థంచేసుకోవద్దు. వర్షాలు వచ్చాయి, మీ నెల్లూరు జిల్లాలో కూడా చాలా చెరువులు నిండినట్లు తెలుస్తోంది. రేటు విషయంగురించి వారు చెబుతున్నారు. ఒక కమిటి కాన్‌స్టిట్యూట్ చేశాము. ఆ కమిటీకి కలెక్టర్ ఛైర్మన్. రేటు ఫిక్స్‌చేసే విషయంలో ఆ కమిటీకి అధికారం ఇచ్చాము.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అట్లా అయితే మీరెందుకు? మిమ్మల్ని ఎందుకు అడుగుతాము?

శ్రీ ఎన్. కిష్టప్ప: రేట్లు ప్రాంతాలనుబట్టి మారుతుంటాయి. ఒక జిల్లాలో ఒక రకంగా, మరొక జిల్లాలో మరొక రకంగా ఉంటాయి. వరిగడ్డికి ఒక రేటు, సజ్జ గడ్డికి ఒక రేటు ఉంటుంది. ఆ ప్రాంతాన్నిబట్టి ఆ రేటును నిర్ణయించుకునే అధికారాన్ని కమిటీకి ఇచ్చాము. దయచేసి గౌరవసభ్యులు ఆలోచించాలి.

## మదనపల్లిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు

ప్రశ్న సంఖ్య.40 (5757)

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి), శ్రీ కొండబాల కోటేశ్వరరావు - గౌరవనీయులైన హోంశాఖామంత్రిగారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) చిత్తూరు జిల్లా మదనపల్లివద్ద ఒక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?
ఆ) సదరు ప్రతిపాదన చాలాకాలంనుండి పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, సదరు పోలీస్‌స్టేషన్ ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సత్వర చర్యలు చేపడుతుందా?

**శ్రీ టి. దేవేందర్‌గౌడ్:**

అ) అవునండీ.
ఆ) లేదండీ.
ఇ) 26-8-2002 తేదీగల నెం.23545/పిఎస్‌సి/ఎ1/2002 ప్రభుత్వ మెమో ప్రకారం ప్రతిపాదనను వాయిదా వేయడమయినది.

SMT. R. SHOBHA : Madam Speaker, the Hon'ble Minister for Home had stated in his reply that the establishment of a traffic police station at Madanapalle is being postponed as per the

Government Order No. 23545. Madam Speaker, migration to Madanapalle town from the surrounding places, is increasing in the recent years. Hence, the population of the Madanapalle town is growing at a faster pace day by day. Madanapalle town which happened to be the third biggest town in Chittoor District is now occupying second place due to increase in population. Moreover, the public feeling very much restless due to heavy traffic problems, which are contributing to a number of problems. Further, the police personnel stationed at II Town Police Station are not sufficient enough to cater to the needs of traffic maintenance requirements. Therefore, I request the Hon'ble Minister to reconsider this issue and open a traffic police station at Madanapalle, so as to cope up with the increase in traffic.

SRI T.DEVENDER GOUD: I agree with the Hon'ble Member that there is a need to have a Traffic Police Station at Madanapalle. But due to various constraints, we are unable to provide the police station immediately. But in order to facilitate the things, I will ask the civil police at Madanapalle to attend to this problem. When the Government takes a policy decision for the establishment of new police stations, we will definitely consider the proposal made by the Hon'ble Member.

## ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గంలోగల బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాలకు సదుపాయాల కల్పన

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.40-ఎ(5903-ఎ)

శ్రీ బి. నగేష్ (బోథ్)- గౌరవనీయులైన సాంఘిక సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో బాలికలకోసం సాంఘిక సంక్షేమ పాఠశాలను ఏర్పాటుచేసిన విషయం వాస్తవమేనా?

ఆ) బోథ్‌లో సరైన వసతి సదుపాయం లేనందున సదరు పాఠశాలను జిల్లా ప్రధాన కార్యస్థానంలో నడుపుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, పూర్తిస్థాయిలో వసతి సదుపాయాలను ఏర్పాటుచేయటంద్వారా బోథ్‌లో సదరు పాఠశాలను నడపడానికి ప్రభుత్వంవద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

**సాంఘిక సంక్షేమశాఖామంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్):**

అ) అవునండీ, బోథ్‌వద్ద ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక బాలికల పాఠశాలను 1994లో మంజూరుచేయడమైనది

ఆ) అవునండీ.

ఇ) 1998 ఏప్రెల్‌లో రూ.86.95 లక్షలకు మంజూరు ఇవ్వడమైనది. ఈక్రింద పేర్కొన్న పనులు పూర్తయ్యాయి.

| వరుస సంఖ్య | అంశం పేరు | వ్యయం(రూ.ల క్షలలో) |
|---|---|---|
| 1. | డార్మిటరీ బ్లాక్ | రూ.27.50 |
| 2. | కిచెన్-కమ్-డైనింగ్ | రూ.21.00 |
| 3. | టాయిలెట్ బ్లాక్ | రూ.10.45 |
| 4. | లెక్చరర్ క్వార్టర్లు (2) | రూ.28.00 |
| | | ---------- |
| | మొత్తం | రూ.86.95 |

----------

రూ.54.80 లక్షల మేరకు పాఠశాల భవనం, ప్రహరీగోడ నిర్మాణం పనిని 1.1.2002వ తేదీన మంజూరుచేయడమయినది. ఈ పనులను 2003, మే నాటికి పూర్తిచేయటమవుతుంది. ఈ పాఠశాలను 2003-2004 విద్యా సంవత్సరంనుండి బోథ్‌లోని కొత్త కాంప్లెక్స్‌లో నిర్వహించటం జరుగుతుంది.
ఉ.10.30

శ్రీ జి.నగేశ్ : అధ్యక్షా, 1994లో నా నియోజకవర్గమైన బోథ్‌లో బాలికల రెసిడెన్సియల్ పాఠశాలను ఏర్పాటు చేసి, 1998లో దానికి కావలసిన డార్మిటరీ బ్లాక్, కిచెన్ కం డైనింగ్, టాయ్‌లెట్, లెక్చరర్ క్వార్టర్స్ మొదలైనవి రు.86 లక్షలతో మంజూరు మంజూరు చేస్తే అవి పూర్తి కావడానికి రెండు సంవత్సరాలు పట్టింది. అనంతరం దానికి సంబంధించిన కొన్ని అవసరమైన పనుల నిమిత్తంఇంకా రు.54.80 లక్షలు అవసరమై రెండు సంవత్సరాలు వృథాగా పడివున్న పరిస్థితుల్లో ఆ మొత్తాన్ని మంజూరు చేసినందుకు మంత్రి గారికి కృతజ్ఞతలు. ఆ బిల్డింగ్ పూర్తి కావడానికి 1994 నుండి 1998 వరకు నాలుగు సంవత్సరాలు పట్టింది. అదేవిధంగా దానిని తప్పకుండా వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆకాంప్లెక్స్‌లోనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాలు, బాలకార్మికుల కోసం ప్రత్యేకంగా వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నారు. వెలుగు ఫేజ్-2 కింద 64 స్కూళ్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లుగా నేను పత్రికలలో చూశాను. దానికి ఎంత మొత్తాన్ని కేటాయించారు? వాటిని ఎప్పు డు ప్రారంభిస్తారో చెప్పాలనికూడా కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: మేడమ్ స్పీకర్, బోథ్‌లో ని బాలికల రెసిడెన్సియల్ పాఠశాలను 2003 మే నాటికి పూర్తి చేసి ఆ స్కూల్ కాంప్లెక్స్‌లోనే వచ్చే విద్యాసంవత్సరం నాటికి షి ఫ్ట్ చేయడం జరిగుతుంది. వెలుగు ఫేజ్-2 గురించి గౌ.సభ్యులు ప్రస్తావించారు. పథకానికి రు.400 కోట్లు మంజూరు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 16 జిల్లాలలో రేపు డిసెంబర్ 1వ తేదీన ఈ 64 పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుంది.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నెం. 40-బి (5903) ఈ జ్ పోస్ట్‌పోన్డ్ టు టుమారో. క్వశ్చన్ అవర్ ఈ జ్ ఓవర్.

## జీరో అవర్

డా.జి.కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, తిరుమలలో సుమారు 35 సంవత్సరాల నుండి ఎ.ఆర్.సుబ్బరాయ మొదలియార్ అనే వ్యక్తి న్యూ సెంట్రల్ హోటల్ అనే పేరుతో ఒక క్యాంటిన్‌ను టి.టి.డి. వారి వద్ద లీజ్‌కు తీసుకుని నడుపుకుంటున్నారు. దానికి సంబంధించినస్థల వివాదం కోర్టులో నడుస్తుండగా టిటిడి ఇ ఒ మరియు జె ఇ ఒ ఆదేశాల మేరకు టిటిడి అధికారులు8వ తేదీన దౌర్జన్యంగా ఆ క్యాంటిన్‌ను కూల్చివేయడం జరిగింది. అందువల్ల ఆయనకు దాదాపు పదిలక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం జరిగింది.ఆ సమయంలో అందుకు ప్రశ్నించి అడ్డుకున్న ఆయన భార్య, కోడళ్లను వారు కనీసం మహిళలని కూడా చూడకుండా నానా దుర్భాషలాడి దుశ్చర్యలకు పాల్పడడమే కాకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడడం జరిగింది. ఆయన తిరుమలలో సీనియర్ కాంగ్రెస్ లీడర్. ఆయన 8వ తేదీకి ముందే తిరుపతిలోని ప్రిన్సిపల్ సీనియర్ జడ్జ్ నుండి కోర్టులో ఆ స్థల వివాదం తేలేవరకు ఎటువంటి చర్యా తీసుకోకూడదని ఎండోమెంటు శాఖ వారికిచ్చిన కోర్టు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయకుండా అందుకు భిన్నంగా వ్యవహరించిన టిటిడికి సంబంధించిన 14 మందిపై ఆయన కేసులు పెడుతున్నారు. ముందు నోటీసు లేకుండా కూల్చివేసిన అధికారుల వైఖరికి నిరసనగా ఆయన నిరవధిక నిరాహార దీక్షకు కూడా కూర్చున్నారు.

కాబట్టి ముందు నోటీసు లేకుండా దురుసుగా ప్రవర్తించి దాదాపు పదిలక్షల రూపాయల నష్టాన్ని కలిగించిఆయనకు జరిగిన అన్యాయానికి ఆయనను పూరడించి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.

శ్రీ డి.శివరామరాజుః మేడమ్ స్పీకర్, మేడమ్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి న్యాయం చేస్తానని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ టి.వెంకటరమణా రెడ్డి(మెట్‌పల్లి)ః అధ్యక్షా, ఇది హోమ్ శాఖమంత్రి గారికి సంబంధించిన విషయం. పోలీస్ కస్టడీ నుండి అత్యంత ప్రమాదకరమైన యురేనియమ్ మాయమైనట్లుగా ప్రముఖ పేపర్లలో ఫ్రంట్ పేజీల్లో వచ్చింది. దీనిని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు ధృవీకరించినా ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోలేదు. మన పొరుగు దేశాలు మన దేశంలో అల్లకల్లోలం సృష్టించి ప్రజలను భయభ్రాంతులనుచేయాలని చూస్తున్న తరుణంలో ఎక్కడ ఎటువంటి సంఘటన జరిగి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో, ఎన్ని వేల ప్రాణాలు బలవుతాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నా నిర్లక్ష్యం వహించి జరిగిన సంఘటనను గోప్యంగా ఉంచడానికి కారణాలు అంతుబట్టడం లేదు. రెండు సంవత్సరాల నుండి నిందితులు ఈ పని కొనసాగిస్తున్నా పసిగట్టలేని పోలీసులు చివరికి వారు మూడు సిలిండర్లతో పట్టుబడినప్పుడు కోర్టులో హాజరు పరిచేటప్పుడు మాత్రమే అసలు విషయం బయటపడింది. అందులో ఒక సిలిండర్‌లో 22.1 కేజీల బరువున్న యురేనియమ్ వున్నట్లు కనుగొన్నారు. ఒక న్యూక్లియర్ సైంటిస్ట్ దేశ రాష్ట్రపతి కావడానికి ప్రదాన పాత్ర వహించిన ఆంధ్ర రాష్ట్రంలో ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరం. ఈసెంట్రల్ క్రైమ్ స్టేషన్లు కేవలం భూవివాదాలు, వ్యక్తిగత ఆర్థిక తగాదాలను పరిష్కరించే సెటిల్‌మెంట్ అడ్డాలుగా మారిపోయాయి తప్ప అవి తమ విధి నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఈయురేనియమ్ సమాజ వ్యతిరేకశక్తుల చేతుల్లో చిక్కినట్లయితేఏవిధమైన దుష్పరిణామాలు జరిగి ఎటువంటి ప్రమాదం సంభవించి వుండేదో అని ప్రజలు ఆందోళన చెందుతున్న ఈ విషయం పేపర్లలో ప్రముఖంగా వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకుండా గోప్యంగా వుంచడానికి రారణాలేమిటో తేల్చడానికి హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించి నిజానిజాలు తేల్చాల్సి అవసరముంది. ఆ జడ్జికి సహాయంగాఅవసరమయిత ఒక సైంటిస్ట్‌ను కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కాబట్టి ఈ సంఘటనపై ఒక హైకోర్టు జడ్జ్ చేత విచారణ జరిపించాలని నేను ప్రభుత్వాన్నికోరుతున్నాను.

శ్రీ కె.విద్యాధర రావుః అధ్యక్షా వారు చెప్పిన పాయింట్స్ నోట్ చేసుకున్నాను. అవసరమైతే ఫర్దర్ డీటెయిల్స్ వారి దగ్గర నుండి తీసుకొని వాటిని సంబంధిత మంత్రి గారికి తగిన చర్య నిమిత్తం పంపించడం జరుగుతుంది.
ఉ 10.40

جناب سیّد سجّاد ۔ محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر بلدی نظم و نسق کی توجہ مبذول کروانا چاہتا ہوں۔ میں آج جس مسئلہ کو اٹھارہا ہوں وہ سلور جوبلی مسئلہ بن گیا ہے کیونکہ اس مسئلہ کو میں نے اس ایوان میں 25مرتبہ اٹھا چکا ہوں- سابقہ میونسپل منسٹر بدل گئے ہیں اور اب نئے میونسپل منسٹر صاحب آگئے ہیں- قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کا جو اڈمنسٹریٹر ہے سات گنبدوں کے پاس عیدگاہ کی زمین پرپارک بناتے ہوئے اس کی بے حرمتی کررہا ہے- محکمہ آثار قدیمہ نے قلی قطب شاہ ڈیولپمنٹ اتھاریٹی کے خلاف کورٹ سے حکم التواء حاصل کرلینے کے باجود بھی اس پر پارک بنانے کا کام جاری ہے- سابقہ میونسپل منسٹر مسٹر این محمد فاروق صاحب اور منسٹر مسٹر سرینو اس یادو صاحب میرے ساتھ چلکر اس عیدگاہ کا معائنہ کئے تھے- میں نے چیف منسٹر صاحب سے بھی اس تعلق سے نمائیندگی کیا تھا لیکن اس پر کوئی کاروائی نہیں کی گئی- قلی قطب شاہ ڈیولپمنٹ اتھاریٹی کے ڈمنسٹریٹر کو حکومت نے کھلی چھوٹ دے دی ہے جس کی وجہ سے وہ جو چاہئے کام کررہا ہے وہ عیدگاہ کی بے حرمتی کررہا ہے- میں موجودہ میونسپل منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ فوری اس مسئلہ پر توجہ دیں-

---

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డిః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము, తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా, ఇది భారీ నీటిపారుదల శాఖా మంత్రిగారికి సంబంధించినఅంశం . మా భద్రాచలం నియోజకవర్గంలో సీలేరు నదిపై నేలకోట దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి గతంలో సర్వే చేయడం జరిగింది. ఎందుకంటే సీలేరు నది 365 రోజులూ గోదావరి గాని శబరి నదులకు నీరు అందించే పెద్ద నది. నేలకోట దగ్గర ప్రాజెక్టు కడితే చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం మరియు భద్రాచలం వంటి నాలుగు మండలాల లోని గిరిజన, గిరిజనేతర రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, సుమారు 30 వేల ఎకరాకు సాగునీరు అందించవచ్చని ఆనాడు సర్వే చేయడం జరిగింది. కాని నేటికి కూడా అది ఆచరణలోకి రావడం లేదు. కాబట్టి వెంటనే నేలకోట ప్రాజెక్టును టేకప్ చేసి 30 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని మంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా వాజేడు మండలం, మోదుకుంట వద్ద ప్రాజెక్టు కట్టాలని అనుకున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పదివేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం వుంది, కాని ఇది కూడా కార్యరూపం దాల్చలేదు. అలాగే వెంకటాపురం లో గల పాలెంవాగు మీద ప్రాజెక్టు కట్టాలని గతంలో నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు వల్ల 15వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. కాబట్టి వీటిని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, ఇది రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారికి సంబంధించిన అంశం . ఎన్.హెచ్.5 నుంచి భూపాల్‌పురం రోడ్డు చాలా అధ్వాన్న పరిస్థితిలో వుంది. బస్సులు కూడా తిరగడానికి వీలు లేని పరిస్థితి వుంది. అదే విధంగా బిత్తరపాడు-సాకులూరు రోడ్డు కూడా చాలా అధ్వాన్న పరిస్థితిలో వుంది. బస్సులు కూడా తిరగడానికి వీలు లేకుండా వుంది. కాబట్టి వెంటనే చర్యలు తీసుకుని ఈ రెండు రోడ్లను టేకప్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన రెండు రోడ్లను తప్పకుండా టేకప్ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కె. విజయమ్మ(బద్వేల్)ః అధ్యక్షా, మీద్వారా దేవాదాయ శాఖా మంత్రిగారిని అడుగుతున్నాను. ఎంతో విలువైన దేవాదాయ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. నా నియోజకవర్గం హెడ్‌క్వార్టర్ అయిన బద్వేల్ టౌనులో గోవిందయ్య మఠంకు సంబంధించి ఎంతో విలువైన భూమి వుంది. దానికి బౌండరీస్ లేకపోవడం వల్ల ఆక్రమణకు గురవుతోంది. ఆభూమిని ప్రజలకు ఉపయోగపడే విధంగా హాస్పిటల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి వాటికి ఇస్తే బాగుంటుంది. గతంలో కూడా ఈ విషయం గురించి చాలాసార్లు మంత్రిగారిని అడిగాను, కాని ఇంతవరకు దానిపై ఎటువంటి సమాధానం రాలేదు. దయచేసి మంత్రిగారు ఇప్పుడైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, తప్పకుండా చర్యలు తీసుకుంటాం .

శ్రీ ఆర్. పాపారావుః అధ్యక్షా, సిరిసిల్లలో సహకార విద్యుత్ సరఫరా సంస్థ ఎం .డి. అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నాడు. ఆ సంస్థను దివాళా తీసే పరిస్థితికి తీసుకొచ్చాడు. అతని మీద గత సమావేశాల సందర్భంలో ముఖ్యమంత్రిగారికి పిటిషన్ కూడా ఇవ్వడం జరిగింది. కలెక్టర్‌గారు ఎంక్వైరీ చేయించి అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని చెప్పి ప్రభుత్వానికి రిపోర్టు సమర్పించి కూడా నాలుగు మాసాలు అయిపోయింది. అతన్ని తీసేయకుండా ఇంకా కంటిన్యూ చేయడంలో ఔచిత్యమేమిటని అడుగుతున్నాను. ఈవిషయానికి సంబంధించి సహకార మంత్రిగారిని, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆర్‌సిఎస్ లను కూడా కలిశాను. నిబంధనలకు విరుద్ధంగా రిటైర్ అయిన ఇతన్ని అక్కడ నియమించడం జరిగింది. అది అడిషనల్ రిజిస్ట్రార్ కేడర్ పోస్టు . కాబట్టి అతని స్థానంలో ఒక అడిషనల్ రిజిస్ట్రార్‌ను నియమించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి)ః అధ్యక్షా, నెల్లూరు జిల్లా, వింజమూరు మండలం, చంద్రపడియ గ్రామానికి చెందిన ఆకిలి ఉషారాణికి అంగన్‌వాడీ టీచర్స్ నియామకంలో అన్యాయం జరిగింది. కావున ఈ విషయాన్ని పరిశీలించి ఆమెకు న్యాయం చేయమని కోరుతున్నాను.

(పిటిషన్ ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి(ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, డిసిఎంఎస్ – కడప ఉద్యోగస్తులకు శాలరీస్ రావడం లేదు. వారికి శాలరీస్ ఇప్పించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

## సంతాప ప్రతిపాదనలు

## కొంతమంది మాజీశాసన సభ్యుల మృతి పట్ల

మేడమ్ స్పీకర్ః 1) '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీ చింతా రామచంద్రారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ రామచంద్రారెడ్డి గారు 1967-72 సంవత్సరములలో ప్రకాశం జిల్లా, ఒంగోలు నియోజకవర్గానికి శాసనసభ సభ్యునిగా ప్రాతినిథ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, అక్టోబరు 15 వ తేదీన మరణించారు.. వీరి వయస్సు 82 సంవత్సరములు.

2) '' ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ బాకర్ ఆగా గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ బాకర్ ఆగా గారు 1978-83 సంవత్సరాలలో హైదరాబాదు జిల్లా, యాకుత్‌పురా నియోజకవర్గానికి, 1983-85 సంవత్సరములలో కార్వాన్ నియోజకవర్గానికి శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారు.

వీరు గుండెపోటుతో బాధ పడుతూ 2002, అక్టోబరు 18వ తేదీన మరణించారు. వీరి వయస్సు 67 సంవత్సరములు.

3) " ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ కొత్త వెంకటేశ్వరరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ వెంకటేశ్వరరావుగారు 1978-83, 1983-85 మరియు 1985-89 సంవత్సరములలో మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్ నియోజక వర్గానికి శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా, పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా మరియు ఇతర శాసనసభా కమిటీలలో సభ్యునిగా పని చేశారు. వీరు కమిటీలలో, శాసనసభా సమావేశాలలో చురుకుగా పాల్గొనేవారు. వీరుతమనియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, అక్టోబరు 18 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిముషాలపాటు మౌనం పాటించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

(సభ రెండు నిముషాల పాటు మౌనం పాటించింది.)

MADAM SPEAKER: Now Tea break for ten minutes.

**(The House then adjourned at 10.49 am for tea break for ten minutes.)**

******

(టీ విరామనంతరం సభ తిరిగి ఉదయం 11 గం 04 ని.లకు ప్రారంభమయింది.
అధ్యక్ష స్థానంలో గౌ.సభాపతి ఉన్నారు )

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All the papers are deemed to have been laid on the table of the House.

A copy of the Notification issued in G.O.Ms.No.79, Social Welfare (CV-2), dt. 24-07-2002, as required under Section 20(2) of the Andhra Pradesh (Scheduled Castes, Scheduled Tribes and Backward Classes) Regulation of issue of Community Certificate Act, 1993.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2002, ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ శాసనాలు(సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tenancy Laws (Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tenancy Laws (Amendment) Bill, 2002."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2. 2002, ఆంధ్రప్రదేశ్ హిందూ ధార్మిక మత సంస్థల మరియు దేవాదాయముల (సవరణ) బిల్లు

SRI D. SIVARAMA RAJU : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2002."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. మధ్యాహ్న భోజన పథకం గురించి

డా. జి. ఉమ : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈనాడు రాష్ట్రంలో చేపడుతున్నది. యావద్భారతదేశంలో ఈ ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని అనేక కార్యక్రమాలను ఈనాడు అనేక రాష్ట్రాలు అమలుజరుపుతున్నాయి.

ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఏదయితే మిడ్ డే మీల్స్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నదో అది ఎంతో చక్కటి కార్యక్రమం . 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు 75 వేల ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 75 లక్షల మంది బాలబాలికలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం . కేరళ, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో ఈ కార్యక్రమం ఎంతో చక్కగా అమలుజరుగుతున్నది. మన రాష్ట్రంలో కూడ వచ్చే జనవరి రెండవ తేది నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. గతంలో ఈ కార్యక్రమంలో ఎదురైన అనేక ఇబ్బందులను గుర్తించి, వాటిని సవరించుకొంటూ, సక్రమంగా దీనిని అమలు చేయాలని చెప్పి ఆలోచిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్లుతున్నది. ఈ కార్యక్రమాన్ని ఈనాడు అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడ చేపడుతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందించి, తద్వారా వారి యొక్క మైండ్ సెట్‌లోనూ, వారు చేపడుతున్న ప్రతి కార్యక్రమంలోనూ చురుకుదనాన్ని తీసుకొని రావడానికి గాను ఎంతో సహాయపడుతుంది. అట్లాగే వాళ్లలో ఒక క్లోజ్‌నెస్ తీసుకొని వచ్చి, పిల్లల్లో తరతమ భేదాలు లేకుండా ముందుకు వెళ్లడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

గతంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఇన్‌వాల్వ్ చేయడం వల్ల విద్యా ప్రమాణాల్లో ఇబ్బందులు వచ్చాయి. అప్పుడు ఈ కార్యక్రమం నిర్వహణ యొక్క పూర్తి భారం ఉపాధ్యాయుల మీదనే వేయడం జరిగింది. కాబట్టి దానిని సవరించుకుంటూ ఈనాడు ఉపాధ్యాయులకు కేవలం ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం, అటెండెన్స్ శాతాన్ని నమోదు చేయడం వరకే పరిమితం చేస్తూ, సర్వేలియన్స్ బాధ్యతలను రెవెన్యూ డిపార్టుమెంట్‌కు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. పూర్తిగా ఎం .ఆర్.ఓ.లను గాని, సబ్ కలెక్టరు, జిల్లా కలెక్టరు స్థాయిలో గల అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని అమలుపరిచినట్లయితే ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుంది. ఇంప్లిమెంటింగ్ అథారిటీ విషయానికి వస్తే, డ్వాక్రా మహిళలను ఎంచుకోవడం జరిగింది. ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 60 లక్షల డ్వాక్రా మహిళలు సామాజిక కార్యక్రమాలన్నింటిలోనూ ఎంతో చక్కగా పాల్గొంటున్నారు. అటువంటి మహిళలకు ఇంత చక్కటి అవకాశం కల్పించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గ్రామ స్థాయిలో డ్వాక్రా మహిళలను, మున్సిపాలిటీల్లో సి.డి.ఎస్. మెంబర్స్‌ను ఇందులో ఇన్‌వాల్వ్ చేసి ముందుకు వెళ్లాలని ప్రభుత్వం తలపెడుతున్నది. ప్రతి పిల్లవాడికి 300 క్యాలరీల దాకా విలువైనటువంటి పౌష్టికాహారాన్ని అంటే 8 నుండి 12 గ్రాముల ప్రొటీన్లను ఇవ్వడం జరుగుతుంది.

ఉ.11.10

వారు సూచించిన విధంగా సాంబారు అన్నంకాకుండా ప్రతి ప్రాంతంలో వారికి అనువైన ఆహారాన్ని అందించాలి . అటువంటి ఆలోచనా విధానంతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను . డ్వాక్రా మహిళలు ఎవరు అయితే వున్నారో వారు కేవలం సహకారాన్ని అందించే బాధ్యత కాకుండా వారికి ప్రభుత్వ పరంగా హైజిన్ గురించి గాని, అటువంటి విషయాలపై శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? ఈనాడు తమిళనాడులో మిడ్ డే మిల్స్ సక్రమంగా

సాగుతున్నది . అంటె, దానికి ఒక డిపార్టుమెంటును కేటాయించి, ఆ డిపార్టుమెంటు ద్వారా చేస్తున్నారు . రెవిన్యూ డిపార్టుమెంటును ఆలాగే గ్రామస్థాయిలో వున్న పంచాయతిరాజ్ కార్యదర్శులను, వినియోగించుకోవాలి . పంచాయతిరాజ్ ఈనాడు ప్రధాన సంస్థగా వుంది . వారిని సూపర్‌విజ న్ అథారిటిస్‌గా వేయాలి . విద్యా కమిటిలు, అలాగే మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు, ఈ విధంగా వివిధ దశలలో దీనిని కార్యాచరణలో ఎటువంటి ఇబ్బంధులు లేకుండా వుండే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నది . ఇప్పటికి కుడా ఆలోచిస్తున్నది . పసిపిల్లలకు ఏది అయితె పౌష్టికాహారం అందించాలనుకున్నప్పుడు ఎటువంటి లోపం లేకుండా సక్రమంగా హైజినిక్ పద్దతిలో మనం వారికి ఆహారం అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం వుంది . ఇంప్లిమెంటు ఏజెన్సిస్ ద్వారా శిక్షణా తరగతులను ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు? జనవరి 24 నుంచి ప్రారంభిస్తామంటున్నారు . ప్రాథమిక పాఠశాల నుంచి 7వ తరగతి వరకు కూడా వున్న పిల్లలకు మిడ్ డే మీల్స్ కార్యక్రమం అమలు చేయడానికి ఏమైనా ఆలోచన వుందా? డ్వాక్రా మహిళకు మూడు కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది . డ్వాక్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ది చెందడానికి ప్రభుత్వ పరంగా ఆలోచించాలి . ఈనాడు సెల్ఫ్ హెల్పు గ్రూప్స్, డ్వాక్రా మహిళలు, ఐసిడిఎస్ మహిళలు వున్నారు, అందరిని కూడా మునిసిపల్ పరిధిలో వున్న మునిసిపల్ కమిషనరు, ఇతర అధికారులు కూడా వారి పర్యవేక్షణలో ఈ చక్కటి కార్యక్రమాన్ని అమలు చేస్తూ వెళ్లాము . ఈ కార్యక్రమాన్ని పకడ్బంధిగా అమలు చేయాలి . గతంలో పాఠశాలల్లో వున్న రూములను గౌడన్సుగా ఉపయోగించడం, పసిపిల్లలు బయట ఆడుకునే పరిస్థితి ఆనాడు వుంది . వీటి అన్నిటి మీద ఎటువంటి చర్య తీసుకుంటున్నారని ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను . ఏది ఏమైనా అందరికి విద్య అనే ఆలోచనతో ప్రతి పిల్లవాడికి ఆహారాన్ని అందించి ఆ కార్యక్రమంతో ముందుకు వెళ్లుతున్నాము . సూపర్‌విజన్ అథారిటి చాలా బాగా వున్నప్పటికీ గతంలో జరిగిన ఇబ్బంధులను తొలగిస్తూ ముందుకు వెళ్లాలని కూడా కోరుకుంటున్నాను . ప్రభుత్వపరంగా పసిపిల్లలకు విద్యనంధించడం కాకుండా వారికి పౌష్టికాహారాన్ని అందించడంలో మెరుగైన ఆలోచనావిధానంతో అమలు చేయాలి . రాష్ట్రంలో పూర్తిగా సంపూర్ణ అక్షరాస్యతను పసిపిల్లలలో సాధించడానికి అవకాశం వుంటుం దని భావిస్తూ, ఈ చక్కటి కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్న రాష్ట్రప్రభుత్వాన్ని అభినంధిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

(మిస్టర్ డిప్యూటీ స్పీకరుగారు అధ్యక్ష స్థానంలో వున్నారు . )

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు – అధ్యక్షా, టోటల్ లిటరెసిని అందించే భాగంలో , అందులో ప్రత్యేకించి, చదువుకునే వయస్సు వున్న పిల్లలు 5 నుంచి 15 సం . లోపు వున్న పిల్లలందరికి కూడా విద్యను అందించాలని 2005 కు టోటల్‌గా లిటరెసి తీసుకువచ్చే భాగంలో దీనిని తీసుకుని ముందుకు వెళ్తున్నాము . ప్రతి పాఠశాలల్లో అటెండెన్సుతోపాటు, ఎడ్యుకేషన్‌తోపాటు వాల్యూడ్ ఎడ్యుకేషన్‌ను అందించే కార్యక్రమంలో మిడ్ డే మీల్సును ప్రవేశపెట్టడం జరుగుతా వుంది . గతంలో కూడా ఈ లిటరెసి రేటును పెంచడానికి పాఠశాలల్లో విద్యార్థుల యొక్క ఎన్‌రోల్‌మెంటును గాని, రిటెన్షన్‌గాని పెంచడానికి , డ్రాప్ అవుట్స్‌ను తగ్గించడానికి చర్యలు తీసుకున్నాము . అందులో మళ్లీ బడికి,– చదువుకుందాము – చదువుల పండగ లాంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది . ఈ సంవత్సరం కూడా ముమ్మరంగా తీసుకున్న కార్యక్రమాలలో దాదాపు ఈరోజు రాష్ట్రంలో వున్నటువంటి కోటి 56 లక్షల మంది విద్యార్థులను ఎన్‌రోల్‌మెంటు చేయడం జరిగింది . దాదాపు 97 పర్సెంటు ఎన్‌రోల్‌మెంటు జరిగింది . ఎటెండెన్సుతోపాటు టోటల్ గా డ్రాప్ అవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేస్తున్నది . ఏడవ తరగతికి వచ్చేసరికి 50 పర్సెంటు డ్రాప్ అవుట్స్ వున్నాయి . 10 తరగతికి వచ్చేసరికి 25 శాతం మాత్రమే వుంటున్నారు . దానిని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం మిగిలిపోయిన 5.65 లక్షల పిల్లలను స్కూల్సులో చెరుస్తూ, రిటెన్షన్‌ను కంటిన్యూ చేస్తూ, చర్యలు తీసుకుంటున్నాము . అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జ రిగింది . ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని అందించే సందర్భంలో పౌష్టికాహారాన్ని కనీసం 300 క్యాలరీస్ వుండెటట్లు, 10 గ్రాముల న్యూట్రిషన్ ఫుడ్ వుండెటట్లుగా చర్య తీసుకుంటూ ఈ స్కీమును అమలు

చేయడం జరుగుతుంది . గతంలో ఇంప్లిమెంటు చేసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని పకడ్బంధిగా అమలు చేయడానికి దాదాపు 75 వేల పాఠశాలల్లో 75 లక్షల మంది విద్యార్థులకు అందించే సందర్భంలో గ్రామస్థాయిలో చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . ఈరోజు హామ్‌లెట్సు, తండాలు విస్తరిస్తున్నాయి, అక్కడ గ్రామస్థాయిలో అందుబాటులో వున్న డ్వాక్రా సంఘాలుగాని, సెల్ఫు హెల్పు గ్రూపులు , అంగన్‌వాడి సెంటర్సు ను దృష్టిలో పెట్టుకుని, గ్రౌండింగు చెయడం జరుగుతుంది . దీనిని సూపర్‌వైజ్ చేయడానికి విలేజిలెవెల్‌లో మిడ్ డే మిల్స్ కమిటిని వేయడం జరుగుతున్నది . ప్రజాప్రతినిధులు – సర్పంచ్‌తో, హెడ్‌మాస్టరుతో, డ్వాక్రా సంఘాలు, గ్రామాలలో వున్న మిగతా వారిని తీసుకుని, మిడ్ డే మీల్సు కమిటిని ఏర్పాటు చేయడం జరుగుతున్నది . డ్వాక్రా సంఘాల వారిని సెలెక్టు చేయడానికి గ్రామసభను ఏర్పాటు చేయడం జరుగుతుంది . అందుకు సలహాలు తీసుకోవడానికి ఎంపిడివొ అధ్వర్యంలో మండల్ లెవెల్‌లో కమిటి వేస్తే బాగుంటుంది . విస్తృత ప్రాతిపదికమీద పకడ్బంధిగా అమలు చేయాలనే విధానంతో వున్నాము . గౌరవసభ్యులందరు కూడా ఇందులో – చర్చలో పాల్గొని గ్రౌండు లెవెల్‌లో ఇంప్లిమెంటు చేయడానికి సలహాలు ఇవ్వాలి . ఈ స్కీమును జయప్రదం చేయాలని కోరుకుంటున్నాను .

ఉ. 11.20

అట్లాగే దీనికి కావలసిన విలువలతో కలిగిన పౌష్టికాహారం విషయానికి వస్తే, రైస్, సాంబార్, పులిహోర లేదా ఆయా ప్రాంతాలలో అలవాటులో ఉన్న ఆహారానికి కూడా మోడిఫై చేసుకోడానికి, చిన్న చిన్న మార్పులు చేసుకోడానికి స్థానికులకు అధికారాలు ఇవ్వడం జరుగుతోంది. ఆ సూపర్‌విజన్ కోసం పంచాయతీ లెవెల్‌లో రెవ్యూ చేసుకోడానికి, మండల, జిల్లాపరిషత్ లెవెల్‌లో కూడా రెవ్యూ చేసుకోడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. స్టేట్ లెవెల్‌లో రెవెన్యూ మినిస్టర్, ఫైనాన్స్ మినిస్టర్, సివిల్ సప్లయిస్ మినిస్టర్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌తో సంబంధం గల మంత్రులతో కమిటీ వేశాము. అట్లాగే సంబంధిత అధికారులను కూడా వేసి, పక ఢ్బందీగా మానిటర్ చేయాలని ముందుకు పోతున్నాము. కావలసిన రీతిలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ వారు సపోర్ట్ చెయ్యాలి. వారు కనుక ముందుకు వస్తే, వస్తువులు కొనుక్కోడానికి వారికి ఆర్థిక స్థోమత ఉంటే సరే, లేకపోతే ప్రభుత్వం ద్వారా కూడా బ్యాంకుల ద్వారా సపోర్ట్ చేసి, లోన్స్ ఇప్పించి, బలపరిచి, తద్వారా ఎంప్లాయిమెంట్ అందడానికి, పిల్లలకు కూడా మంచి భోజనం అందడానికి ఆస్కారం ఉంటుంది. పిల్లలు స్థానికంగా ఉంటారు కనుక, స్థానికంగానే మానిటర్ చెయ్యడం జరుగుతుంది కనుక చక్కగా పథకం అమలు జరుగుతుంది అని ఈ స్కీము ప్రవేశపెడుతున్నాము. గౌరవ సభ్యులు సూచించారు. ఈ స్కీమును పూర్తిగా అధికారులతోనే కాకుండా, స్థానికంగా ఉండే ప్రతినిధులను కూడా ఇన్‌వాల్వ్ చేసి, అమలు చెయ్యాలని నిర్ణయించాము. ప్రత్యేకించి భోజన కార్యక్రమం కనుక డ్వాక్రా మహిళలకు, భోజనం తయారు చేసే సందర్భంలో తీసుకోవలసిన మెళకువలకు శిక్షణనిచ్చే కార్యక్రమం తయారుచేస్తున్నాము.త్వరలోనే సెలెక్ట్ చేసిన మహిళా సంఘాలకు ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తాము. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకూ పెట్టాలనేది ఈ స్కీము ఉద్దేశం. కానీ అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో కూడా 6, 7వ తరగతి పిల్లలు ఉంటారు కనుక వారిని సెపరేట్ చెయ్యలేం కాబట్టి అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో అందరినీ ఈ స్కీములోని తెస్తాము.75 లక్షల మంది ఈ స్కీము క్రిందకు వస్తారు. స్కూల్స్‌లో గోడౌన్ కానీ స్కూల్ రూమ్స్‌లో కానీ రైస్, మిగతా పదార్థాలు స్టోర్ చెయ్యడం కాకుండా, సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ ద్వారా గ్రామంలో ఎక్కడయినా పెట్టాలి. 15 రోజులకు ఒకసారి డ్రా చేసుకునే విధానం ప్రవేశపెడుతున్నాము. టీచర్ల మీద అదనపు భారం పడకుండా, మానిటర్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది. గోడవున్స్‌లో, స్కూల్స్‌లో టీచర్స్ సూపర్‌విజన్ లేకుండా చర్యలు తీసుకుంటున్నాము. పకడ్బందీగా స్కీము చెయ్యడానికి అన్ని చర్యలను తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులందరూ కూడా విలువయిన సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య(జనగాం)ః అధ్యక్షా, ఈ రోజు నవంబర్ 14వ తేదీ. భారత ప్రథమ ప్రధాని నెహ్రూ గారి జన్మదినాన్ని బాలల దినోత్సవంగా గుర్తించి, ఆయన చేసిన సేవలను ఈ రోజున కొనియాడుతూ, వారిని గుర్తు చేసుకుంటున్నాము. గత

సంవత్సరం సెప్టెంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం ఆదేశించిన తరువాత, పాఠశాలలలో మిడ్ డే మీల్స్ ప్రవేశపెట్టమంటే చాలా రాష్ట్రాలు ఇప్పటికే ప్రారంభించాయి. ఈ రాష్ట్రంలో ఇంకా సమీక్ష, సమావేశాలు, తర్జనభర్జనలు జరగడం అంటే, నిరుత్సాహం కలుగుతుందని చెప్పక తప్పదు. ఏది ఏమయినా నెహ్రూ గారి ఆకాంక్షల మేరకు జాతి పెరుగుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో పాటు, రేపటి ప్రపంచానికి ఆశాజ్యోతులయిన బాలబాలికల శారీరక, మానసిక ఎదుగుదలకు చాలా ప్రయోజనం కలిగించే దానిని ఇప్పటికయినా గుర్తించారు. సంతోషం. నెహ్రూ గారు ఒక కొటేషన్ చెప్పారు. " సజావుగా ఎదిగితే, సంతోషంగా ఉండగలిగితేనే జాతికి మంచి భవిష్యత్తు" అని చెబుతూ వచ్చారు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలోభాగంగా నవంబర్, 14న 1982లో ప్రవేశపెట్టారు. దురదృష్టవశాత్తు 1984లో ఈ కార్యక్రమం మళ్లీ మూత పడింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ నాడు తిరిగి ఈ కార్యక్రమాన్ని తీసుకువస్తున్నారు. కొంత ఆలస్యంగా స్పందించడం బాధాకరం. సాధారణంగా రాత్రికి రాత్రే ఆలోచన వచ్చి, ఉదయానికల్లా క్రొత్త కార్యక్రమాలు రూపొందించే వారు, 75 లక్షల మంది బాలబాలికలకు అవసరం అయ్యే ఈ కార్యక్రమం ఇంత ఆలస్యంగా అమలు చెయ్యడం జరుగుతోంది. ఉన్నది ఉన్నట్లు చెప్పక తప్పదు. త్వరగా కార్యాచరణకు తీసుకురావాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో 16 లక్షల బాల కార్మికులు, 59 లక్షల మంది నిరక్షరాస్యులున్నారు. బడి గడప చూడని వారు 6 లక్షల మంది ఉన్నారని సర్వేలు చెబుతున్నాయి. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే, ఈ కార్యక్రమం విజయవంతం చేస్తే, వారంతా అక్షరాస్యులయ్యే కార్యక్రమం తప్పకుండా విజయవంతం అవుతుందని నా సూచన. చదువుల పండగ, అక్షర సంక్రాంతి అనే కార్యక్రమాలు తీసుకున్నారు. వాటిలో విజయం సాధించడానికి ఈ కార్యక్రమం తోడవుతుందనడంలో సందేహం లేదు. కనుక మొక్కుబడికి కాకుండా చక్కగా కార్యక్రమాన్ని రూపొందించాలి. విద్యా ప్రమాణాలు పెరగాలి. విద్యాప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలలో చాలా తక్కువగా ఉన్నాయి. వాటిని పెంచడానికి ఇది తప్పకుండా కృషి చేస్తుందని అనక తప్పదు. ఈ మధ్య జరిగిన సర్వేలలో ఎన్‌రోల్‌మెంట్ ఆఫ్ అటెండెన్స్ గణనీయంగా పెరిగిందని దేశంలో వార్తాపత్రికలు చెబుతున్నాయి. అక్షర సంక్రాంతి, చదువుల పండగ ఎంత ఉత్సాహంగా ప్రవేశపెట్టారో అంత కంటే ఎక్కువ ఉత్సాహంగా, చట్టబద్ధం చేసే ఈ కార్యక్రమాన్ని అమలు చేసి, ఆచరణ కార్యక్రమంగా తప్పకుండా ఉండాలని కోరుతున్నాను. విమర్శ కాదు కానీ ఆలస్యం అయింది. వెంటనే చెయ్యాలి. దీనికి అవసరమయిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి సమగ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో మంచి నీటి సౌకర్యం ఉండాలి. ఈ సౌకర్యం అంతగా లేనట్లు కనిపిస్తోంది. మంచి నీటి సదుపాయం లేకపోతే ఈ మధ్యాహ్న భోజన పథకానికి చాలా ఇబ్బంది కలుగుతుంది. మంచినీటి సౌకర్యం ఉందా, లేదా అనేది చూసుకుని లేకపోతే ఆ సౌకర్యం కల్పించే కార్యక్రమం వెంటనే చెయ్యాలి. ఇక్కడ చాలా వివరంగా రిపోర్ట్ ఇచ్చారు. సూపర్‌విజన్ కమిటీ, మానిటరింగ్ కమిటీ అన్నారు. సప్లయిస్ ఏ విధంగా పొందాలి, లోకల్ బాడీస్, ఎన్.జి.వొలు, డ్వాక్రా సంఘాలకు ఇస్తామన్నారు. ఉపాధి కలిపించే అవకాశాలు కూడా చూపవచ్చు. విడోస్, డెస్టిట్యూట్స్ ఉన్నారు. వారికి ఇస్తే బాధ్యత అప్పగించినట్లు అవుతుంది. 300 క్యాలరీలు, 8 నుండి 12 గ్రాముల ప్రోటీన్లు ఉండే పదార్థాలు సరఫరా చెయ్యాలని అన్నారు. దీనికి గాను వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రారంభించే కార్యక్రమాలు ఉంటే బాగుంటుంది. దానికి అనుగుణంగా పాలు, పాల ఉత్పత్తుల వారిని ఇంక్లూడ్ చెయ్యాలి. పౌల్ట్రీ మన రాష్ట్రంలో అగ్ర భాగంగా ఉంది కనుక పాల ఉత్పత్తిదారులను ఆదుకోడానికి, ఈ కార్యక్రమంలో ఆ ఉత్పత్తులను ఉపయోగిస్తే బాగుంటుంది. వారిక సహాయం లభించడమే కాకుండా, ఈ రంగాలను ప్రోత్సహించినట్లవుతుంది. మీరు ఇచ్చిన నోట్‌లో పబ్లిక్ రిప్రజెంటేటివ్ ఇన్‌వాల్వ్‌మెంట్ తక్కువగా ఉంది. మానిటరింగ్ కమిటీలున్నాయి. రాష్ట్ర స్థాయిలో కమిటీలో వుమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ మంత్రిని, సెక్రెటరి, ఛైల్డ్ వెల్ఫేర్‌ను కూడా ఇంక్లూడ్ చేస్తే బాగుంటుంది. వారు కూడా భాగం పంచుకోవలసిన అవసరం ఉంది. జిల్లా స్థాయిలో పబ్లిక్ రిప్రజంటేషన్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు. అది కూడా ఇంక్లూడ్ చెయ్యాలి. నోట్‌లో లేదు. మునిసిపల్, మండల స్థాయిలో సూపర్‌విజన్ కమిటీలలో పబ్లిక్ రిప్రజంటేటివ్స్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదు. అది కూడా ఇంక్లూడ్ చేస్తే బాగుంటుంది. విమర్శల కోసం కాకుండా, కార్యక్రమాలను రూపొందించాలని చెప్పి మేము కూడా ఏకీభవిస్తున్నాము. ఒక మాట గుర్తు చేస్తున్నాను. సమీక్షా సమావేశాలు, సమాలోచనలు ఈ ప్రభుత్వంలో చాలా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలన్నీ పథకాలను వేగవంతం చెయ్యడానికి కావాలి కానీ వాయిదా వెయ్యడానికో, ఆలస్యంగా ప్రారంభించడానికో కాదని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

ఉ 11.30

డా. కె. హరిబాబు(విశాఖపట్నం):- అధ్యక్షా, మన రాష్ట్రంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరం అయిన విషయం. ఇవ్వాళ దేశంలో ఉన్నటువంటి అనేక సమస్యలకు పరిష్కార మార్గం సుదీర్ఘంగా చెప్పాలంటే రెండు విషయాలతో సాధించవచ్చు అని నేను నమ్ముతున్నాను. ఒకటి – ఈ దేశంలో ఉన్న జనాభాను తగ్గించినట్లయితే సగం సమస్య పరిష్కారం అవుతుంది. రెండవది – ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేసి విద్యావంతులను చేస్తే మిగిలిన సమస్యలు పరిష్కారం అవుతాయి. కాబట్టి సగం సమస్యల పరిష్కారానికి మార్గమైన అక్షరాస్యత ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడం. దాని యొక్క లక్ష్యం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల చదువులను మధ్యలో ఆపేయకుండా ఉండడం హాజరును పెంచడం, పౌష్టికాహారాన్ని ఇవ్వడం ద్వారా మంచి విద్యాభ్యాసం కలిగించడానికి ఉపయోగపడుతుంది. ఈ లక్ష్యాలను తీసుకు రావడం కోసం 300 క్యాలరీలతో కూడిన భోజనం 8 నుంచి 12 గ్రాముల ప్రొటీన్స్‌తో కూడిన భోజనం పాఠశాలల్లో విద్యార్థులకు సరఫరా చేయాలని పెట్టిన ఈ పథకం చాలా హర్షించదగినది. అయితే గతంలో మధ్యాహ్న భోజన పథకం కొంత కాలం అమలు చేశాము. కాని అనేక ఇబ్బందులు ఎదుర్కున్న మాట వాస్తవం. అనేక సమస్యలు చూశాము. అనేక పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాఠాలు చెప్పడం మానేసి తిండి వండే కార్యక్రమంలో నిమగ్నం అయిన పరిస్థితి మనం చూశాము. నేను గౌరవ మంత్రి గారికి సూచించేది గతంలో మనం అమలు చేసిన పథకంలోని అనుభవాల దృష్ట్యా ఏ రకమైన ఇబ్బందులు ఎదుర్కున్నామో, ఎందుకు గతంలో చేసినది విఫలం అయ్యామో ఆ కారణాలను అన్నిటినీ కూడా సమీక్షించి అటువంటి సమస్యలు తిరిగి తల ఎత్తకుండా అమలు చేయగలిగినట్లయితే రాబోయే రోజులలో ఇది విజయవంతం అవుతుంది అని నేను భావిస్తున్నాను. దీనిలో చెప్పారు. అధ్యాపకులకు ఈ కార్యక్రమాల అమలులో ఎలాంటి ప్రత్యక్ష ప్రమేయం ఉండకూడదని ఈ కార్యకలాపాలు పాఠశాలల్లో అమలు జరుగుతున్నప్పుడు హాజరుతో ఈ పథకం యొక్క అమలు కూడా ఇమిడి ఉంది కాబట్టి పర్యవేక్షణ కూడా వారికి ఉండవలసిన బాధ్యత ఉంది అన్న విషయం ఇందులో చెప్పారు. నేను మనవి చేసేది ఈ పథకం యొక్క అమలు యొక్క బాధ్యత వారిమీద పడి వారి యొక్క ప్రధానమైన లక్ష్యం చదువు చెప్పే లక్ష్యం దెబ్బ తినకుండా చూడవలసిన బాధ్యత మన మీద ఉంది. ఆ విధంగా ఈ పథకం అమలు జరగాలి. నిధుల లోపం లేకుండా, ఇబ్బందులు లేకుండా చూస్తాము అని చెప్పారు. చాలా సంతోషం. చౌక ధరల దుకాణం ద్వారా బియ్యం కాని, గోధుమలు కాని సరఫరా చేస్తాము అన్నారు. దీపం పథకంలో ఎల్పిజి ఇస్తాము అన్నారు. నాణ్యత నిర్వహణ కోసం మానిటరింగ్ కమిటీలు వేస్తాము అన్నారు. ఇవన్నీ కూడా సక్రమంగా అమలు జరిగి రాబోయే 5 సంవత్సరాలలో మన లక్ష్యం ఏదైతే ఉన్నదో సంపూర్ణ అక్షరాస్యత సాధించగలిగితే మన రాష్ట్రానికి ఉపయోగం ఉంటుంది. విద్యార్థులు సాగించుకోవడానికి అవకాశం ఉంటుంది. పిల్లలు బీదరికం వల్ల చదువు మధ్యలో మానివేసి, చదువుని నిర్లక్ష్యం చేసే పరిస్థితులను నివారించగలిగిన వారం అవుతాము. ఆ విధంగా మన రాష్ట్రంలో విద్యను ప్రోత్సహించడంలో ఈ పథకం తప్పకుండా ఉపయోగపడుతుంది అని నేను భావిస్తున్నాను.

ఇంతకు ముందు లక్ష్మయ్య గారు చప్పినట్లు రాష్ట్ర స్థాయి కమిటీలలో చాలా మంది సభ్యు లు ఉన్నారు. అందులో ప్రజాప్రతినిధులుగా మంత్రులు ఉన్నారు. కాని జిల్లాలలో మిగతా కమిటీలలో ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించడం లేదు. కనీసం జిల్లా స్థాయిలో శాసన సభ్యులకు అందులో స్థానం ఉండాలి. అలాగే ఈ కార్పొషన్ పరిధిలో ఉన్న వారికి శాసన సభ్యులకు కూడా అందులో కొంతవరకు మనం మానిటరింగ్ కల్పించినట్లయితే చూసే అవకాశం ఉంటుంది. అలాగే మునిసిపల్ స్థాయి సమీక్షల కమిటీలలో డి.ఇ.ఓ హైదరాబాద్ ను వేశారు. మనం హైదరాబాద్ మునిసిపల్ చట్టాన్ని రాష్ట్రంలో అన్ని మునిసిపల్ కార్పొరేషన్స్ అమలుపరుస్తున్నాయి. పొరపాటులో గ్రహపాటుగా మిగతా కార్పొరేషన్స్ యొక్క సమీక్షా కమిటీలలో కూడా డిఇఓ , హైదరాబాద్ అని రాశారు. అది పొరపాటు అనుకుంటున్నాను. ఏ కార్పొరేషన్‌లో కూడా దాని యొక్క డిఇఓ కమిటీలో సభ్యులుగా ఉంటారు అని భావిస్తున్నాను. కమిటీలో సభ్యుడిగా డిఇఓ , హైదరాబాద్ విశాఖపట్నం వచ్చి సమీక్ష చేసే అవకాశం ఉండదు. పొరపాటున

పెట్టి ఉంటారు. ఇది హైదరాబాద్ అని కాకుండా మిగతా ప్రాంతాలు అని గుర్తు పెట్టుకుని దీనికి సరైన విధానంలో ఈ కార్యక్రమాలు చేస్తే తప్పకుండా ప్రయోజనం కలుగుతుంది అని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI(Charminar): Hon'ble Deputy Speaker Sir, the Mid-day Meal Scheme has been started with the direction of the Hon'ble Supreme Court in Writ Petition No.196/2001. As far as starting of the Scheme is concerned, we have no objections. But we have strong objections regarding its monitoring and supervision. Whether it is at the district level, municipal level or at the State level, the elected representatives have been completely ignored. It is very unfortunate that whenever such Schemes are evolved by this Government, they have a habit of ensuring that elected representatives are not involved in the implementation of such Schemes. I do not know what is the criteria behind it. But the Government seems to have a blind faith in all these so called self help groups and other NGOs. I would request the Hon'ble Minister to please ensure the involvement of the Members at the district level. When it comes to Municipal Corporation of Hyderabad, we have the Chairman of the Standing Committees. You can involve Commisioner, MCH. You can also involve the Mayor. Unless and until, this is done, I do not think that this programme will be successful. At the same time, in a Parliamentary Democracy, you cannot sideline the elected representatives. I think the Hon'ble Minister will take our suggestions into consideration and when he stands up to reply, I hope he will reply in a postive way.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, మన రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేయడం చాలా సంతోషం. కేంద్రంలో కూడా అనేక రాష్ట్రాలలో అమలు జరుపుతున్నారు. కొంత కాలం గడచిన తరువాత మన రాష్ట్రంలో మధ్యలో ఆగిపోయింది. ముఖ్యంగా మంత్రి గారు ఏదైతే నోట్ ఇచ్చారో దానిలో ప్రధానంగా ఇవ్వాళ ఉన్నటువంటి గ్రామ సీమలలో అందరూ విద్యావంతులు కావాలంటే సార్వత్రిక, ప్రాథమిక విద్య గరపడానికి వారికి ఉన్నటువంటి వెసులుబాటును కల్పించడానికి పిల్లలందరినీ ప్రాథమిక పాఠశాలకు, హైస్కూల్ స్టడీస్ కు అంటే 7, 10 తరగతులకు రావడానికి దీనిని చేయవలసిన అవసరం ఉంది. కాని ఇవ్వాళ ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో డ్వాక్రా మహిళలు చేస్తారని ఇచ్చారు. స్థానిక సంస్థలలో కాని, జడ్‌పిలలో కాని ఎమ్‌ఎల్‌ఏలను పూర్తిగా ఇగ్నోర్ చేసినట్లుగా ఉంది. అది సరైనది కాదు. ఆ స్థాయిలో ఉన్నటువంటి స్థానిక ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఇన్వాల్వ్ చేసి వారు ప్రాతినిధ్యం వహించేలా చేస్తే బాగుంటుంది. లేకపోతే డ్వాక్రా మహిళలు అంటే ఇవ్వాళ తమిళనాడు కాని, కర్నాటక కాని, కేరళలో కాని మనకంటే ముందు ఉన్నాయి. మధ్యాహ్న భోజన పథకం ఖచ్చితంగా అమలు జరుగుతున్నాయి. ఎందుకంటే వారికి స్టోర్ రూమ్, వంటగది, సిబ్బంది ఉన్నారు. కానీ కమిటీ కూడా ఇక్కడ డ్వాక్రా మహిళలకు ఇచ్చి ఎక్కడ పెడతారు? ఎక్కడ వండుకుంటారు? నిర్దుష్టంగా లేకుండా ఉంది.

ఉ.11.40

ఈ పథకం అమలులో వున్న ఆయా రాష్ట్రాలలో వున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా వంటగది, స్టోర్ రూమ్ తప్పకుండా వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నారా, లేదా? గాంధీ జయంతి రోజు, మన రాష్ట్ర అవతరణ దినం నుండి ప్రారంభిస్తామని ఒక మాట అన్నారు. మిగతా రాష్ట్రాల్లో కేంద్రం నిధులు యివ్వకుండా నేరుగా మొట్టికాయలు వేసింది. జనవరి ఒకటి నుండి ఖచ్చితంగా ఈ పథకం అమలుచేయవలసిందిగా కోరుతున్నాను. కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో భోజనంలో అన్ని దినుసులు, కూరగాయలు యిస్తున్నారు. మన రాష్ట్రంలో ఎపిపియఫ్, సెక్ మొదలగు స్వచ్ఛంద సంస్థలు సర్వే చేశాయి. చిన్నపిల్లలకు, బలవర్థకంగా వుండడంకోసం వారినికి ఒకసారైనా కోడిగుడ్డు యివ్వాలని స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి తెలియజేశాయి. వారానికి ఒకసారి కోడిగుడ్డు యిచ్చే ఆలోచన వుందో, లేదో తెలియజేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యంపిపి స్కూల్స్‌లో మాత్రమే కాకుండా గిరిజన గ్రామాలు, తాండాలు వున్నచోట వున్న స్కూల్స్‌కు, మారుమూల కుగ్రామాలు వున్నచోట వున్న "మాబడి" స్కూల్స్‌కు కూడా ఈ పథకం విస్తరిస్తే బాగుంటుంది. 20, 30 కుటుంబాలు నివాసం వుండే మారుమూల గిరిజన, బలహీనవర్గాలు వుండే కుగ్రామాలకు కూడా దీన్ని విస్తరించవలసిందిగా కోరుతున్నాను. ఇంకా ఆలశ్యం కాకుండా జనవరి ఒకటి నుండి ఈ పథకాన్ని ప్రారంభించాలని, ఎటువంటి అవకతవకలకు, అనుమానాలకు తావు లేకుండా

ప్రజాప్రతినిధులను, సర్పంచ్‌లను, వార్డ్ మెంబర్స్‌ను, యంపిపి, జడ్‌పిపి చైర్మెన్‌ను భాగస్వాములను చేసి, వారి పర్యవేక్షణలో నిర్వహించాలని కోరుతున్నాను. డ్వాక్రా మహిళలకు యిస్తే కొంత యిబ్బంది కలుగవచ్చు. కేరళ, తమిళనాడు మొదలైన చోట్ల మినిమం రు. 500, రు.600 చొప్పున యిస్తున్నారు.ఇక్కడ కూడా ఆరకంగా చేయడానికి పూనుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ): అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షలమంది పసిపిల్లలకు పోషకాహారం అందించాలనే వుద్దేశంతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలనుకోవడం సంతోషకరమైన విషయం . ఈ పథకాన్ని, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించవలసిన అవసరం వుంది. అధ్యక్షా, దీనికి సంబంధించి తమ ద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈపథకాన్ని గవర్నమెంట్ స్కూల్స్‌కు, ఎయిడెడ్ స్కూల్స్‌కు మాత్రమే వర్తింపజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ రికగ్నయిజ్డ్ స్కూల్స్ కూడా వున్నాయి. వాటిని కూడా పరిగణనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఐదు లేదా పది సంవత్సరాలు పూర్తయిన ప్రైవేట్ రికగ్నయిజ్డ్ స్కూల్స్‌ను ఈ పథకం వర్తింపజేయడంలో పరిగణనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కమిటీలయితే వేశారు కాని, ఎక్కడా ఎం.ఎల్.ఏలకు ప్రాధాన్యత యిచ్చినట్లుగా కనబడదు. మండలస్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ఎం.ఎల్.ఏలను బాధ్యులుగా చేయండి. భార్యాభర్తలు పోట్లాడుకున్నా ఎం.ఎల్.ఏను బాధ్యుడిగా చేస్తున్న ఈ కాలంలో , ఈ పథకానికి సంబంధించి ఎం.ఎల్.ఏలను బాధ్యులుగా చేయవలసిన అవసరం వుంది. వంటసామాగ్రిని, బియ్యాన్ని, సరుకులను స్టోర్ చేయడం కోసం కొన్ని స్కూల్స్‌లో గదులు లేవు. అక్కడే వండి, అక పెడితే ఆ వాసనలకు పిల్లలు చదువుకునే పరిస్థితులు వుండవు. స్వచ్ఛంద సంస్థలవారు వారే వండి, స్కూల్స్‌కు తెచ్చి వడ్డించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వారానికి ఒకసారయినా బాయిల్డ్ గుడ్డు యిచ్చే ఆలోచన చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 7వ తరగతి పిల్లల వరకే ఈ పథకం వర్తింపజేస్తామంటున్నారు. కొన్ని స్కూల్స్‌లో యల్ కెజి మొదలుకొని 10వ తరగతి వరకూ తరగతులు వుంటున్నాయి. మిగతా వారి విషయం కూడా ఆలోచించాలి. హాస్టల్ విద్యార్థులను మధ్యాహ్నం భోజనానికి హాస్టల్‌కు పంపి, మిగతా వారికి భోజనం పెట్టే ఏర్పాటు చేయాలి. స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా గ్రూప్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ చాలానే వున్నందున ప్రతి సంవత్సరం మార్చడమో, సమర్థవంతంగా పని చేయకపోతే తీసివేయడమో చేసే అధికారం విలేజ్ కమిటీలకు యివ్వాలి. టీచర్స్‌ను కూడా యిందులో భాగస్వాములను చేయాలి. టీచర్స్ లంచ్ బాక్సులు తెచ్చుకోకుండా యిదే భోజనం విధిగా తినే ఏర్పాటు చేయాలి. ఇందుకు అన్యధా భావించవద్దు. వారు కూడా తింటే భోజనం క్వాలిటీ బాగుంటుంది.

డా. యస్. అరుణ: అధ్యక్షా, ఈనాడు నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని జనవరి ఒకటి నుండి ప్రవేశపెడుతున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించడం చాలా ముదావహం . రాష్ట్రంలో తిరుగుతూ '' మళ్లీ బడికి, చదువుల పండుగ, చదువుకుందాం రా'' మొదలైన కార్యక్రమాలను పర్యవేక్షించినప్పుడు పేరెంట్స్ మధ్యాహ్న భోజనం పెడితే మా పిల్లలను చేర్పించే అవకాశం వుందని చెప్పడం జరిగింది. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలుకు ముందుకు రావడం హర్షదాయకం . ఈ కార్యక్రమంలో మిగతా సభ్యులు చెప్పినట్లుగా ఎం.ఎల్.ఏలను కూడా యిన్‌వాల్వ్ చేస్తే చాలా బాగుంటుంది. ఎంతమంది డ్రాప్ అవుట్స్ వున్నారనేది, ఈ పథకం అమలు తరువాత ఎంతమంది చేరారనేది, ఈ పథకం అమలు ఎలా వుందనేది చూడడానికి అవకాశం వుంటుంది. ఈ పథకం అమలుకు సంబంధించి డ్వాక్రా మహిళలను యిన్‌వాల్వ్ చేసినందుకు సంతోషం . మనం వారిని ముందుకు తీసుకువెళ్లే వుద్దేశంతో వున్నాము. అర్బన్ హెల్త్ సెంటర్స్ కొన్నింటిని డ్వాక్రా మహిళలకు అప్పచెప్పగా, అందులో కొన్ని సరిగా రన్ కాని పరిస్థితి వుంది. అందువల్ల బాగా రన్ అవుతున్న యన్‌జీవోస్‌కు కొన్ని అప్పచెబితే బాగుంటుంది. డ్వాక్రా మహిళలకు, యన్‌జీవోలకు మధ్య కాంపిటీషన్ పెడితే బాగుంటుంది. ప్రతి వారం ఒక ఎగ్ చొప్పున యిస్తే పోషకత్వం బాగుంటుందని డాక్టర్‌గా సలహా యిస్తున్నాను. ఎయన్‌యంలను కూడా ఈ కార్యక్రమంలో యిన్‌వాల్వ్ చేస్తే, విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ఏవయినా యిబ్బందులు ఏర్పడితే చూడడానికి వీలవుతుంది. ఈ కార్యక్రమం ద్వారా 2005 సంవత్సరం నాటికి ఈ

రాష్ట్రాన్ని సంపూర్ణ అక్షరాశ్యత రాష్ట్రంగా ముందుకు తీసుకువెళ్లే అవకాశం వుంది. మంత్రిగారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం మరలా ప్రారంభించాలని అనుకుంటున్నందుకు చాలా సంతోషం . ఈ రాష్ట్రంలో సుమారు 75 లక్షలమంది పిల్లలు ప్రాథమిక పాఠశాలల్లో, ప్రాథమికోన్నత పాఠశాలల్లో , వివిధ స్కూల్స్‌లో చదువుతున్నారు. ఈ పిల్లలందరూ బలహీనవర్గాలకు చెందిన పిల్లలు. ప్రైవేట్ స్కూల్స్‌లో డొనేషన్స్ కట్టి చేరలేని పిల్లలు, ఆర్థిక స్థోమత లేని పిల్లలు. వీరికి మధ్యాహ్న భోజన పథకం చేపట్టడం ముదావహం . తద్వారా ఈ రాష్ట్రంలో సంపూర్ణ అక్షారాశ్యతను సాధించే వుద్దేశంతో ప్రభుత్వం ఈ పథకం చేపట్టడం సంతోషదాయకం . అధ్యక్షా, తమకు తెలుసు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగాలేక వాళ్లకు భోజనం పెట్టలేని పరిస్థితిలో, వారిని బాల కార్మికులుగా పనికి పెట్టడం జరుగుతోంది. వారిని తిరిగి బడికి తీసుకురావాలనేది ప్రభుత్వ ఆలోచన. ఇందుకుగాను రెసిడెన్షియల్ బ్రిడ్జ్ స్కూల్స్‌ను పెట్టారు. రోజుకు రు.12 యిస్తూ , భోజన కార్యక్రమం చేపట్టడం ద్వారా డ్రాప్ అవుట్స్‌ను తిరిగి స్కూల్స్‌కు తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచించడం జరుగుతోంది. అధ్యక్షా, నేను అనుభవంతో చెబుతున్నాను. యంఇవోను యిన్‌ఛార్జ్‌గా వేసినా మిస్‌యుటిలైజేషన్ జరుగుతూ, కార్యక్రమం సక్రమంగా నడవడం లేదు. గతంలో విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వుండగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి కొంతకాలం నడపడం జరిగింది.

ఉ.11.50

తరువాత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వారు దాన్ని బంద్ చేశారు. కేంద్రంలో పి. వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు నెలకు ఒక్కొక్క పిల్లవానికి మూడు కిలోల బియ్యం యివ్వాలంటే, ఆవిధంగా నెలకు పిల్లవానికి మూడు కిలోల బియ్యం చొప్పున యిస్తున్నాము. కానీ సక్రమంగా పంపిణీ జరగడంలేదు. మధ్యలో డీలర్సో, మరొకరో కాజేసే పరిస్థితి వుంది. అది ఈజీ కార్యక్రమంగా వుంది. బియ్యం పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరగకపోవడానికి కారణం మానిటరింగ్ సిస్టం బాగాలేకపోవడమే. ఈ కార్యక్రమం అమలులో మనకు అనుభవం వుంది. హాస్టల్స్‌లో వార్డెన్స్‌ను, కుక్స్‌ను, కామాటీస్‌ను పెట్టి జీతం యిచ్చినా, ఆశ్రయం యిచ్చినా అమలులో చాలావరకు దుర్వినియోగం జరుగుతోంది. హాస్టల్స్ సరిగా నడవడం లేదని, విద్యాబోధన సక్రమంగా జరగడంలేదని రెసిడెన్షియల్ స్కూల్స్ విధానం తెచ్చాము. మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా, జాగ్రత్తగా అనుభవం వున్న వారి సహాయసహకారాలతో చేపడితే తప్ప విజయవంతం కావడానికి అవకాశం లేదు.

గతంలో గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో, ప్రాథమికోన్నత పాఠశాలలో వుండేవి. గ్రామానికి కిలోమీటర్ దూరంలో వున్న ప్రతి తాండాకు, హ్యాబిటేషన్‌కు, యస్‌సి కాలనీలకు నేడు స్కూల్స్ వున్నాయి. 50 నుండి 100 మంది దాకా పిల్లలు వుంటున్నారు. ప్రతి స్కూల్ పిల్లలకు వండి పెట్టే కార్యక్రమం చేయాలి. దగ్గర దగ్గర స్కూల్స్ అన్నింటికి కలిపి ఒకే చోట వండి పెట్టాలా, ఏమి చేయాలనేది ఆలోచన చేయాలి. నెలకు సరిపడా యిచ్చే బియ్యం, పప్పు, నూనె మొదలైనవి దాచుకోవడానికి, వండుకోవడానికి ఒక స్టోర్ రూమ్ కం కిచెన్ అయినా కావలసి వుంటుంది. వంటపాత్రలు, గ్యాస్, లేదా కట్టెలు కావాలి. వంట మనిషి కావాలి. డ్వాక్రా మహిళలు వండుతారా, లేక పర్యవేక్షిస్తారా అనేది క్లారిఫికేషన్ కావాలి. ప్రజాప్రతినిధులను ఎంత ఎక్కువగా భాగస్వాములను చేస్తే అంత మంచిది. ఒక వ్యక్తిపై బాధ్యత పెట్టి వారు ప్రభుత్వానికి జవాబుదారీగా వుండేలా చూడాలి. మిస్‌యుటిలైజేషన్ జరిగినప్పుడు సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవడానికి అప్పుడే అవకాశం వుంటుంది. లేనట్లయితే ఎకౌంటబిలిటీ వుండదు. ప్రతి గ్రామంలో రెండు రాజకీయ పార్టీలు వుంటాయి. ఒకరు ఔనన్నది మరొకరు కాదంటారు. నావుద్దేశంలో డ్వాక్రా మహిళలకు బాధ్యత అప్పగించడంలో అభ్యంతరం లేదు. టీచర్స్ పైన కూడా కొంత బాధ్యత పెట్టాలి. ప్రభుత్వానికి ఎకౌంటబిలిటీగా వుండే విధంగా హెడ్‌మాస్టర్‌పై బాధ్యత పెడితే బాగుంటుంది. బయటవారిపై బాధ్యత పెడితే లాభం లేదు. టీచర్స్ లేనిపోని అపోహలు సృ

ష్టించే అవకాశం వుంది. గ్రామ లెవెల్‌లో సర్పంచ్, యంపిటిసి సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్ వుంటే బాగుంటుంది. మా దగ్గర, కారంచెర్ల గ్రామం దగ్గర 25 తాండాలు, మర్రిపేట దగ్గర 10 తాండాలు, నా గ్రామం దగ్గర నాలుగు తాండాలు వున్నాయి. ప్రతి స్కూల్‌లో 80 మంది దాకా పిల్లలు వుంటున్నారు. మొత్తం మీద పర్యవేక్షణ చేయాలంటే సర్పంచ్, యంపిటిసి సభ్యులు వుంటే మంచిదే. వీరిలో ఎవరో ఒకరు చెక్ చేస్తారనే భయం వుంటుంది. మండల్ లెవెల్‌లో యంపిపి అధ్యక్షుడు, సభ్యులు, జడ్‌పిటిసి సభ్యులు వుంటారు. మరెవరైనా సోషల్ వర్కర్‌ను పెట్టండి, అభ్యంతరం లేదు. స్థానిక ఎం.ఎల్.ఏను ఛీఫ్ గెస్ట్‌గా పెట్టండి. నెలకు ఒకసారైనా కమిటీ పర్యవేక్షించే విధంగా చేయండి. ఇంతమంది పిల్లలకు ఎలా భోజనం అందించడమనేది చూడాలి. డ్వాక్రా మహిళలకు బాధ్యత యిచ్చినప్పటికీ, వారికి ఎకౌంటబిలిటీ వుండే విధంగా చూడండి. మిస్‌యుటిలైజేషన్ చేసిన వారిపై ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? విద్యా శాఖా మంత్రి గారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విషయంలో యండిఓలు ఆలోచన చేయడం లేదు. వారికి బాధ్యత లేదు. యంఇఓలపైన బాధ్యత పెట్టారు. యండిఓకు టీచర్ తప్పు చేస్తే చర్య తీసుకునే హక్కు లేదు. ఒక టీచర్ పది రోజులపాటు స్కూల్‌కు రాకపోతే, గ్రామంలోని పిల్లల స్టేట్‌మెంట్, వారి తల్లిదండ్రుల స్టేట్‌మెంట్ తీసుకొని ఆటీచర్‌ను సస్పెండ్ చేసే అధికారం యండిఓకు వుంటే, వారిలో భయం వుంటుంది. మిగతా టీచర్స్ కూడా క్రమ శిక్షణతో మెలుగుతారు. టీచర్స్ వరంగల్ నుండి డోర్నకల్‌కు శాతవాహన ఎక్స్‌ప్రెస్‌లో మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి, తిరిగి సాయంత్రం 4 గంటలకు అదే రైలులో వెళ్లిపోతున్నారు. స్కూల్‌లో కనీసం మూడు గంటలు కూడా వుండడం లేదు. వారి టేబుల్‌పై రెడీగా సియల్ అప్లికేషన్ వుంటుంది. మరునాడు వచ్చి సియల్ అప్లికేషన్ చింపివేస్తారు. యండిఓ పర్యవేక్షణ వుండే విధంగా చూడాలి. ప్రతి నెల కొన్ని స్కూల్స్‌ను ర్యాండం చెక్ చేసే విధంగా చూడండి. యంఇఓ నెలకు ఎన్ని స్కూల్స్ యిన్‌స్పెక్ట్ చేస్తున్నాడు? మధ్యాహ్న భోజనపథకం సక్రమంగా నడుస్తోందా, లేదా? ఈ పథకం ప్రవేశపెట్టిన తరువాత స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగిందా, లేదా? వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుంటే ఈ పథకం విజయవంతం అవుతుంది. ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న అమూల్యమైన ప్రజాధనాన్ని ఒక మంచి కార్యక్రమానికి వినియోగిస్తున్నప్పుడు అది సద్వినియోగం కావాలి. నిరక్షరాశ్యతా నిర్మూలన జరగాలి. పేద పిల్లలకు ఉపయోగపడాలి.

(బెల్)

ఒక్కొక్క పిల్లవాని మీద ఈ పథకం కొరకు ఎంత ఖర్చు చేస్తున్నారో తెలియదు కానీ, కొంచెం డబ్బు ఎక్కువగా ఖర్చయినా సరే, ఈ పథకం పకడ్బందీగా అమలయ్యే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. హాస్టల్స్‌లో చదివేపిల్లలకు ఎంతమందికి రక్త హీనత లేకుండా వుంది? ప్రభుత్వ హాస్టల్స్ సక్రమంగా నడవడం లేదు. సరిగా బాధ్యత లేదు. ఎవరినైనా సస్పెండ్ చేస్తే పైరవీలు చేసుకొని రీయిన్‌స్టేట్ అవుతున్నారు. మన లక్ష్యం నెరవేరడం లేదు. టార్గెట్ ఎఛీవ్ కావడం లేదు. మండల్ లెవెల్‌లో , గ్రామ లెవెల్‌లో, జిల్లా లెవెల్‌లో వున్న ప్రజాప్రతినిధులు అందరినీ యిన్‌వాల్వ్ చేయండి. నియోజకవర్గ ఎం.ఎల్.ఏను తప్పకుండా యిన్‌వాల్వ్ చేయాలి. మండల్ ప్రెసిడెంట్‌ను, జడ్‌పిటిసి సభ్యులను కూడా యిన్‌వాల్వ్ చేయాలనేది నా అభిప్రాయం . ప్రైవేట్ స్కూల్స్‌లో ఈ పథకం యింప్లిమెంట్ చేయవద్దు. అది పిల్లల భోజన కార్యక్రమం కాకుండా మేనేజ్‌మెంట్ భోజన కార్యక్రమం అవుతుంది. ట్యూషన్ ఫీజ్, డొనేషన్ కట్టగలిగిన పిల్లలే అక్కడ చేరి చదువుకుంటున్నారు. ఫీజు కట్టలేని వారు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్నారు. వాస్తవం చెప్పాలంటే స్థోమత వున్నవారే ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. దయచేసి ఆలోచించండి. రు. 300 కోట్లు ఖర్చయినా సరే అమలు చేస్తామని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చినందుకు సంతోషం . మరొక రు.50 కోట్లు అదనంగా ఖర్చయినా సరే, పకడ్బందీగా నడిచే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయండి. వారానికి పిల్లవానికి ఒక గుడ్డు చొప్పున యివ్వాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
మ 12.00

శ్రీమతి ఆర్. శోభ:- అధ్యక్షా, మన రాష్ట్రంలో మిడ్ డే మీల్స్ ప్రవేశ పెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఎన్నో మంచి ఉద్దేశ్యాలతో ఈ పథకం ప్రవేశ పెట్టారు. అలాగే పావర్టీ లైన్స్‌ను దృష్టిలో ఉంచుకుని, అండర్ నరిష్‌మెంట్ ప్రాబ్లమ్ దృష్టిలో ఉంచుకుని చేశారు. పిల్లల 10 శాతం ఎన్‌రోల్‌మెంట్ సంపూర్ణ విద్య సాధించడానికి చేశారు. అలాగే మహిళలకు కూడా ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చేస్తూ ఇలా ఎన్నో ఉద్దేశ్యాలతో ఒక మంచి పథకం మన ప్రభుత్వం ప్రవేశ పెట్టినందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఇంత మంచి పథకం ప్రవేశ పెడుతున్నాము. సమీక్షా కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది కాని క్రింది స్థాయిలో అవకతవకలు జరుగుతుంటాయి. అందుకని ప్రత్యేకంగా ఏదైనా డిస్ట్రిక్ట్ లెవల్లో, స్టేట్ లెవల్లో విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేసి ఆ విజిలెన్స్ ఫ్లైయింగ్ స్క్వాడ్ నిత్యం పర్యవేక్షణలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తారా అని గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. అలాగే ఈఫైనాన్షియల్ ఇయర్‌లో ఈ బడ్జెటులో ఇది ఇంతవరకు ఖర్చు రాలేదు. ఎంత ఖర్చు అవుతుందో తెలుపవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టడం ఏదైతే ఉన్నదో అది హర్షదాయకమైన విషయం. ఇంతకు ముందు కూడా నేను ప్రస్తావించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ అక్షర క్రమంలో మొదటి స్థానంలో ఉంది. అక్షరాస్యతకు వచ్చేసరికి 26 వ స్థానంలో ఉంది.

**(శ్రీ ఎమ్. వి. కృష్ణారావు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

మరి ఈ విధంగా రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అక్షర సంక్రాంతి, చదువుల పండగ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఈ విధంగా దశల వారీగా ప్రభుత్వం వైపు నుంచీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నాము. అయినా ఆశించిన మేరకు మనం ఫలితాలు రాబట్టలేకపోతున్నాము. రాష్ట్ర అక్షరాస్యత దాదాపు 60 శాతం ఉంటే హైదరాబాదులో 70 శాతం ఉంది. పొరుగున ఉన్న పాలమూరులో ఇంకా 35 శాతం వరకే ఉంది. ఈ అక్షరాస్యతను పెంపొందించడానికి అనేక కార్యక్రమాలను కార్యక్రమాల వరకే పరిమితం చేయకుండా అది ఒక ప్రక్రియగా కొనసాగించవలసి ఉంది. దురదృష్టవశాత్తు ఈరోజు ఆంధ్ర రాష్ట్రం బాల కార్మిక వ్యవస్థలో అగ్రస్థానంలో ఉన్నాము. దాదాపు 17 లక్షల మంది బాల కార్మికులు సబ్జెక్ట్ టు కరక్షన్ ఈ రాష్ట్రంలో ఉన్నారంటే అత్యధిక స్థానంలోనే బాల కార్మికులు కొనసాగుతున్నారంటే మనం అందరం దీనిని ఆలోచించ వలసిన అవసరం ఉంది. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 50 వేల పైచిలుకు బాల కార్మికులుగా కొనసాగుతున్నారు. అంటే 5 నుంచి 15 సంవత్సరాల లోపల ఉన్న బాల బాలికలు బలవంతంగా పనికి పంపబడుతున్నారు. అంటే వారి యొక్క ఆర్థిక సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ రోజు పిల్లలను బలవంతంగా పనికి పంపుతున్నారు. మనం మానిపించే ప్రయత్నాలు చేస్తున్నాము.

ముఖ్యమంత్రి గారు మొన్న చదువుల పండుగ పేరు మీద అనేక జిల్లాలు పర్యటించడం జరిగింది. ఇంకా ఈ వ్యవస్థ నిర్మూలన జరగాలంటే మధ్యాహ్న భోజన పథకం యొక్క ఆవశ్యకత ఉంది. అయితే ఈ పథకాలు ఆశించినంత ఫలితాలు రాబట్టాలంటే కేంద్రం కూడా ఈ రోజు సర్వశిక్షా అభ్యాన్ పేరు మీద 2005 లోపల ఈ దేశంలో ఉన్నటువంటి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఒక వినూత్నమైన పథకాన్ని ప్రవేశపెట్టింది. సర్వశిక్షా అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు కార్యక్రమాలు కొనసాగించడానికి కావలసిన నిధులు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్నది. భవనాలు కాని, పాఠశాలలు కాని కావలసిన అనిసౌకర్యాలు సమకూర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు వెచ్చిస్తున్నది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొన్ని కార్యక్రమాలు తీసుకుంటున్నప్పటికి ఇంకా ప్రభుత్వ పాఠశాలలు ఏవైతే ఉన్నాయో వాటి భవన నిర్మాణం కోసం, పాఠశాలలకు కావలసిన పరికరాల విషయంలో, బేసిక్ ఎమినిటీస్ విషయంలో కాని అక్కడున్నటువంటి బాల బాలికలకు కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవడం కోసం కృషి చేస్తున్నాము. అక్షరాస్యతకు వచ్చేసరికి సీరియస్‌గా ఆలోచన చేయాలి. వాస్తవంగా ఈ సమాజాన్ని విద్యావంతులతో నింపాలని ఎన్నో ప్రణాళికలు రూపొందించుకున్నాము. ఎన్నో వనరులు మనకు ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలను

పొందలేకపోతున్నాము. కాబట్టి రాజకీయాలకు అతీతంగా అందరమూ తీవ్రంగా పరిగణించవలసిన అవసరం ఉంది. ఎక్కడైతే డ్రాపౌట్స్ పెరుగుతున్నాయో వాటిని తగ్గించుకోవడానికి బ్రిడ్జ్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బ్రిడ్జ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎందుకంటే కేవలం ఈ రోజు చదువుల పండగ, అక్షర సంక్రాంతి ఏ కార్యక్రమం తీసుకున్నా మనం అందరమూ సమగ్రంగా పూర్తిగా భాగస్వామ్యులుగా నిమగ్నం అయ్యి ఆ కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఫలితాలు వస్తాయి. పిల్లలందరినీ బడిలో చేర్పించగలగుతున్నాము. కాని చివరి వరకు కంటిన్యూ చేయాలంటే డ్రాపౌట్స్ లేకుండా ఉండాలి. విధిగా బ్రిడ్జ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి.

మధ్యాహ్న భోజన పథకానికి కూడా కొన్ని కమిటీలు వేశారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో వేశారు. ఎక్కడా కూడా ప్రజా ప్రతినిధులను, శాసన సభ్యులను ప్రస్తావించలేదు. చాలా బాధాకరమైన విషయం. ఎందుకంటే ఈ రోజు ప్రభుత్వం పారదర్శకత గురించి, జవాబుదారీ గురించి ప్రస్తావించినప్పుడు దానిలో శాసన సభ్యులను, ప్రజాప్రతినిధులను బాధ్యులుగా చేసినట్లయితే బాగుంటుంది. ట్రాన్స్‌కో విషయంలో, అక్షరాస్యత పెంపొందించే విషయంలో శాసనసభ్యులను కన్వీనర్‌గా నియమించి కమిటీల ద్వారా సమీక్షలు జరుపుతున్నాము. ఇటువంటి పరిస్థితులలో మధ్యాహ్న భోజన పథకం అమలు విషయంలో అసెంబ్లీ స్థాయిలో నియామకం చేసి కమిటీలను ఏర్పాటు చేసి దానిలో శాసన సభ్యులను కన్వీనర్‌గా ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన పథకం అమలు చేసే పాఠశాలలు అసెంబ్లీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు సక్రమంగా జరిగే విధంగా తరచూ సమీక్షలు జరిపించి విశ్వాసం కల్పించవలసిన అవసరం ఉంది. ట్రాన్స్‌కో విషయంలో ఆ విధంగా బాధ్యులను చేస్తున్నాము. అక్షరాస్యత పెంపొందించే విషయంలో కూడా ఎమ్.ఎల్.ఏ లను కన్వీనర్‌గా వేసి కమిటీలలో రెవ్యూ చేస్తున్నాము. అదే విధంగా ఈ రోజు మధ్యాహ్న భోజన పథకం విషయంలో తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని మన అందరినీ బాధ్యులుగా చేయాలి. పిల్లలు సక్రమంగా హాజరయ్యేలా చూడాలి. అప్పుడే ఈ పథకం అమలు జరుగుతుంది. అందులో నాణ్యత కొనసాగుతున్నదో, లేదో చూడాలి. ఎట్టి పరిస్థితులలో టీచర్లను బాధ్యులను చేయవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే విద్యా ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికి వారు కృషి చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవడానికి వచ్చే పేదవర్గం వారి యొక్క విద్యా ప్రమాణాలు పెంపొందించే వైపే వారు దృష్టి సారించాలి కాని భోజనం పథకంలో వారిని ఇన్వాల్వ్ చేస్తే పూర్తిగా వంటకు, వాటికే సరిపోతుంది. నేను కూడా అనేక సందర్భాలలో నా నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసినప్పుడు అక్కడ 50 శాతం మించి టీచర్స్ యొక్క హాజరు ఉండడం లేదు. వారు అనేక కారణాల మీద లీవ్ పొందే అవకాశం ఉంది. సెన్సెస్ కాని, మల్టీ పర్పస్ హౌస్ హోల్డ్ సర్వేస్ కాని ఇతరత్రా ప్రభుత్వం అనేక సందర్భాలలో ప్రభుత్వం టీచర్లను బాధ్యులుగా చేస్తున్నది. టీచర్లను బాధ్యులను చేస్తే విద్యా ప్రమాణాలు సన్నగిల్లే అవకాశం ఉంటుంది. మహిళలను డ్వాక్రా గ్రూపులను, మహిళా సంఘ సభ్యులను బాధ్యులను చేసి వారి ద్వారా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లయితే సఫలీకృతం అయ్యే అవకాశం ఉంటుంది.

మ.12.10

మహిళా గ్రూపులకు, డ్వాక్రా సంఘాలకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారిని దృష్టికి తెస్తున్నాను.

శ్రీమతి పి. సాయికల్పనాదేవి (గిద్దలూరు):- అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం వారు ఈ స్కీంను ప్రారంభిస్తున్నందుకు అభినందిస్తూ, ఈ పథకం ద్వారా విద్యార్థుల ఎన్రోల్‌మెంట్ ఎక్కువ అవుతుందని ఆశిస్తున్నాను. ఎందుకంటే గతంలో ఒక పిల్లవాడికి 3 కేజీల బియ్యం ఇచ్చేవారు. అతడు బడికి వెళ్లినా వెళ్లకపోయినా కొన్ని గ్రామాలలో ఇవ్వడం జరిగింది. తరగతిలో ఉన్న వారి సంఖ్య కాకుండా రోజువారీ హాజరు ప్రకారం వారికి మీల్స్ ఇస్తే పిల్లలకు బడికి రావాలన్న మోటివేషను ఉంటుందని, ఆ విధంగా చేయాలని సలహా ఇస్తూ, లెవెల్ కమిటీస్ ఉన్నప్పటికీ పంచాయతీలోని సబ్ కమిటీ ఇంపార్టెంట్‌గా, పారదర్శకతతో పని చేస్తూ, ఫ్రాంక్‌గా చెప్పగలిగితే దీని ఇంప్లిమెంటేషను బాగుంటుంది.

ప్రెసిడెంట్ ఆఫ్ డ్వాక్రా గ్రూప్స్, మెంబర్సు అని చెప్పారు. ఇద్దరు వార్డు మెంబర్సును యాన్యువల్ రొటేషను ప్రకారం చేసి, గ్రూప్‌గా తీసుకుంటే బాగుంటుంది. డ్వాక్రా మెంబర్సుకు ప్రతి వారికీ అవకాశం కలిగేలా యాన్యువల్ రొటేషను ప్రకారం ప్రెసిడెంట్సును తీసుకుంటే బాగుంటుంది. ఇంప్లిమెంటేషనులో ఆలస్యం అయినప్పటికీ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో ఫండ్సును వెచ్చిస్తున్నందున అవి సక్రమంగా వినియోగం అయ్యేలా ప్రభుత్వం, మినిస్టరు గారు శాఖాధికారులతో ఆలోచించి, బాగా అమలు చేయాలనే ఉద్దేశంతో జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభించే ఈ కార్యక్రమం సక్రమంగా జరుగుతుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ప్రత్యేకంగా ప్రజాప్రతినిధుల పాత్ర గురించి చెప్పారు. వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇక్కడున్న గౌరవ సభ్యులే కాకుండా సమస్త ప్రజాప్రతినిధులూ దీనిలో భాగస్వాములు అయినపుడే ఇది సక్సెస్ అవుతుంది. గతంలో అనుభవాలున్నాయి, అధికారులు చేసిన సందర్భాలలో ఇది సక్సెస్ కాలేదనే మాట కూడా చెప్పారు. అందుకని దీనిని ప్రత్యేకంగా గ్రామస్థాయిలో జరిపినపుడు, స్థానిక సంస్థలను మానిటరింగ్ కోసం పెట్టుకోవడం జరిగింది. దీనిలో సర్పంచి, విద్యాకమిటీని, ఎంపీటీసీ లేక మరో ఇద్దరి సభ్యులను వేస్తే బాగుంటుందని, ప్రతి రోజూ రెవ్యూ చేయడానికి కమిటీని వేయడం జరిగింది. గ్రామ స్థాయిలో పెర్ఫెక్ట్‌గా రెవ్యూ జరుగుతుందని ఈ మిడ్ డే మీల్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. మండల స్థాయిలో ప్రాసెస్ కోసం అధికార యంత్రాంగంతో కమిటీ పెట్టడంతో బాటు మండల, జిల్లా స్థాయిలో ప్రతి జడ్‌పి మీటింగులో రెవ్యూ చేయాలని, ఎజెండాలో చేర్చాలని దీనిని ఇన్‌కార్పొరేట్ చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు ప్రతి దానిలో మండలం నుంచి ప్రెసిడెంటు, జడ్‌పి పాత్ర ఉంటుంది కాబట్టి గౌరవ సభ్యులు సూచించినట్లు జిల్లాలలో, మండలాలలో మన సభ్యులందరినీ దీనిలో భాగస్వాములు చేయడానికి ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. మీరు కమిటీ అని కాకుండా దీనిని రెవ్యూ చేసి, ప్రతి రోజూ లక్షలాది పిల్లలకు సంబంధించి, హైజీనిక్‌గా ఉండటానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. వారు చెప్పినట్లు మునిసిపాలిటీలలో గాని, హైదరాబాదు కార్పొరేషనులో గాని ప్రజాప్రతినిధుల పాత్రను దీనిలో ఇన్‌కార్పొరేట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. హరిబాబు గారు సూచించినట్లు వారిని భాగస్వాములను చేయడం జరిగింది. ఈ స్కీము ఆలస్యం అయిందని లక్ష్మణ్‌గారు చెప్పిరు. ఇది ఆలస్యం అయినప్పటికీ పకడ్బందీగా చేయాలని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇంప్లిమెంటేషనులో జాగ్రత్తలు తీసుకోవాలనుకుంటున్నాం. దాని కోసం ఇది అమలు జరుగుతున్న రాష్ట్రాలలో సమీక్షించడం జరిగింది. ప్రతి రాష్ట్రంలో ఏ విధంగా అమలు జరుగుతున్నదో తెలుసుకుని లాంచ్ చేయడం జరుగుతుంది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కేరళలతో బాటు గుజరాత్, రాజస్థాన్‌లలో ఈ పథకం అన్ని చోట్లా ఒకే విధంగా అమలు జరగడం లేదు. కొన్ని చోట్ల సాంబారు రైస్, ఇస్తే కొన్ని చోట్ల పల్సెస్ ఇస్తున్నారు. కొన్ని చోట్ల పిల్లలకు డబ్బు ఇచ్చి వాళ్లకు వదిలిపెడుతున్న సందర్భాలున్నాయి. అలా కాకుండా మన రాష్ట్రంలో అలవాటున్న రైస్‌ను గాని, అలాగే కొని చోట్ల పులిహోరను స్థానికంగా వాళ్లు పెట్టేవి, కాలరీస్, న్యూట్రిషన్ విలువలు కలిగినవి ప్రిస్క్రైబ్ చేస్తూ ఈ కార్యక్రమం లాంచ్ చేయడం జరుగుతోంది.

ప్రత్యేకించి ఈ కార్యక్రమం గురించి చాలా విషయాలు చెప్పారు. బాల కార్మికులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. తప్పకుండా దీనిని దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉంది. సభ్య సమాజంలో ఆ వయసు పిల్లలు పనులకు వెడుతున్నారంటే, వారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నందున వారిపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. సమాజంలో ఎలర్ట్‌నెస్ రావాలని ' చదువుల పండగ' లోనూ, 'జన్మభూమి' కార్యక్రమాలలోనూ అనేక కేసులు పెట్టడం, ఫైన్సు వేయడం జరిగింది. ఆ విధంగా ఫోకస్ చేయడం జరిగింది. అలాగే లక్ష్మణ్ గారు చెప్పినట్లు గతంలో రికార్డు 16 లక్షలు చైల్డ్ లేబరు ఉండగా, తదుపరి జరిగిన ఎన్రోల్‌మెంటులో ఈ ఫిగరు తగ్గింది. ఈ ఫిగర్సు ఇంకా కన్సాలిడేట్ చేస్తున్నాము. ఛైల్డ్‌వైజ్ మానిటర్ చేస్తున్నాం. 15 రోజులకు, నెలకు వివరాలు తెప్పించుకుని, పొరబాట్లు కొన్ని జిల్లాలలో ఉంటే వాటిని సరి చేసుకుని ఛైల్డ్ లేబరును ఐడెంటిఫై చేసి ఫోకస్ చేయడం జరుగుతోంది. రెసిడెన్షియల్ బ్రిడ్జ్ కోర్సులు జిల్లాలలో ఓపెన్ చేయమని చెప్పాము. ఆ విధంగా చేస్తున్నారు. వాటిలో

కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెబుతున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని, సరి చేసి ప్రత్యేకంగా మిడ్‌డే మీల్‌ను అమలు చేయడం జరుగుతుంది. అలాగే డ్వాక్రా మహిళలను తీసుకోవడానికి కారణం వారు స్థానికంగా ఉంటారని. 20 నుంచి 40 వరకూ విద్యార్థులున్న స్కూల్సున్నాయి. 56 వేల ప్రైమరీ స్కూల్సు, తండాలు, కాలనీలలో విస్తరించి ఉన్నాయి. తండాలలో 20 మంది విద్యార్థులున్న స్కూల్సున్నాయి. కొన్ని పెద్దవి 200, 300 మంది విద్యార్థులతో ఉన్నప్పటికీ, చిన్న చిన్నవి విస్తరించి ఉన్నాయి కాబట్టి ఒక వంట మనిషిని, అధికారిని పెట్టి అధికార యంత్రాంగంతో సక్సెస్ కాదని, స్థానికంగా వాళ్ల పిల్లలు కూడా ఉంటారు కాబట్టి డ్వాక్రా మహిళలకు ఇవ్వడం జరిగింది. వాళ్లలో ఆర్థికం నిధి ఉంది. నిధి తక్కువైతే కోఆపరేటివ్ బ్యాంకుల నుంచి నిధులను సమకూర్చి వెసులుబాటు కల్పించడానికి అవకాశం ఉంది. అలాగే రెడ్యానాయక్ గారు చెప్పినట్లు వీటిలో రాజకీయాలు, గ్రూపులు వస్తాయి కాబట్టి వాటిని దృష్టిలో ఉంచుకుని డ్వాక్రా సెలక్షనులో గ్రామసభల ద్వారా, మండల స్థాయిలో కమిటీలలో మంచిగా నడిచే విధంగా సెలక్షను చేయడం జరుగుతోంది. వారు చెప్పిన సెలక్షను ప్రాసెస్‌పై ప్రత్యేక శ్రద్ధను తీసుకుని, ఐడెంటిఫై చేయడం జరుగుతుంది. వారికి శిక్షణ నివ్వడానికి, యుటెన్సిల్స్ ఏర్పాటు చేయడానికి డిలే అవుతోంది తప్ప, దీనిని డిలే చేసి లాభాలు పొందాలన్నది కాదు. ఇది మంచి స్కీము. 75 లక్షల పిల్లల ఆరోగ్యానికి సంబంధించినది. ఒక్క పొరబాటు జరిగినా, ఏ గ్రామంలో జరిగినా దాని ప్రభావం చాలా ఉంటుంది కాబట్టి ఈ ప్రాసెస్‌ను గాని, ట్రైనింగును గాని కలెక్టరుకు, వారి క్రింది వారికి అవగాహన కలగడానికి ఈ కార్యకమం తీసుకున్నాము.

మ . 12 . 20

జనవరి నుండి స్పష్టమైన అవగాహనతో పకడ్బందీగా అమలుచేయడం జరుగుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను . 20, 30 మంది ఉన్న స్కూల్స్‌ను వదిలిపెడతారా అని అడిగారు . అటువంటి స్కూల్సే చాలా ప్రధానం కాబట్టి ఒక్క ప్రైవేటు ఎయిడెడ్ స్కూల్స్ తప్ప ఎయిడెడ్, అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు ఇంప్లిమెంట్ చేస్తున్నాము . దీనికి కావలసిన రేషన్ సమకూర్చుకోడానికి గదులు కావాలంటే కష్టం . దీనికి మరల వాచ్‌మ్యాన్ అవసరం ఉంటుంది కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ విధంగా డీ సెంట్రలైజ్ చేస్తున్నాము . ఫెయిర్ ప్రైస్ షాపుల దగ్గర వారానికి ఒకసారి డబ్బులు గానీ, రేషన్ గానీ రిలీజ్ చేసే విధంగా చేస్తున్నామని తెలియజేస్తున్నాను . సాధ్యమయినంతవరకు మహిళలు వంట చేసేప్పుడు హైజీనిక్‌గా వుండి , ఇతర ఆరోగ్యపరమైన ఇబ్బందులు రాకుండా ఉండేందుకు గాను గ్యాస్ సిలెండర్లు ఎలాట్‌మెంట్ సెపరేట్‌గా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము .

టీచర్లు ఎడ్యుకేషన్ మీద కాన్సన్‌ట్రేషన్ చేయాలనే ఉద్దేశ్యంతో వంట కార్యక్రమం టీచర్లకు పెట్టడం లేదు . మానిటరింగ్‌కు టీ చర్ చాలా అవసరం, అటెండెన్స్ గానీ, స్కూలు పిల్లలు తెలిసిన టీచర్, అనుభవం ఉన్న టీచరు ఫుడ్ క్వాలిటీని చూడడానికి హెడ్‌మాస్టరును పెట్టాము తప్ప వారు ఎకడమిక్‌గా కాన్సన్‌ట్రేట్ చేయడం జరుగుతుంది . ప్రొటీన్ ఫుడ్ పెట్టేప్పుడు గ్రుడ్డు పెడితే బాగుంటుందని సూచించారు . గౌరవసభ్యులు చెప్పిన సూచన పరిశీలనలో ఉంది . కనీసం వారానికి ఒకసారి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము . అంతేకాకుండా మిడ్ డే మీల్స్ పక్క రాష్ట్రాలలో కూడా చూశాము . బెంగుళూరులో అక్కడ ఉన్న ఆర్గనైజేషన్స్ స్వచ్ఛందసంస్థల ద్వారా కొన్ని కంపెనీలను మొబిలైజ్ చేసుకుని ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు చక్కటి సర్వీసు చేస్తున్నారు . అటువంటి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రాలలో దేవాలయాలు తిరుపతి, శ్రీశైలం, విజయవాడ లలో ఉన్న దేవాలయాలు వారి పరిధిలోని కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకుని వారు కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమం తీసుంటే వారికి కూడా ఈ అవకాశం కలిగిస్తాము . కొంతమంది దీనిపై అప్రోచ్ అయ్యారు . ఎన్‌జివోలు, కంపెనీలు వారికి ఇష్టం ఉన్న జిల్లా, మండలం, గ్రామాలలో వారు కూడా పార్టిసిపేట్ చేసి సపోర్ట్ చేస్తున్నారు . ఈ విధంగా స్టేట్ లెవెల్లో అవసరం అయితే గ్రామస్థాయిలో మనం ఏర్పాటుచేసుకుని, దీనిని స్ట్రెంగ్థెన్ చేసి, కంటిన్యూ అయ్యేవిధంగా చర్యలు తీసుకుని, మీరు చెప్పిన సూచనలు పరిగణనలోకి తీసుకుని ఇంప్లిమెంట్ చేయడానికి అన్నిచర్యలు తీసుకుంటామని తమద్వారా తెలియజేస్తున్నాను .

CHAIRMAN: Now, we will go to the second subject posted under Rule 304 i.e., Filling up of Scheduled Castes, Scheduled Tribes backlog posts in different departments and implementation of rule of reservation in aided educational institutions in the state.

## 2. ఎస్.సి. మరియు ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ గురించి

డా జి చిన్నారెడ్డి ః అధ్యక్షా, సభ ఎంతవరకు జరుగుతుంది ? దీనికి సరిపోయే సమయం ఉందా లేదా ? ఈ 304 కు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి .

CHAIRMAN: We have another one hour five minutes time.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, ఇది సమాజంలోని అట్టడుగు వర్గాలవారికి సంబంధించిన అంశం . ఇందులో మేము ఇచ్చిన నోటీసు 304 లో రెండు ప్రధాన భాగాలు వున్నాయి . ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి ఒకటయితే, రెండవది ఇటీవలనే ఈ ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ అవసరం లేకుండా నియామకం చేసుకోవచ్చు అనే ఉత్తర్యులకు సంబంధించింది . దీనిపై మంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా తప్పుల తడకగా ఉంది . చాలా బాధ్యతారాహిత్యంగా ఉంది . చాలా పేలవంగా ఉంది . మంత్రిగారి సమాధానంలో 1999 లో 20,990 పోస్టులు ఉంటే అందులో ఎస్‌సి ఎస్‌టిలకు సంబంధించి 2779 పోస్టులు ఖాళీగా వున్నాయిని ఇచ్చారు . కానీ ఈ సంఖ్యను నేను విభేదిస్తున్నాను . ఈ సంఖ్య 20,990 కాదు . మంత్రిగారు కేవలం గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్నవి మాత్రమే పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపిస్తుంది . నేను అడుగుతున్నాను, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో ఉన్న ఉద్యోగాల గురించి ఇందులో ప్రస్తావించలేదు . యూనివర్సిటీలకు సంబంధించి, ఎయిడెడ్ స్కూల్స్‌కు సంబంధించి, ఆర్‌టిసి, ట్రాన్స్‌కో, ఎపి రెగ్యులేటరీ కమీషను, విద్యా వాలంటీర్లు అంతా లక్షలాది మంది ఉద్యోగులు ఉన్నప్పుడు వారిని పరిగణనలోకి తీసుకోలేదు . మీరు ప్రభుత్వం సొమ్ము జీతంగా ఇస్తున్నారు . వారిలో రిజర్వేషన్ ఉందా లేదా ? ఏమీ లేకుండా కేవలం 2000 పోస్టులు మాత్రమే ఖాళీగా వున్నాయని అనడం కేవలం ఆత్మహత్యా సదృశం . ఇటీవల 1998 లో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ సుభాస్‌చంద్ర హైకోర్టులో రిట్ పిటీషన్ వేసినప్పుడు 1999 ఫిబ్రవరిలో తీర్పు ఇచ్చారు . 99 ఏప్రిల్‌నాటికి ఈ భర్తీలు పూర్తిచేయాలని ఆనాడు జివో ఇచ్చారు గానీ ఇంతవరకు హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలుచేయకపోవడం చాలా శోచనీయమయిన విషయం . ప్రభుత్వశాఖలలో ఏమి జరుగుతున్నదో మాకు తెలుసు . ఎ పి రెగ్యులేటరీ కమీషన్ 1999 లో ఈ జడ్జిమెంట్ వచ్చిన తరువాత ఏర్పాటయిన కమీషన్ . ఏప్రిల్ 1వ తేదీ నాటికి క మీషన్ వారు చార్జీలు తప్పనిసరిగా పెంచుతారు . అంత నిక్కచ్చిగా ఉన్న సంస్థలో అన్ని వేల మంది ఉద్యోగులుగా ఉన్నప్పుడు అందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఉద్యోగులు ఎంతమంది వున్నారు ? ఆ వివరాలు మీదగ్గర వున్నాయా ? గవర్నమెంట్ కేవలం ఒక ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించి వారికి మిగిలిన ఉద్యోగులను నియమించే అధికారాలు ఇచ్చింది . వారిమీద అంత ప్రేమ ఎందుకు చూపించారో తెలియదు గానీ జెడిలు గానీ, డిడిలు గాని పెద్ద ఉద్యోగస్థులు బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు పనికిరారు . కనీసం కంప్యూటర్ ఆపరేటర్‌గా గానీ, క్లర్క్‌గా గానీ, స్టెనోగా గానీ, అటెండరుగా , సెక్యూరిటీలో కూడా రిజర్వేషన్‌కు సంబంధించిన ఉద్యోగులు లేని విషయం మీదృష్టికి వచ్చిందా ? రాదు . 40 వేల మంది విద్యా వాలంటీర్లను నియామకం చేస్తే ఎంతమందికి ఇచ్చారు రిజర్వేషన్ ?

**మ. 12.30**

ఇచ్చారాండీ మీరు ? కాలేజిలలో కాంట్రాక్ట్ పద్ధతిన లెక్చరర్ల నియామకాలను చేస్తున్నారే, గోల్డ్ మెడల్స్ వున్న వీకర్ సెక్షన్స్ వారిని ప్రక్కన పెట్టేస్తున్నారే, ఇది న్యాయమా ? వేల సంఖ్యలో వున్న వారికి కనీస రిజర్వేషన్లను ఇవ్వకపోవడం అనేది తప్పు కదా.

ఇంతకు ముందే నేను చెప్పినట్లు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లలో కాని, యూనివర్సిటీలలో కాని, రిజర్వేషన్లను పాటించలేదు. ఇటీవలనే జస్టిస్ పున్నయ్య గారు 42 అంశాలతో కూడిన రికమండేషన్స్‌ను చేసారు. అందులో మీరు ఏమైనా అమలు పరిచారా ? అమలు పరచడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా ? దానికి అంత హంగామా చేసారే, నిజంగా ఎంతో జరిగిపోతోందని ఒక భ్రమను కల్పించారు కాని అందులో ఏ ఒక్కటీ కూడా నిజాయితీగా ఇంప్లిమెంట్ చేయడానికి ముందుకు రావడం లేదు. ఇది తప్పు కాదా, ఒకసారి ఆలోచన చేసుకోమని మీద్వారా కోరుతున్నాను.

ఒక ప్రక్క ఇది ఇట్లా వుంటె, Sir, I want to know whether the Minister has read the Second Report of Committee on the Welfare of Scheduled Castes of 11th Legislative Assembly. వీరు ఇచ్చిన రిపోర్ట్‌ను మంత్రిగారు ఎప్పుడైనా చూసారా ? సమ్మరీ ఆఫ్ రికమండేషన్స్ 1, 2 మాత్రమే నేను చదువుతాను. మన శాసన సభలో వుండే శాసన సభ్యుల సంఘంలో వున్న వారు అబ్‌జర్వ్ చేసినది. Sir, I will read an extract from it. " The Committee places on record its displeasure over the inaction on the part of the Government Departments for not taking-up immediate steps on the recommendations contained in its first report, though the copies were forwarded to all the concerned and also not communicating the action taken on the recommendations." వీరి మొదటి రిపోర్ట్‌కే దిక్కు లేదు. అయినా కూడా వీరు సహనంతో రెండవ రిపోర్ట్‌ను తయారు చేసారు. వీరు ఇంకా క్లియర్‌గా చెప్పారు. కమిటీ ఛైర్మన్ అంటే ఎవరో కాదు, మీ పార్టీలో వుండే శాసన సభ్యులే. ఇంత తీవ్రంగా వారు మిమ్మల్ని మందలిస్తే, ప్రభుత్వాన్ని తప్పు పడితే, ఏమి చర్యలు తీసుకుంటున్నారో దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

" The Committee observed that the Rule of Reservation in the colleges and other institutions is not being implemented properly." ఇంత తీవ్రంగా వుంటే మీకు కనపడలేదా, కనీసం చీమ కుట్టినట్లయినా వుందా మీకు? "In the appointment of lecturers on contract basis, the Rule of Reservation is not being followed, particularly, with high marks secured persons with gold medals from SCs are available" ఎంత దారుణమైన పరిస్థితి అధ్యక్షా, ఇది. ఒక విధంగా అన్ని ఖాళీలు, అన్ని ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయడంలో ఏ మాత్రం వీరికి ఆశక్తి లేదు. ఒక ప్రక్క ఈ విధంగా వుంటే, ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ ఇవ్వాలని మన రాజ్యాంగంలో ఆర్టికల్ 16(4)(ఎ) ను, 77వ రాజ్యాంగ సవరణ ద్వారా 1995లో అమెండ్ చేయడం జరిగింది. అందులో ఎస్.సి., ఎస్.టి. లకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్‌ను పాటించాలని సిఫార్సు చేస్తే, ఆ రోజు పార్లమెంట్‌లో మీ పార్టీకి సంబంధించిన తెలుగుదేశం ఎం.పి.లు దానికి అనుకూలంగా ఓటు వేసారు. ఈనాటికి 5 సంవత్సరాలైంది. ఈ విధమైన ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్‌ను దేశంలో వున్న 15 రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేసారు. ఇక్కడ మాత్రం మీరు చేయడం లేదు. ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాను. దళిత సంఘాలు, ఉద్యోగ సంఘాలు ........

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ : స్పీకర్ సర్, క్వశ్చన్‌లో రెండు భాగాలున్నాయి. ఒకటి, బాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయడం, రెండోది ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించడం గురించి. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చాలా వైడ్ డిపార్ట్‌మెంట్. అది చాలా యాస్పెక్ట్స్‌ను కవర్ చేస్తుంది. అన్నీ ఇక్కడ డిస్కస్ చేయాలంటే సాధ్యం కాదు. I request the Member to confine to these two subjects only.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : నేను కన్‌ఫైన్ కావడం లేదని మీరు అనుకుంటే వెరీ సారీ సార్. నేను మాట్లాడేది మీకు ఇష్టంగా లేదా ? మీరు ఆ శాఖను నిర్వహిస్తున్నారే, మీరు ఆ పార్టీకి డెప్యూటీ లీడర్‌గా కూడా వున్నారే, మీరు ఈ విధంగా మాట్లాడితే ఎటువంటి సంకేతాలను ప్రజలకు పంపిస్తారు ? తప్పు కదండీ. మిగతా రాష్ట్రాలలో దళితులకు ప్రమోషన్స్ బాగా వస్తూ, ఇక్కడ వున్న దళితులకు రాకుండా వుంటే మీరు అంత సునాయాసంగా తీసివేయడం మంచిది కాదు. 15 రాష్ట్రాలలో ఇంప్లిమెంట్ చేసారు, మీరు ఇప్పుడు కూడా ఇంప్లిమెంట్ చేయకపోవడమనేది చాలా తప్పు. మీరు అది ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారో ఈ సభకు చెప్పవలసిన అవసరం వుంది.

ఈ శాసనసభలో తెలుగుదేశం, బి.జె..పి., కమ్యూనిస్ట్, కాంగ్రెస్ శాసన సభ్యులు వున్నారు. ఇందులో దళితులకు సంబంధించి 35 మంది శాసన సభ్యులు సంతకాలు పెట్టి ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలని రిప్రజంటేషన్‌ను ముఖ్యమంత్రి గారికి ఇచ్చారు. ఇంతవరకూ మీరు దీని మీద సైలెంట్‌గా ఎందుకున్నారో నాకు అర్థం కావడం లేదు. దయచేసి మీరు దీనిపై తీసుకోబోయే చర్యల గురించి చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఇది మొదటి అంశం. మాట్లాడుతూ పోతే చాలా వున్నాయి. కాని ఇప్పటికే కొంచం ఆ దళసరి చర్మానికి ..... Sir, I am referring to the Government. ఇప్పటికైనా వున్న తీవ్రతనుబట్టి కొంత చలనం కలుగుతుందని అంతటితో ఒదిలేస్తున్నాను. ఇక రెండోది, మంత్రిగారు తన రిప్లయ్‌లో చెప్పారు. ఎయిడెడ్ విద్యాసంస్థలలో రిజర్వేషన్స్ నియమావళి అమలు గురించి అందులో చాలా క్లియర్‌గా చెప్పారు. 1-1-1994 నాడు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక జి.ఒ.ను తీసుకువచ్చింది. ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఖచ్చితంగా కమ్యూనల్ రొటేషన్ పద్ధతిన, అంటే రోస్టర్ పద్ధతిన వారికి ఉద్యోగాలలో నియామకాలు కల్పించాలని ఆ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

మహానుభావులు వీరు మొన్నటి రోజున ఒక జి.ఒ.ను తీసుకొచ్చారు. ఆ జి.ఒ. ఎం.ఎస్.నెం.75లో 5000 మంది గొంతులు కోసారు. ఈ రాష్ట్రంలో వున్న ఎయిడెడ్ స్కూల్స్‌లో మీరు 10,000 మంది వరకు ఉద్యోగాలలో నియామకాలు చేయవచ్చు. ఎయిడెడ్ స్కూల్స్ అంటే టీచర్లకు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుంది. వీరు ఎంత తెలివిగా ఇచ్చారంటే, ఎక్కడా కూడా రిజర్వేషన్ లేదు అనే భావము లేకుండానే తడిగుడ్డతో గొంతు కోసారు. " School Education, recruitment of vacant aided teachers, non-teaching posts and admission to grant-in-aid, permission accorded, orders issued. ఇందులో ఎక్కడా కూడా రిజర్వేషన్ లేదని చెప్పలేదు. కాని ఒకసారి చూడండి,

While filling up the posts under grant-in-aid, emoluments and pay scales shall be in accordance with the Government pattern, i.e., as per the orders issued in the reference -7, option and grant-in-aid institutions shall follow the establishment, recruitment procedure, as prescribed under Rule-12 (except sub-rule-6 of Andhra Pradesh Educational Institutions).

**మ.12.40**

ఇక్కడ ఒక పెద్దది ఉంది. What does the Sub-rule 6 speaks, nothing but providing Rule of Reservation. ఎంత అన్యాయం. ''అశ్వద్ధామ హతః కుంజరహ'' అన్నట్లు ఉంది. పది వేల పోస్టులు ఇచ్చారు. కానీ, రూలాఫ్ రిజర్వేషన్ అవసరం లేదన్నారు. ఇంతటి అన్యాయమైన జ.ఓ. తీసుకు వచ్చారు. బలహీన వర్గాల వారిపై మీకు ఉన్న అభిప్రాయం ఏమిటి? ఎస్.సి. ఎస్.టి. బి.సి. లు ఉద్యోగాలకు అనర్హులా? ఇటువంటి జి.ఓ.తీసుకురావడంలో కల ఆంతర్యమేమిటని అడుగుతున్నాను. హైకోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి ఈ విధంగా జీ.ఓ. జారీ చేశామన్నారు. నేను ఒకటి, రెండు పేజీల చాలా జీ.ఓ.లను చూశాను. కానీ, ఈ జి.ఓ. నాలుగు పేజీలతో ఎలాబరేట్‌గా ఇచ్చారు. ముఖ్యమైన విషయాలు సభ దృష్టికి తెస్తాను. 5గురు జడ్జీలతో కూడకున్న ధర్మాసనం 1987వ సంవత్సరంలో ఒక జడ్జిమెంట్ ఇచ్చింది. In respect of private colleges, registration under Societies Act and receiving substantial financial aid from the Government, the judgement held that it falls within the word of authorities under Article-12 of the Constitution.

అదే విధంగా సుప్రీమ్ కోర్టు in 1993 K.P. Unnikrishnan vs State of Andhra Pradesh, in para No.162 stated " that the aided institutions have to abide by the rules and regulations as may be framed by the Government under recognised affluent authorities in the matter of recruitment of teachers and staff." అందులో పేరా 162లో చాలా క్లియర్‌గా చెప్పారు. ఇంత క్లియర్‌గా సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పుడు, హైకోర్టులో 5గురు

జడ్జీల తీర్పు చెప్పినప్పుడు, ఇద్దరు జడ్జీలు ఇచ్చిన తీర్పుకే మీరు ఎందుకు ఈ జి.ఓ. ఇవ్వాల్సి విచ్చింది. సంవత్సరం క్రితం ఇద్దరు జడ్జీలు తీర్పు ఇచ్చారు. నిజంగా మీకు ప్రేమ ఉంటే, నిజంగా అన్యాయం జరిగిందని ఉంటే మీరు అప్పీల్‌కి ఎందుకు వెళ్లలేదు. ఒక సంవత్సరమైన మీరు ఎస్.ఎల్.పి. ఎందుకు వేయలేదు. మీ అడ్వకేట్ జనరల్ ఏమిచేస్తున్నారు. నిద్రపోతున్నారా? హై కోర్టులో ఇద్దరు జడ్జీల ముందుకి ఈ విషయం వచ్చినప్పుడు, ఈ విధంగా సుప్రీమ్ కోర్టు ఒకడిసిషన్ చెప్పిందని, అడ్వకేట్ జనరల్ ఎందుకు ప్రస్తావించలేకపోయారు. లేకపోతే మీరేమైనా ఇన్‌స్ట్రక్షన్స్ వారికిచ్చారా అని అడుగుతున్నాను. ఆ విధంగా విచారించవద్దని, ఈ విషయాలు దృష్టికి తీసుకువెళ్ల వద్దని, ఏదో విధంగా ఈ రిజర్వేషన్ లేకుండా కోర్టు నుండి ఒక ఆర్డర్ ఈ ప్రయివేటు విద్యా సంస్థలకు, యాజమాన్యాలకు మీరు అనుకూలంగా రావడానికి కొమ్ము కాశారా? ఎయిడెడ్ విద్యా సంస్థల్లో ఒక్కో చోట లక్ష, రెండు లక్షలు, మూడు లక్షల రూపాయలను ఖర్చు చేసి ఉద్యోగాలను ధనవంతులు కొనుక్కొంటున్నారు. అటువంటి వారికి మీరు కొమ్ముకాస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ జి.ఓ. విద్యా శాఖ మంత్రి గారు ఇచ్చారు. కానీ, it relates to Scheduled Castes, Scheduled Tribes and Backward Classes. ఎస్.సి. ఎస్.టి మరియు బి.సి. శాఖలకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. మీకు ఈ ఫైల్ కనీసం కనిపించిందా నాయనా ? మీకు ఇది సర్క్యులేట్ చేశారా తండ్రి. మీరు ఆ శాఖలను నిర్వహిస్తున్నారా? ఎందుకయ్యా మీకు మంత్రి పదవులు ? ఇంత ప్రధానమైన అంశం మీద మీకు అవగాహన, ఆలోచన ఉందా? ఇది పెద్ద స్కాండల్ అనాలా. ముఖ్యమంత్రి కి తెలియకుండా ఈ జి.ఓ. బయటకు రాలేదు.

CHAIRMAN : No, No.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- మీకు బాధైతే, మీకు ఇబ్బందైతే నేను దాని గురించి మాట్లాడను. ఒక విషయం.... ఈ రోజు మా ఊళ్లో ఉన్న ట్రాన్స్‌ఫారం నుండి ఎంత విద్యుత్ వినియోగం జరిగిందో ముఖ్యమంత్రి గారి ల్యాప్‌టాప్ లో తెలిసిపోతోంది. ఈ హైటెక్ ప్రభుత్వంలో ఇంత పెద్ద జి.ఓ. పది వేల మంది ఉద్యోగాలు, 5వేల రిజర్వేషన్స్ తలకాయలు ఎగిరిపోయే విషయం తెలియదా? దేవేందర్‌గౌడ్ గారు, పుష్పరాజ్‌గారు మరియు కడియం శ్రీహరి గారలైనా కనీసం క్యాబినెట్‌లో నోరు విప్పారు. వీరిని అప్రీషియేట్ చేయాలి. అంతా జరిగిన తరువాతైనా మీరు అడ్డుకొన్నారు. ఈ రోజు దీన్ని ఆపు చేయమని అన్నారు. ఈ ఆపు చేయడం కుడా ఎందుకు. అనేక సంఘాలు దీని విషయమై కోర్టుకి వెళ్లాయి. కోర్టు ఖచ్చితంగా స్టే ఇస్తుంది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- స్టే ఆల్‌రెడి వచ్చింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- స్టే కూడా వచ్చిందిట. ఆ స్టే వస్తుందని తెలుసుకొని ముఖ్యమంత్రి గారు తన నటనా చాతుర్యం చూపించారో ఏమో అర్థం కావడం లేదు గానీ, మంత్రి గార్ని, విద్యా శాఖ కార్యదర్శిని తిట్టారు. వారికి తెలియకుండానే జి.ఓ. వచ్చిందా? దయచేసి ఆ ఫైల్ మీరు ఇక్కడ పెట్టించండి. ముఖ్యమంత్రి గార్కి తెలియకుండా ఈ ఫైలు క్లియరయ్యిందని మీరు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ముగ్గురు శాఖలకు సంబంధం లేకుండా, కేవలం మండవ వెంకటేశ్వరరావు గారు ఒక్కరే చేయలేరు. మేము కూడా మంత్రులుగా చేశాము. విద్యాశాఖ మంత్రికి అంత పాపం చేసే శక్తి లేదు.

ఛైర్మన్ :- మీరు క్లోజ్ చేయండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ఆ ఫైలుని ఇక్కడ పెట్టమనండి. సంబంధిత విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఏదేమైనా ఇది జరిగింది. తానే తప్పు చేసి ' మొగుణ్ణి కొట్టి మొగసాలికెక్కినట్లు' తానే అన్ని చేసి వారిపైన విరుచుకు పడడం సరైంది కాదు. దయచేసి ఆ ఫైలుని ఇక్కడ పెట్టమనండి. ఈ విషయంలో మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకొంటారా? సెక్రెటరీ గారు రెస్పాన్సిబిలిటీ తీసుకొంటారా, లేక సంక్షేమ శాఖ మంత్రులు తీసుకొంటారా? హై కోర్టులో అడ్వకేట్ జనరల్‌గారు ఎందుకు చర్యలు తీసుకోలేదు...........

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది ప్రధానమైన సమస్య. ప్రభుత్వం కూడా ఆ విధంగానే డీల్ చేయాలనే ఉద్దేశ్యంతో కోర్టులో చెప్పినప్పుటికి, హై కోర్టులో గౌరవ సభ్యులు చెప్పినట్లు బెంచ్ రీసెంట్‌గా జి.ఓ.ఎమ్.ఎస్. నెం.1లో పర్టిక్యులర్ క్లాజ్‌ని స్ట్రక్‌డౌన్ చేసిన సందర్భంలో, అదే హై కోర్టులో టీచర్స్ ఆరు సంవత్సరాల నుండి రావడం లేదని, ఇండివిడ్యువల్‌గా ఉన్న రిక్రూట్‌మెంట్ లో ప్రతి ఆర్డరులో కూడా మీరు చేయండి, గవర్నమెంట్‌కి ఒక పాలసీ లేదా, గవర్నమెంట్ ఎందుకు, కమీషనర్ ఎందుకు ఇవ్వడం లేదని స్ట్రక్చర్స్ పాస్ చేసిన సందర్భంలో ప్రతి ఆల్‌టర్‌నేట్ డే ఈ ఎయిడెడ్ పాఠశాలల టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో ఆర్డర్స్ వస్తున్న సందర్భంలో, ఫైల్ ప్రాసెస్ చేసిన సందర్భంలో, మేము జి.ఓ.ని కోట్ చేసుకొంటే స్ట్రక్‌డౌన్ చేసింది. కాబట్టి మేము తీసివేయడం జరిగిందే తప్ప, రిజర్వేషన్ తీసివేయాలని కాదు. దీనిని ఇప్పటికే సుప్రీమ్ కోర్టు లో అప్పీల్ చేయడం జరిగింది. సుప్రీమ్ కోర్టులో ఉందే తప్ప ప్రభుత్వం ప్రక్కన పెట్టిందని, కావాలనే తీసేసిందని గౌరవ సభ్యులు చెప్పింది సబబు కాదని తెలియజేస్తున్నాను. అది ముఖ్యమంత్రి గార్ని ఇన్వాల్వ్ చేయడం కాదు. ఒకవేళ అది జరిగిన సందర్భంలో ఏమైనా ఉన్నా అది మాత్రం రూటెడ్ అయింది.

మ.12.50

CHAIRMAN:(Addressing Sri N. Raghuveera Reddy) You have taken too much of time. Please conclude your speech.

SRI N. RAGHUVEERA REDDY: The privileges and facilities provided for weaker sections are slowly being taken away directly or indirectly by this Government. ఇవి నేను చెప్పిన మాటలు కావు. జస్టిస్ ఎమ్.ఎన్. రావు, జస్టిస్ స్వామి చెప్పిన మాటలు. No doubt, the reservations were provided in public employment as a Constitutional right and even that also being taken out since practically there is no recruitment either in the Government of the State or in the public sector undertakings due to the policy of downsizing the Government or due to the liberalization, privatization or globalization. The educated youth belonging to these weaker sections are day by day becoming frustrated as they do not have any other employment opportunities in the country, much less in the so called private sector and also the privatised sector. ఇవి నేను చెప్పిన మాటలు కావు. జస్టిస్ ఎమ్.ఎన్. రావు, స్వామి చెప్పినవి. While inaugurating the Institute of Social Justice on 20-02-1999 in the Jubilee Hall, the Hon'ble Chief Minister made a promise publicly that he would implement the rule of reservation even in private employment also. ఇదంతా ఏమైంది? Having done the great injustice in the appointment of Law Officers your eyes turned to the employment in the aided educational institutions. అని చెప్పి ఇక్కడ కూడా ఉన్నటువంటి రిజర్వేషన్స్‌ను తీసి వేస్తున్నట్లు చాలా బాధ పడ్డారు. The greater fraud further committed by this government was that they gave an impression that the Government was forced to issue the said G.O.Ms.No.75. The impression that you are giving -- మంత్రి గారూ వినండి . ఇది నేను చెప్పింది కాదు. జస్టిస్ ఎమ్.ఎన్.రావు చెప్పింది. నేను ఒక్కటే అడుగుతున్నాను. ప్రభుత్వాన్ని నేను కోరేది ఒకటే. -- as the Supreme Court declined to pass orders staying the operation of the orders of the Andhra Pradesh High Court despite filing of SLP and stay petition against the orders of the High Court. This turned out to be utterly false. ఇది ఈ ప్రభుత్వం మాటలే. వీటిని మీరు తెచ్చారా లేదా? ఇంత తప్పు చేస్తున్నారు. మీరు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు, మహిళలకు చాలా ద్రోహం చేస్తున్నారు. మీరు ఒకటి గుర్తు పెట్టుకోండి. మీపార్టీలో 39 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఎమ్ఎల్ఏలు ఉన్నారు. ఈ రాష్ట్రంలో మిమ్ములను మీ పార్టీ వారిని రాష్ట్ర ప్రజలు ఎందుకు గెలిపించారంటే మీరు ఇక్కడ ఎమ్ఎల్ఏలుగా ఉన్నట్లైతే ప్రభుత్వంలో మీరు ఏ విధమైన తప్పులు చేస్తారో అందువల్ల వాళ్లకు మిమ్మల్ని కాపలాదారులుగా మాత్రమే గెలిపించారు. వాళ్ల సంక్షేమాన్ని , వారి రాజ్యాంగ

బద్ధంగా వచ్చిన హక్కులను హరించకండి. మేము వాచ్ డాగ్‌లా మీ వెంట పడతాము. ఏ విధంగా మీరు చేసినా కూడా క్షమించే సమస్యే లేదు. మీరు వీకర్ సెక్షన్స్ వారిని అన్యాయం చేయాలని చూస్తే మాత్రం ...

CHAIRMAN: How long will you continue your speech? You have taken more than half an hour. మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. ఇంత సమయం తీసుకుంటే ఎలాగండీ?

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి :- అధ్యక్షా, ఒక నిముషంలో కంప్లీట్ చేస్తాను. ప్రభుత్వం తప్పులు చేస్తున్నది. వేలాది మంది నిరుద్యోగులుగా ఉన్నారు. వాళ్లను వచ్చి ఈ రోజు ప్రతి ఒక్కరూ జన జీవన స్రవంతిలోకి రండని అంటున్నారు. మరి వీళ్లంతా జన జీవన స్రవంతిలో వున్నారు, వీళ్లను ఎక్కడికి పంపాలనుకుంటున్నారు? మేము వీటన్నింటికీ మిమ్మల్ని డీటేల్డ్‌గా సమాధానం చెప్పమంటున్నాను. వారికి అన్యాయం చేయడానికి మీరు సాహసం చేయవద్దని చెబుతున్నాను. అలా చేస్తే మీరు మసి ఐపోతారు. తప్పులు చేయడానికి పోతే మసైపోతారు జాగ్రత్త అని నేను ముందుగానే వార్నింగ్ ఇస్తున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్షా, ఈ నాడు సమాజంలో ఎవరైతే దళిత వర్గాల వారు ఉన్నారో , అదే విధంగా గిరిజన, వెనుకబడిన ప్రజలు ఉన్నారో వాళ్లందరూ కూడా ఈ రోజు వారు అన్ని చోట్లా, అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారందరికీ ఈ ప్రభుత్వం, ఈ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మనవి జేస్తున్నాను. వాళ్లను విద్యాపరంగా పైకి తీసుకురావడమే కాకుండా ఆర్థికంగా వారికి సహాయం చేస్తూ, ఈ రోజు వారికి సామాజిక న్యాయం చేయాలన్నదే ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలియజేస్తున్నాను. సభ్యులు ఇచ్చినటువంటి 304 రాష్ట్రంలో ఉన్న బ్యాక్‌లాగ్ వెకెన్సీలను కూడా ఫిలప్ చేయడం మొట్టమొదటి గా ప్రస్తావించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ నాడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని సోషల్‌వెల్ఫేర్ కమీషనరేట్‌లో అనేకమైన స్పెషల్ టీమ్స్‌ను కాన్స్టిట్యూట్ చేసి ఒక డ్రైవ్ గా తీసుకుని ఈ నాడు 20,990 ఖాళీలు ఉంటే వాటిని అన్నింటినీ భర్తీ చేయడం జరిగింది. కేవలం 2,779 మాత్రమే మిగిలి ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 28 డిపార్ట్‌మెంట్స్‌ను మేము ఎంపిక చేసి వాటిలో ఉన్న ఖాళీలను గుర్తించి మా ఆఫీసర్లతో కో ఆర్డినేట్ చేసుకుని చేసి డ్రైవ్ చేయడంతో సోషల్ వెల్ఫేర్ కమీషనరేట్ లో ఈ టీమ్స్ అన్నీ కానిస్టిట్యూట్ చేసి హెచ్‌డిఓతో మేము కో ఆర్డినేట్ చేసి ఎఫర్ట్ పెట్టడం వల్ల క్లోజ్‌గా మానిటర్ చేయడం వల్ల ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ బ్యాక్ లాగ్ వెకెన్సీస్‌ను అన్నింటిని ఫిలప్ చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.
మ.1.00

ఈ నాడు 20,990 బ్యాక్‌లాగ్ పోస్టులలో 18,211 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయగలిగాము అంటే ప్రభుత్వ కృషిని అందరు అభినందించవలసిన అవసరం ఉందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి అనేకమైనటువంటి నిబంధనలను రిల్యాక్సు చేయడం జరిగింది. పేదవర్గాల పిల్లలకు వ్రాత పరీక్షకు మినహాయింపు ఇవ్వడం, ఇంటర్వ్యూకి హాజరైయ్యే విషయంలో మినహాయింపు ఇవ్వడం జరిగింది. కొన్ని సందర్భాలలో అయితే ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ సడలించి ఈ నాడు రిక్రూట్‌మెంటుకు పోవడం వల్లే అది సాధ్యమైనది అని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ నాడు తుది గడువుగా డిసెంబరు 31, 2002 అన్ని బ్యాక్‌లాగ్ వేకెన్సీలు భర్తీచేసే విధంగా అన్ని శాఖలకు ఈ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.ఈ శాసన సభకి హామీ ఇస్తున్నాను డిసెంబరు, 31 నాటికి మిగిలిన 2,779 బ్యాక్‌లాగ్ వేకెన్సీలు అన్నీ భర్తీ చేయడం జరుగుతుందని చెప్పి ఈ సందర్భంగా చెబుతున్నాను. వాళ్లు ఏ అంశాన్ని తీసుకున్నా కాని రాజకీయం చేయడం అలవాటు. ఈ నాడు ఈ అంశంపై మాట్లాడినప్పుడైనా కాని కన్‌స్ట్రక్టివ్‌గా వాళ్లు సూచనలు ఇస్తారని చెప్పి నేను ఆశించాను. ఈ నాడు పబ్లిక్ అండర్‌టేకింగ్స్, యూనివర్సిటీస్‌లో, ఎయిడెడ్ ఇన్‌స్టూ్యషన్సు, విద్యావాలంటరీస్, ట్రాన్సుకో, ఎపిఎస్ఆర్‌టిసి ఈ సంస్థలు అన్నిటిలోకూడా నియామకాలు చేసేటప్పుడు రూల్ ఆఫ్ రిజర్వేషన్

ఖచ్చితంగా పాటించడం జరుగుతోంది. కాంట్రాక్టు బేసెస్ మీద జరిగే రిక్రూట్‌మెంటలో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు అయ్యేవిధంగా నిబంధనలు ఉన్నాయి. మా నాయకుడు కాని, తెలుగుదేశం ప్రభుత్వానికి కాని, మాకు కాని, న్యాయ వ్యవస్థ ఎడల అపారమైనటువంటి గౌరవం వుందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడేటప్పుడు అనేక సందర్భాలలో న్యాయ వ్యవస్థను కించపర్చే విధంగా మామూలుగా జడ్జిమెంటు వస్తుంది, వీళ్లకు ముందే తెలుసు. క్యాబినెట్‌లో ఇట్లాంటి డిసిషన్ తీసుకున్నారు. సుప్రీం కోర్టులో ఒక్క రోజులో స్టే తెచ్చుకొనే కెపాసిటీ వీళ్లకి వుంది. ఇవి అన్ని కూడా న్యాయ వ్యవస్థను కించపర్చే విధంగా మాట్లాడడం మంచిది కాదు, నేను గౌరవ సభ్యులకు సూచన చేస్తున్నాను. ఎందుకంటే వాళ్లకి ప్రజాస్వామ్యంపట్ల , ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల , ప్రజాస్వామ్య ప్రక్రియపట్ల , న్యాయ వ్యవస్థపట్ల గౌరవం లేని పంథాలో వాళ్లు మాట్లాడతావున్నారు. అది వాళ్ల విజ్ఞతకే నేను వదిలివేస్తున్నాను.

ఈ కేసులో హైకోర్టు తీర్పు ఇవ్వడం మనందరికి తెలుసు. ఆ తీర్పును అనుసరించి రిటిపిటీషన్ నెం .9976/ 96 బి. తిరుమలదేవి వర్సస్ గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, జస్టిస్ ఎస్.వి. మారితిగారి జడ్జిమెంటు. సబ్ రూల్ 6 ఆఫ్ రూల్ 12 జిఓఎంఎస్‌నెం 1లో నుంచి డిలేట్ చేసి ఇవ్వమని చెప్పి, దాని మీద రాష్ట్ర ప్రభుత్వం రిట్ అపీల్ కి వెళ్లిందని మనవిచేస్తున్నాను. డివిజన్ బెంచ్ కన్‌సిస్టింగ్ ఆఫ్ చీఫ్ జస్టిస్ అపీల్‌ను డిస్‌మిస్‌చేశారు అని నేను మనవిచేస్తున్నాను. ఆ స్టేజిలో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులోఎస్ఎల్‌పి ఫైల్ చేయడం జరిగింది. జి.ఒ.ఎం .ఎస్. నెం .75ని విద్యాశాఖ వాళ్లు చేసిన నేపధ్యంలో కోర్టుయొక్క డైరక్షన్ దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై 7వ తారీఖున ఈ జి.ఒ. ఎం .ఎస్ .నెం .75ని అబెయన్సులో పెట్టమని ఒక నిర్ణయం తీసుకొని దానికి అనుగుణంగా జి.ఒ.ఎం .ఎస్. నెం .91ని ఇష్యూ చేయడం జరిగింది. దాని ప్రకార ం జి.నెం .75 అమలులో లేదు అని చెప్పి సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. క్యాబినెట్ మీటింగ్‌లో 7వ తారీఖన నిర్ణయం తీసుకున్నది. ఇన్‌స్ట్యూట్ ఆఫ్ సోషల్ జస్టిస్ వారు కూడా జి.ఒ.ఎం .ఎస్. నెం . 75ను సస్పెండు చేయాలని పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ వేసిన నేపధ్యంలో 8వ తారీఖున ఒక జడ్జిమెంటు ఇచ్చారు. తరువాత జి.ఒ.ఎం .ఎస్ .నెం .75 అనేది అమలులో లేదని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. జరిగినటువంటి విషయాన్ని సభ ముందు పెడుతున్నాను. పేద ప్రజలకు సహాయం చేయడంలో ఈ దేశంలో అందరికంటే మేమే ముందున్నామని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయంలో గౌరవ సభ్యులు కూడా రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. Providing of reservations in promotions is under the active consideration of the Government. సాంఘిక సంక్షేమ శాఖకి వార్షికంగా 642 కోట్ల రూపాయలు, ఎస్.టి. వెల్ఫేర్‌కి 412 కోట్ల రూపాయలు, బిసి వెల్ఫేర్‌కి 256 కోట్ల రూపాయలు మొత్తం 1310 కోట్ల రూపాయలు సమాజంలో అట్టడుగువర్గ ప్రజలకు ఖర్చు చేస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పేదవారి హక్కులను పరిరక్షించే దాంట్లో మేము ఎవ్వరికి కూడా తీసుపోము. అందరి కంటే కూడా మేము ముందు వుంటామని చెప్పి ఈసభ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు(గూడూరు):అధ్యక్షా, నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి ఈ రాజ్యాంగం పుణ్యామా అని ఈ రిజర్వేషన్ అనేది విద్య, వైజ్ఞానిక, రాజకీయ రంగాలకు రావడం జరిగింది. ఆయన ఒక స్పూర్తితో ఈ రాజ్యాంగంలో ప్రత్యేకంగా నిమ్నజాతులకు దళితులకు రిజర్వేషన్ విధానం కల్పించి తద్వారా దళితులు అందరు అభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నారు. అంబేద్కర్ పుణ్యామా అని చట్ట సభల్లో ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ రావాడం అనేది వాస్తవం . కనీసం అబేద్కర్‌గారిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా వుందనిచెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత సంక్షేమ భవనాలు, అంబేద్కర్ బిల్డింగ్స్, తద్వారా అన్ని విధాలుగా మొట్టమొదటిసారిగా గుర్తింపు తెచ్చి దళితులకు ఇచ్చినటువంటి వ్యక్తి ప్రయోజనాలు అన్ని ఈ సందర్భంగా మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మ.1.10

మా మిత్రులు ఎప్పుడు చూసినా ఏదైనా సమస్య వస్తే దానిని ఇష్యూ చేయాలనే ఉద్దేశ్యంతోనే చూస్తున్నారుగాని చిత్తశుద్ధితో దళితులకు ఈ కార్యక్రమ ప్రయోజనం అందచేయాలనే ఉద్దేశ్యంతో చర్చించటంలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా రిజర్వేషన్స్ అమలులో ఉన్నాయి. ఆనాడు వారు జరిపిన ఉద్యోగుల నియామకాలను కూడా ఒక్కసారి పరిగణనలోకి తీసుకోవాలి. దీనిని ఇన్ డీటైల్డ్‌గా మాట్లాడాలి, ఇన్ డెప్త్‌గా మాట్లాడాలి. అధ్యక్షా, ఈనాడు ఎయిడెడ్ పాఠశాలలో రిజర్వేషన్‌గురించి మాట్లాడటంలేదనే సమస్య మన ముందు ఉన్నది. ఆ సమస్య పరిష్కారం కావాలంటే ఎయిడెడ్ పాఠశాలలో కూడా రిజర్వేషన్స్ అమలుచేయాలి. న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా దళితులకు సంబంధించిన ప్రయోజనాలను కాపాడాలి. ఇందుకొరకు మనందరం కలిసి ఒక మంచి సలహా ఇవ్వాలి. దీనికి సంబంధించిన స్పెషల్ లీవ్ పిటిషన్ సుప్రీంకోర్ట్‌లో పెండింగ్‌లో ఉంది. ఏవిధంగా దానిని సక్సెస్ చేయాలనే విషయంలో ఇన్ఫర్మేషన్ గేదర్ చేయాలి. ఆవిధంగా కాకుండా, దీనిని ఒక పొలిటికల్ ఇష్యూగా కాకుండా దళితులకు సంబంధించిన ఇష్యూగా చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఇప్పటికే చాలా జాప్యం అయినది కాబట్టి దీనిని వీలైనంత తొందరగా పరిష్కరించాలని మంత్రిగారిని కూడా కోరుతున్నాను. 1980, 1990 సంవత్సరాలనుండి బ్యాక్‌లాగ్‌గా ఉన్న వేకెన్సీస్‌ను భర్తీచేసినందుకు ఈ సందర్భంగా నేను ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో ఉన్నారు, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. ఎస్.సి.లపట్ల ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది కాబట్టి ఏవిధంగానైనా ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలల్లో రిజర్వేషన్ అమలుచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దానికి సంబంధించిన పని జరుగుతోన్నది. When matter is pending in the court, we are not supposed to discuss the same in the House. It is sub-judice. Especially when the Special Leave Petition is pending in the Supreme Court, we cannot discuss at all. ఈ దిశలో ఆలోచించాలి. ఈ విషయంపై ఇప్పటికే చాలాకాలం డిలే అయినది. దీనిపై ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా దళితులకు మేలుకలిగే విధంగా సుప్రీంకోర్టులో ఫైట్ చేసి ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలల్లో రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాను. ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే ఉద్యోగులందరికీ నేడు జీతభత్యాలు ఇస్తున్నాము. ఎప్పుడు ప్రభుత్వం ఇందుకు కంట్రిబ్యూట్ చేస్తోందో రాజ్యాంగపరంగా సంక్రమించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అక్కడ కూడా పాటించవలసిన బాధ్యత వారందరిపై ఉన్నది. మినిస్టర్‌గారు వారందరితో డిస్కస్‌చేసి ఇన్‌ఫార్మల్‌గానైనా దీనిని ఇప్పుడు ప్రారంభించాలి. గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఆపుచేస్తే విద్యాలయాలు నడవవు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చే ప్రతి పాఠశాలల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, ఈనాడు 304లో రాష్ట్రంలో ఉన్నటువంటి బ్యాక్‌లాగ్ పోస్ట్‌లు అదేవిధంగా implementation of rule of reservation in aided educational institutions పైన చర్చ జరుగుతోన్నది. మంత్రిగారు సమాధానమిస్తూ అనేక విషయాలు చెప్పారు. ఇది ఎంతో ఆవేదనతో కూడిన అంశము. ప్రభుత్వంగాని, ప్రతిపక్షంగాని ఇందులో రాజకీయాలకు తావు ఇవ్వకూడదు. సామాజిక న్యాయం కోసం ఆనాడు రాజ్యాంగ ప్రదాత, నిర్మాత అయిన బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో ఉన్నటువంటి దళితులకు, బడుగు, బలహీనవర్గాలవారికి సమానత్వం తీసుకురావాలనే ఆశయంతో విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఆ రిజర్వేషన్‌ను అనుసరించి ప్రభుత్వ సంస్థలలోను, ప్రభుత్వరంగ సంస్థలోను విధిగా రిజర్వేషన్ పాటించాలి.

స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తరువాత కూడా మనం ఏమేరకు సమానత్వం సాధించామో ఆలోచిస్తే మనకు అర్థమౌతుంది. ఇంకా సామాజిక అసమానతలను మనం రూపుమాపుకోలేకపోయాము. ఇటీవలి ఆర్థిక సరళీకృత విధానాలవల్ల, ప్రపంచీకరణవల్ల , ప్రైవేటీకరణవల్ల ప్రభుత్వాలలో, ప్రభుత్వరంగ సంస్థలో భర్తీ శాతం గణనీయంగా తగ్గిపోతోన్నది. ఉన్నటువంటి ఉద్యోగాల సంఖ్య క్రమేణా తగ్గిపోతోన్నది. ఉన్నటువంటి అవకాశాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో ఈ జి.ఓ.75 ద్వారా ఈ

అవకాశాలు మరీ సన్నగిల్లుతున్నాయి. ఎన్నో సంవత్సరాలనుండి బ్యాక్‌లాగ్‌గా ఉన్న పోస్టులను భర్తీచేయమని అనేక పర్యాయాలు హైకోర్టు ఆదేశించినప్పటికీ భర్తీచేయలేదు. ఈనాడు మంత్రిగారు కేవలం 2,779 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని, వాటిని డిసెంబర్ మాసం ఆఖరు లోపల భర్తీచేస్తామని స్టేట్‌మెంట్‌లో అంకెల రూపంలో పొందుపరచారు. నేను దీనితో ఎంతమాత్రం ఏకీభవించటంలేదు. బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ కేవలం 20,990 మాత్రమే ఉన్నాయంటున్నారు. ఒకసారి లెక్కలు చూసుకుంటే ప్రభుత్వరంగసంస్థల్లో కొన్ని వేల సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. వివిధ శాఖల్లో ఎన్ని బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఉన్నాయి, వాటిల్లో ఏమేరకు భర్తీచేశారనే దానిపై ఒక శ్వేతపత్రం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వరంగసంస్థలో అనేక సంవత్సరాలుగా బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉంటూ వస్తున్నాయి. పరిస్థితి ఈవిధంగా ఉంటే కేవలం 20,000 వరకు మాత్రమే ఖాళీలు ఉన్నాయని, వాటిల్లో సుమారు 18,000 భర్తీచేశామని, మరో 2,000 ఖాళీలు ఉన్నాయని అంటున్నారు. యూనివర్సిటీలలో, ప్రభుత్వరంగసంస్థల్లో ఉన్న అనేక బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌ను భర్తీచేయటంలేదని ఈ శాసనసభలో అనేకసార్లు మీదృష్టికి తీసుకువచ్చాము. ఎయిడెడ్ స్కూల్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించే విషయంలో ప్రభుత్వం ఘోర తప్పిదాన్ని చేసింది. ఒక వ్యక్తి కోర్టుద్వారా ఉత్తర్వులు తీసుకువస్తే దానిని జనరలైజ్ చేసి ప్రైవేట్ ఎయిడెడ్ కళాశాలలు అన్నింటికీ వర్తించేవిధంగా హడావుడిగా జి.ఓ. నెం.75 తీసుకురావటం జరిగింది. ఇది ప్రభుత్వంయొక్క ఘోరతప్పిదంగా భావించాలి. మంత్రిగారు మండవ వెంకటేశ్వరరావుగారు పొరపాటు జరిగిందని చెప్పారు. కొన్ని వేలమందికి ఉద్యోగావకాశాలు కల్పించే ఈ ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి ఇటువంటి జి.ఓ. తీసుకురావటం తొందరపాటు చర్య. ఈవిధంగా చేయటం అనేకమంది జీవితాలతో చెలగాటమాడటమే అంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం తొందరపాటుతో జి.ఓ. తెచ్చినది. నియామకాలు తొందరగా పూర్తిచేయాలని చెప్పటం సమంజసం కాదు. సామాజిక న్యాయం కోసం ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్లు తూ.చ. తప్పకుండా అమలుచేయటం కోసం అవసరమైతే ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి అమలుచేయాలి. తొందరపాటుతనంతో ఈ జి.ఓ. తీసుకువచ్చినందులకు ప్రభుత్వం ఈ వర్గాలవారికి జవాబు చెప్పాలి.

మ.1.20

ఆ వర్గాల్లో ఈ జీవోను ప్రభుత్వం పని గట్టుకుని తీసుకువచ్చిందన్న భావన వుంది. కాబట్టి ప్రభుత్వం ఈ జీవోను తీసుకురావడం తొందరపాటు చర్యగా నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

చైర్మన్: మీరు క్లారిఫికేన్స్ మాత్రమే అడగండి. త్వరగా ముగించండి.

డా. కె.లక్ష్మణ్ : నేనేమీ ఉపన్యాసాలివ్వడం లేదు సర్, క్లారిఫికేషన్సే అడుగుతున్నాను. కాబట్టి మీరెందుకు ఈ 75 జీవో ఇచ్చారు? మళ్లీ ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారు? కేవలం ఆ వర్గాల ద్వారా వచ్చిన ఒత్తిడి మేరకే ఈ జీవోను విత్‌డ్రా చేసుకున్నారా? లేక చేసిన తప్పిదాన్ని గుర్తించి విత్‌డ్రా చేసుకున్నారా? ఒకవేళ కోర్టు ఆదేశాలమేరకే జీవోను ఇవ్వవలసివచ్చిందనుకుంటే మరి అప్పుడే సుప్రీమ్ కోర్టులో ఎందుకు ఎస్ ఎల్ పి వేయలేదు? నా లెక్కల ప్రకారం దాదాపు పదివేలకు పైగా వున్న ఉద్యోగావకాశాలలో కనీసం 50 శాతం ఉద్యోగావకాశాలు ఈ ఎస్సీ, ఎస్టీ వర్గాలు కోల్పోవలసిన పరిస్థితి వచ్చినందువల్ల ఆ వర్గాల్లో సామాజిక న్యాయం సన్నగిల్లిందన్న అభద్రతా భావం ఏర్పడింది. కాబట్టి దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించవలసివుంది. ఇంతకుముందే ఎస్సీ ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్ పాలసీ గురించి కొంతమంది మిత్రులు చెప్పారు. ఈ అంశంపై ఇంతవరకు ఏ ప్రభుత్వాలూ న్యాయం చేయలేదు. ఆ వర్గాల ప్రమోషన్ పాలసీపై ఏ ప్రభుత్వాలూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదు. దానికి చిత్తశుద్ధితో వ్యవహరించింది ఒక్క వాజ్‌పేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మాత్రమేనని నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. గతంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వహయాములో ఈ ప్రమోషన్లపై రిజర్వేషన్ పాలసీని బీజేపీ తప్ప అన్ని పార్టీలు వ్యతిరేకించాయి. ఆ ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్దిన ఘనత వాజ్‌పేయిగారికే దక్కిందని తెలియజేస్తూ మన రాష్ట్రంలో కూడా ఆ విధానాన్ని అమలుపరచడానికి వెంటనే చర్యలు తీసుకోవడం ద్వారా ఇప్పటికే నిరాశా నిస్పృహలతో వున్న ఆ

వర్గాలకు న్యాయ చేకూర్చాలని కూడా కోరుతున్నాను. ఈ సందర్భంగా నేను మంత్రి గారికి స్పష్టంగా కోరేది ఏమంటే మన రాష్ట్రంలో బ్యాక్‌లాగ్ వేకెన్సీ వివరాలను శాఖల వారీగా తెలుపుతూ ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని, ఈ జీవోను అబెయన్స్‌లో మాత్రమే పెట్టకుండా పూర్తిగా ఉపసంహరించుకోవాలని సుప్రీమ్ కోర్టు ద్వారా ఉత్తర్వులు జారీ చేయించి రూలాఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా, సక్రమంగా అమలు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇకమీదట ఇటువంటివి పునరావృతం కాకుండా మహాత్మా జ్యోతీరావ్ ఫూలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ జస్టిస్ వారి తరఫోలో అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రిగారిచ్చిన స్టేట్‌మెంట్‌పై సోదరులు రఘువీరారెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. కాని వాటిపై క్లారిఫికేషన్స్ రాలేదు. మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం ఇంకా 2779 బ్యాక్‌లాగ్‌పోస్టులు మాత్రమే మిగిలివున్నాయి. 18211 పూర్తి చేశామన్నారు. రాష్ట్రంలోని మొత్తం ఎంప్లాయీస్‌లో ఈ శాతాన్ని ఒకసారి చూసినట్లయితే గెజిటెడ్ 9.11 శాతం, నాన్ గెజిటెడ్ 14.11 శాతం, క్లాస్ ఫోర్ 31.67శాతం, కంటింజెన్సీకి సంబంధించి29.61 శాతం మేరకుమీరు ఫిలప్ చేశామన్నారు. మీరు ఫిలప్ చేశారో లేదో తెలియదు కాని మీరు చెబుతున్నారు కాబట్టి మేము ఒప్పుకోవాలి. ఎందుకంటే మీది రాజ్య యంత్రం కాబట్టి ఒప్పుకోకతప్పదు. కాని ఎంత డిస్క్రిమినేషన్ వుందో ఒకసారి గమనించండి. దళితులనే వారే కేవలం వూడిగం చేయడం కోసమే వున్నారనుకుంటున్నారా? ఇక జుడీషియరీకి సంబంధించి ఒకసారి చూసినట్లయితే ఎక్కడయితే న్యాయం ఆశిస్తామో అక్కడ ఎస్సీస్ పోస్ట్లీ 10.4 పర్సెంట్, ఎస్టీస్ పోస్ట్లీ 2 పర్సెంట్. అంటే న్యాయాన్ని ఆశించే న్యాయస్థానంలోనేచోటనే ఇటువంటి పరిస్థితి ఎందుకుందో వాటన్నింటినీ చర్చించవలసిన బాధ్యత ఈ సభపైన వుంది. అత్యున్నత న్యాయస్థానమైనప్పటికీ అయ్యా మీదగ్గర ఈపరిస్థితి వుందని తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఎందుకు మీరు తెలియజేయడం లేదు?

ఇక లోకల్ బాడీస్‌కు సంబంధించి, కంటింజన్సీకి సంబంధించి మాత్రమే దళితుల పర్సెంటేజ్ కవరవుతున్నది తప్ప మిగిలిన వాటిలో అర్హులు లేకనా? మీరిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం ఎక్కడెక్కడ పర్సెంటేజ్ తక్కువుందో వాటిని పూర్తి చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? ఆరకమైన ప్రతిపాదన మీ దగ్గరుందా?

లెక్చరర్స్, డాక్టర్స్ అన్నీ కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేస్తున్నారు. అంతా యూజ్ అండ్ త్రో డిస్పోజల్ సిస్టమ్ అన్నమాట. పోనీ ఈ సిస్టమ్‌లో చేసినా అందులో దళితులకు వాటా అక్కర లేదా? మీరు ఈ డిస్పోజల్ సిస్టమ్‌లో ఎందుకు చేస్తున్నారో అందరికీ తెలుసు.అన్నీ మేమే చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పెద్దలు మీరు. మీరు అన్నింటినీ కొలుకివ్వాలనుకుంటున్నారు. ఈ విద్యావాలంటీర్లను 50 వేల పైచిలుకు వేశారు. అందులో దళిత పిల్లలకు ఇవాలన్న ఆలోచన మీకు ఎందుకు రాలేదు? రెగ్యులేటరీ కమీషన్ ఏమన్నదండీ? దానికి సంబంధించిన క్లారిఫికేషన్ రాలేదు.

ఇంకొక విషయం ఏమిటంటే కాన్స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ ప్రకారం ఈ వెన్ ప్రమోషన్స్ కాని, ఎపాయింట్‌మెంట్స్ కాని రిజర్వేషన్స్ పాటించాలని ఈనాడు చెప్పడం కాదు. ఏనాడో చెప్పారు. కాని పాలకులకు అది ఏనాడూ పట్టలేదు.

The Government directs all the Principals that reservation in appointments should be extended to all cadres of posts including the posts involving promotion in all departments.

డేటెడ్ 4.5.1961. ఇది ఈ రోజు వచ్చింది కాదు. కాని మీరేమో తెగ ప్రచారం చేసుకుంటున్న పెద్దలు. జీవో ఎమ్ ఎస్ నెం .559 1961లోనే వచ్చింది. ఆ విషయం మీకు అర్థం కాలేదేమో. పోనీ ఈ 75 జీవో విడుదల కావడానికి కారకులెవరో

గుర్తించగలిగారా? ఇప్పటికైనా గుర్తించండి దళిత ద్రోహులున్నారు. కాబట్టి మీరు ఆరకంగా ఆలోచించవలసిన అవసరముందని గుర్తు చేస్తున్నాను.

మ.1.30

అధ్యక్షా, ప్రైవేటైజేషన్ గురించి ఒక విషయం చెప్పి ముగిస్తాను, నావైపు దయచేసి చూడకండి. అయ్యా, ఈ ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్స్ కావాలని మా సోదరుడు స్వామిదాసు ముందుకు వచ్చారు. ఆరోజు అందరికి అందరినీ బయటకు గెంటేసి పంపించేశారు. ఎందుకంటే we are being governed by World Bank and its loans. దాన్ని నేను కాదనడం లేదు, ఎందుకంటే అది మనకు తప్పదు కాబట్టి . ప్రైవేటు రంగం గురించి ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్నారు అదేదో తమ సొంతమైనట్లు . ఈ మధ్య కాలంలో అన్ని పత్రికలలో వచ్చింది. టోటల్ కేపిటల్‌లో కేవలం పదకొండు శాతం మాత్రమే వాళ్లది, మిగతాది అంతా కూడా పబ్లిక్‌దే. అదేమంటే గవర్నమెంటు ఇచ్చిన రాయితీలు గాని, పబ్లిక్ షేర్స్ గాని వగైరా వగైరా . ఈ విషయం అన్ని పత్రికలలో వచ్చింది. దీంట్లో చేయాలంటే మనకు చేతకావడం లేదు. దీన్ని ఎందుకు ఆలోచించరు? ఈరోజు మనమంతా రాజకీయాలకు అతీతంగా ఆలోచించవలసిన అవసరం వుంది. ఉన్న రిజర్వేషన్స్ అన్నీ పోయాయి. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్స్ కావాలి. పబ్లిక్ అసెట్స్, పబ్లిక్ వెల్త్‌ను వాడుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, మరొక విషయమేమంటే, పెద్దలు బిజినెస్ స్కూల్‌ను తీసుకొచ్చారు. దాంట్లో దళితులకు రిజర్వేషన్స్ అవసరం లేదండీ? అందులో కోట్ల రూపాయల ఆంధ్ర ప్రజల సొమ్ము వుంది. నేషనల్ లా కాలేజీని తీసుకొచ్చారు, అందులో కూడా రిజర్వేషన్స్ లేవు. జుడీషియరీలో చూస్తే కేవలం పది శాతం మాత్రమే వుంది. ఎవరికోసం ఇదంతా ధారాదత్తం చేస్తున్నాం? మనం కేటగారికల్‌గా ఈ విషయాలన్నింటినీ హైకోర్టు దృష్టికి తీసుకొద్దాం . We can suggest, తప్పు లేదు. ఈ పరిస్థితులున్నాయి, ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి, అన్యాయం జరిగింది, తమరొకసారి పరిశీలించమని ప్రార్థిస్తూ చెబుదాం . అక్కడ మనం పనికిరామా? ఈ విషయాలన్నింటినీ గమనించండి. ఏదో అంతా జరిగిపోతోందనుకోవద్దు. ఏదో పుష్పరాజుగారి మీద దుమ్మెత్తిపోయడమో ఇంకొకటో కాదు ఇక్కడ . ప్రభుత్వం ఫర్మ్‌గా వుండాలి. కోట్ల రూపాయలు తీసుకున్న పెద్దలు మన విషయాలు వచ్చేసరికి లేదని చెబుతారు. ఈరోజు పెద్దమనిషి జస్టిస్ పున్నయ్యగారు రాత్రింబవళ్లు కష్టపడి ఇంత పెద్ద కట్ట గల రెండు పుస్తకాలు వ్రాసిచ్చారు, వాటిని ఒకసారి చూడండి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఏమైంది? దళితుల హక్కుల ఏమయ్యాయి? వారిని ఎవరు హింసిస్తున్నారు? అందులో మన వాళ్లు ఎంతమంది, వేరే వాళ్లు ఎంతమంది వున్నారో చూడండి. దయచేసి చెప్పండి. ఇది సందర్భం కాకపోయినప్పటికీ మరొక విషయం చెప్పదలిచాను. రూల్ ఆఫ్ రిజర్వేషన్ గాని, బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి గాని వాటి అమలు తీరు ఈవిధంగా వుంటే, దళితులకు సంబంధించిన బడ్జెటు కేటాయింపు కూడా సరిగా లేదు. టోటల్ బడ్జెటరీ ఎలోకేషన్‌లో 20శాతం దళితులకు ఖర్చు పెట్టాలి. రూ. 40వేల కోట్ల బడ్జెటు మనం ఇచ్చుకున్నాం మొన్న. దళితులకు సరైన బడ్జెటు ఎలోకేషన్ చేయకుండా ఆవిధంగా కూడా వాళ్ల రైట్స్‌ను deny చేస్తున్నారు. ఏరకమైన సౌకర్యాలకు నోచుకోవడం లేదు. ఈ విషయాలన్నింటినీ పరిశీలించండి. మీరేమీ చేయడం లేదనడం కాదు. ఇది వాస్తవమా? కాదా? ఆలోచించండి. క్లారిటీ వచ్చేలా మంత్రిగారు వివరణ ఇవ్వాలి. ఈ సందర్భంగా నేను ఒక విషయం చెప్పదలిచాను. ఒక పెద్దమనిషి ఏమన్నాడంటే, ఇంట్లో వున్న ధాన్యం ఒక గింజ కూడా తగ్గకూడదు, కాని పిల్లలు మాత్రం దృఢంగా వుండాలన్నాడట. ఆవిధంగా ఈ ప్రభుత్వం కూడా అన్ని ప్రైవేటైజ్ చేస్తూ ఎక్కడా రిజర్వేషన్స్ లేకుండా చేయడం, కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకుంటూ అక్కడ కూడా రిజర్వేషన్ లేకుండా చేస్తున్నారు. ఇంకేమన్నా అంటే మేము దళితులను అభివృద్ధి చేస్తున్నాం, ఉద్ధరిస్తున్నాం అని మాట్లాడడం సరైంది కాదు. దయచేసి ఈ విషయాలన్నింటినీ గమనించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం . మారెప్ప (ఆలూరు): అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. ల రిజర్వేషన్ విషయానికి సంబంధించి గత అసెంబ్లీలో పార్టీలకు అతీతంగా 35 మంది ఎంఎల్ఏ లు, అదే విధంగా దళిత సంఘాల నాయకులు, ఉద్యో సంఘాల నాయకులు అందరమూ కలిసి

స్వయంగా ముఖ్యమంత్రిగారికి ఒక రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఇంతవరకు దానిమీద ఎలాంటి స్పందన లేదు. బాబూ జగ్జీవన్‌రావు జయంతి నాడో, అంబేద్కర్ జయంతి నాడో వాగ్దానాల మీద వాగ్దానాలు చేస్తూ మాత్రమే మాట్లాడుతున్నారు. గౌరవ సభ్యులు శ్రీ బి. రాజయ్యగారు ఎస్.సి. కమిటి ఛైర్మన్‌గా వున్నపుడు నేను కూడా అందులో మెంబర్‌గా వున్నాను. ఆ కమిటి పరంగా మేము అన్ని జిల్లాలలో పర్యటించడం జరిగింది. అప్పుడు ఎస్.సి, ఎస్.టి. బి.సి. దళిత వర్గాలకు సంబంధించిన విద్యార్థులు, నాయకులు మమ్మలను కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం లేదు, ప్రమోషన్స్‌లో కూడా అమలు చేయడం లేదు, పదిహేను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు గాని ఇక్కడ చేయడం లేదు, మీరెందుకు అడగడం లేదని మమ్ములను ప్రశ్నించారు. మీరు ఎందుకు అసెంబ్లీలో మౌనంగా కూర్చుంటున్నారు, ఎంఎల్‌ఏ లుగా మీకు హక్కు లేదా, దిష్టి బొమ్మల్లా ఎందుకు కూర్చుంటున్నారని మమ్ములను నిలదీశారు. అందులో భాగంగా ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేశాం . మహానుభావుడు అంబేద్కర్ ఒక మాట చెప్పారు. ఏదో ఒకరోజు మీరు బాధ పడవలసి వస్తుంది, అడిగితే ఇచ్చేది ముష్టి, పోరాడితే వచ్చేది ఆస్తి, ఆ ఆస్తి కోసం కుస్తీలు పట్టండి, రాజ్యాంగపరమైన జీ.ఓ. లకు, శాసనాలకు విలువ తెచ్చే విధంగా మీరు పోరాడండని ఆయన చెప్పారు. మన భవిష్యత్తు పుట్టుకతో కాదు, పూర్వజన్మ కర్మపైన గాని, కులవ్యవస్థపైన గాని ఆధారపడి లేదు . మన స్వయంశక్తి మీదే ఆధారపడి వుందని ఆయన సెలవిచ్చారు. అధ్యక్షా, ఈ శాసనభలో బడుగువర్గాల బలహీనతలే భాగ్యవంతులకు వరాలు – ఆ వరాల వల్లే పురోహితులు పురాణాలు చెబుతారు – ఆ పురాణాలే పేద ప్రజల ప్రగతికి అవరోధాలు – ఆ అవరోధాలే దేశ విచ్ఛిన్నానికి చిహ్నాలు – మన పద్ధతులు, బుద్ధులు మారనంతవరకు ఏ బుద్ధుడు పుట్టినా కొలబద్ద చేయలేడని అంబేద్కరు మహానుభావుడు చెప్పారు. ఇంతమంది ఎస్.సి., ఎస్‌టి. శాసనసభ్యులు, మంత్రులు ఇక్కడ వుండి కూడా మనోధైర్యాన్ని చంపుకుని మీ హక్కులను వెలిగెత్తి చెప్పలేకపోతున్నారు, ఎందుకు మీరు నిరుత్సాహంగా వున్నారు? ఇంత జనాభా, ప్రజలు మీ వెనక వున్నారు, ఎందుకు భయపడుతున్నారు? ఎన్నికల సమయంలోనే దళితుల టిక్కెట్స్, ఓట్లు కావాలా? మా నియోజకవర్గంలో ఇంతమంది ఎస్.సి., ఎస్.టి.లు మాకున్నారని చెప్పుకునే మీరు ఎందుకు భయపడుతున్నారు? మీ వ్యక్తిత్వాలను ఎందుకు చంపుకుంటున్నారని ఈ సభాముఖంగా అడుగుతున్నాను. పరిస్థితులు ఇదే విధంగా వుంటే ఎస్.సి., ఎస్.టి. జాతి క్షమించబోదు. జస్టిస్ పున్నయ్యగారు 42 అంశాలపై నివేదికను ఇచ్చారు? అదేమైంది? దాన్ని అధ్యయనం చేయండి. మహానుభావుడు కె.ఆర్. నారాయణన్ రాష్ట్రపతిగా వున్నపుడు ప్రైవేటు రంగంలో ఖచ్చితంగా రూల్ ఆప్ రిజర్వేషన్‌ను అమలు చేయాలని సెలవిచ్చారు. అధ్యక్షా, వున్న రిజర్వేషన్లనే తీసేసున్నారు. దళితులు బాగు పడాలంటే ఖచ్చితంగా ఉద్యోగాలలో, ప్రమోషన్లలో రిజర్వేషన్లు వుండి తీరాలి. ఎందుకంటే వ్యవసాయం చేసుకోవడానికి సరైన భూములు లేవు. పైగా వ్యవసాయ రంగాన్ని నమ్ముకోవద్దని స్వయంగా మన ముఖ్యమంత్రిగారే చెప్పేశారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు కాబట్టి పరిశ్రమలు కూడా లేవు. కాబట్టి ఆఖరుకు ఎంప్లాయిమెంటులో కూడా రిజర్వేషన్లు లేకపోతే ఇక దళితులు ఏవిధంగా బాగుపడతారని అడుగుతున్నాను. మీ చిత్తశుద్ధి ఏమిటో చెప్పండి. వేరే రాష్ట్రాలలో ఇంప్లిమెంటు చేస్తున్నారు, అక్కడ అమలు జరుగుతున్నపుడు ఇక్కడ కూడా ఎందుకు చేయరు? ఇదే విధంగా అన్యాయం చేస్తూ పోతే ఎస్.సి, ఎస్.టి., బిసి. లకు ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరే రోజు వస్తుందని ఈ సభాముఖంగా తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జె. బాబాజీరావు(గోపాలపురం): అధ్యక్షా, ఈరోజు ఎయిడెడ్ పాఠశాలలో, ప్రభుత్వ డిపార్టుమెంట్లలో ఖాళీగా వున్నటువంటి ఎస్.సి, ఎస్.టి., బిసి బ్యాకలాగ్ పోస్టులను ఎందుకు భర్తీ చేయలేదన్నది ప్రశ్న . రాజ్యాంగపరంగా చూస్తే ప్రైవేటు పరిశ్రమలలో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను అమలు పరచాలి. ఈనాడు అట్టడుగున్న వున్న ప్రజల సంక్షేమానికి మన ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఉద్యోగాలలో, రాజకీయాలలో ప్రభుత్వం రిజర్వేషన్‌ను పాటిస్తోందని మనవి చేస్తున్నాను. జీ.ఓ. నెం . 75 వెలువడిన విషయం నాకు తెలిసినంతవరకు అది సంబంధిత మంత్రివర్యులకు కూడా బహుశా తెలియదనే విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను.

మ.1.40

అయితే, కొంత మంది దీనిపైన హైకోర్టుకి వెళ్లినప్పుడు, వారిచ్చిన రిట్ పిటీషన్ ప్రకారం ఈ జి.ఓ.ని మన ప్రభుత్వమే రద్దు చేసి ఉంటే బాగుండేది. విలేజీ సెక్రెటరీ, విద్యా వాలెంటరీల విషయంలో కూడా రిజర్వేషన్ పాటిస్తే మన ప్రభుత్వానికి, మన ముఖ్యమంత్రి గార్కి మంచి పేరు వస్తుందనే విషయం తెలియజేస్తున్నాను. మన చేతుల్లో ఉన్న ఇష్యూని మనమే పరిష్కారం చేయడానికి ముందుకు రావాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతునాను. ఈ నాడు ఉద్యోగాలు లేక వయస్సు పైబడిన వారు, పల్లె పట్టణాల్లో ఇతరత్రా జరిగే కార్యక్రమాలకు పాల్పడుతున్న విద్యా వేత్తలను కాపాడాల్సిన అవసరం మన ప్రభుత్వానికి ఉంది. 75 నెం. జి.ఓ. ని విత్‌డ్రా చేసి, ఖాళీగా ఉన్న ఉద్యోగులకు భృతి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, రాష్ట్రములో వివిధ శాఖల్లో , ప్రభుత్వ రంగ సంస్థల్లో, సుమారు పది లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీటిలో 15శాతం ఎస్.సి. రిజర్వేషన్ కల్పిస్తే, ఒకలక్షా50వేల మంది ఎస్.సి. ఉద్యోగులు ఉండాల్సి ఉంది. అసలు ఎంత మంది ఎస్.సి. ఉద్యోగులు ఉన్నారో ప్రభుత్వం చెప్పాలి. ఎస్.టి.లు ఆరు శాతం అంటే 60వేల మంది ఉండాలి. అంత మంది ఉన్నారా? చెప్పాలి. ప్రభుత్వం 2800 ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్స్ మాత్రమే ఉన్నాయని చెప్పింది. అది సత్యదూరమైన విషయం. మన శాసనసభ సచివాలయంలో 300 పైగా ఉద్యోగస్థులు ఉండగా అందు ఒక్కరు కూడా ఎస్.టి.లు లేరు. ఇక్కడ 20 మంది ఉండాలి. జుడీషియరీలో ఎస్.సి. ఎస్.టి. బ్యాక్‌లాగ్ ఖాళీలు 400పైనే ఉన్నాయి. అవి భర్తీ చేయాలి. ఈ రాష్ట్రములో ఉన్న యూనివర్శిటీల్లో రీడర్స్, లెక్చరర్లు, జూనియర్ అసిస్టెంట్స్, స్టెనో పోస్టులో వెయ్యికి పైగా ఎస్.టి బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. వాటిని ఎప్పటిలోపు భర్తీ చేస్తారు. ట్రాన్స్‌కోలో హెల్పర్స్, లైన్‌మెన్, లైన్ ఇన్స్‌పెక్టర్ తదితర పోస్టుల్లో, వెయ్యి బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. అవి ఎప్పటి లోపు భర్తీ చేస్తారు. సింగరేణీ కాలరీస్‌లో మూడు వందల ఎస్.టి. బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. కమీషనరేట్స్‌లోనూ, డైరెక్టరేట్స్‌లోనూ వెయ్యి ఎస్.టి. బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. ఎప్పుడు భర్తీ చేస్తారు. ధార్మికసంస్థలైన టి.టి.డి., సింహాచలం, అన్నవరం, సంస్థల్లో 500పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖలో ఎ.ఎన్.ఎమ్స్, ప్యారా మెడికల్ సిబ్బంది, డాక్టర్ల వెయ్యి ఖాళీలు ఉన్నాయి. వీటిని ఎప్పుడు భర్తీ చేస్తారు. 'స్విమ్స్' 'నిమ్స్' లో ఉన్న బ్యాక్‌లాగ్స్ పోస్టులను ఎప్పటిలోపు భర్తీ చేస్తారు.

వివిధ శాఖల్లో ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్‌ని యింప్లిమెంట్ చేయాలని 1961వ సంవత్సరంలో ఉత్తర్వులు ఉన్నయి. కాని దాన్ని యింప్లిమెంట్ చేయడం లేదు. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో శాసనం చేసింది. కానీ, మన ఆంధ్రప్రదేశ్ లో ప్రమోషన్స్‌లొ రూలాఫ్ రిజర్వేషన్‌ని ఎప్పటి నుండి అమలు చేస్తారు. 19వ తేదీని ప్రతి మండల కేంద్రం నుండి ఎస్.సి. ఎస్.టి. ఉద్యోగసంఘాలు '' ఛలో హైదరాబాద్'' అసెంబ్లి ముట్టడికి వస్తున్నాయి. కాబట్టి ప్రమోషన్స్‌లొ రూలాఫ్ రిజర్వేషన్‌ని ఎప్పటి నుండి అమలు చేస్తారో చెప్పాలి.

ఎగ్జిక్యూటీవ్ పోస్టులైన డెప్యూటీ కలెక్టర్,సి.టి.ఓ. ఎమ్.డి.ఓ., ఎమ్.ఆర్.ఓ. తదితర పోస్టుల్లో ఉన్న బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఎప్పటి లోపు భర్తీచేస్తారు. చెప్పండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ఇందాక నేను మాట్లాడిన తరువాత మంత్రి గారు సమాధానం చెప్పారు. నేను అడిగిన వివిధ ప్రశ్నలకి ఒక్క క్లారిఫికేషన్ కూడా రాలేదు. 75 నెం. జి.ఓ. తెచ్చారు. దీనిని రద్దు చేయాలి. ఎయిడెడ్ పాఠశాలల్లో ఖచ్చితంగా రూలాఫ్ రిజరేషన్ పాటించాలని మీరు ఈ శాసనసభలో ఒక బిల్లు తీసుకువస్తారా? (2) ప్రమోషన్స్‌లో రూలాఫ్ రిజర్వేషన్స్‌ని యింప్లిమెంట్ చేయడానికి ఖచ్చితమైన తేదీని ప్రకటించాలి. వచ్చే 15 రోజుల్లో అమలు చేస్తామని చెప్పండి. ఎప్పటి లోపు ప్రమోషన్స్ ఇస్తారు. (3) మీరు బ్యాక్‌లాగ్ ఖాళీలు 2011 అని చెప్పారు. అది అబద్ధం. సత్యదూరమిన విషయం. ఇంకా దాదాపు 20,30 వేల బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉన్నాయి, వీటి విషయంలో మీరు వైట్ పేపర్ పెడతారా? పెట్టి ఎన్ని బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉన్నాయో స్పష్టంగా చెపుతారా?

ప్రయివేటు వారికి ప్రభుత్వం భూమి ఇస్తున్నది, కరెంటు తదితర అనేక రాయతీలను ఇస్తున్నది. కాబట్టి ప్రయివేటు సంస్థల్లో కూడా రూలాఫ్ రిజర్వేషన్ అమలు చేస్తారా? చెప్పండి.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్:- అధ్యక్షా, ఈ బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఫిలప్ చేసే విషయంలో రాష్ట్ర వ్యాప్తముగా అన్ని శాఖల్లో ఎన్ని ఖాళీలు ఉన్నాయి, ఎన్నింటిని భర్తీ చేశామన్న అంశంపై కన్సాలిడేటెడ్ స్టేట్‌మెంట్ నా దగ్గర ఉంది అది గౌరవ సభ్యులకు అందజేస్తాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం బ్యాక్‌లాగ్ వేకెన్సీలన్నీ ఫిలప్ చేసి తీరుతుంది. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ, కార్పోరేషన్స్‌లోనూ, పబ్లిక్‌సెక్టర్ అండర్‌టేకింగ్స్‌లోను, కాంట్రాక్ట్ అప్పాయింట్‌మెంట్స్‌లోనూ ఈ రూలాఫ్ రిజర్వేషన్స్‌ని ఖచ్చితంగా పాటిస్తుందని తెలియజేస్తున్నాను.

మ.1.50

దానికి రాష్ట్రప్రభుత్వం కంకణం కట్టుకుని వుందని మరొక్కసారి మనవి చేస్తున్నాను . గౌరవసభ్యులు కోరేది ఏమిటంటె, బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయాలని కోరుతున్నారు . శ్రద్ధగా మానిటర్ చేస్తూ, ఫిలప్ చేస్తున్నాము . అయినా 2 వేల చిల్లర పోస్టులు ఖాళీగా వున్నాయి . అవి కూడా ఇమ్మిడియేట్‌గా చేస్తామని గౌరవసభ్యులకు మన వి చేస్తున్నాను . నిజంగా ఈ వర్గానికి సహాయం చేసిన వారము అవుతాము . మీ దృష్టిలో వున్న పోస్టులను మా దృష్టికి తీసుకురావాలి . బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ఈ రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వుంది .

ఒక గౌరవసభ్యుడు – అధికారులు తప్పుడు లెక్కలు ఇచ్చారు . ఏ జిల్లాలో కూడా బ్యాక్ లాగ్ వెకెన్సీస్‌ను భర్తీచేయడం లేదు . మీది తప్పు అనడం లేదు . ఎక్కడ ఫిలప్ చేస్తున్నారో నేను వస్తాను చూపించండి కాగితాల మీద వ్రాశారు తప్ప ఎక్కడ కూడా ఇంప్లిమెంటు జరగడం లేదు . ...

శ్రీ జె.ఆర్ . పుష్పరాజ్ – ఏది అయినా నా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను . ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి మనవి చేస్తున్నాము . న్యాయపరమైన అంశాలను పరిగణలోకి తీసుకుని జివొ . నెం . 75ను ఇవ్వడం జరిగింది . అయితే, రాష్ట్రప్రభుత్వం ఏమి కూడా ప్రయత్నం చేయకుండా వదలలేదు . ఇంకా రాష్ట్ర హైకోర్టులో అప్పీలు వేయడం జరిగింది . సుప్రీంకోర్టుకు రాష్ట్రప్రభుత్వం వెళ్లడం జరిగింది . సుప్రీంకోర్టు జడ్జిమెంటు కొరకు ఎదురు చూస్తున్నాము . ఈనాడు ప్రైవేటుగా వుండె ఏయిడెడ్ ఇన్‌స్టిట్యుషన్సులలో పేద వర్గాలకు సహాయం చేయడానికి చట్టపరంగా ఏమైనా లొసుగులు వుంటె, వాటిని అధిగమించి, రిజర్వేషన్సు పూర్తి చేస్తామని సభాముఖంగా తెలియచేస్తున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి – బిల్లు తెస్తారా లేదా.

శ్రీ జె .ఆర్ . పుష్పరాజ్ – ఈనాడు ఈ ప్రభుత్వం రిజర్వేషన్సును ఖచ్చితంగా పాటించడానికి నూటికి నూరు శాతం కట్టుబడి వుందని తెలియచేస్తున్నాను .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – సమస్య ఎట్లా వుందో గమనించండి అధ్యక్షా, ఇది ఏదో ముఖ్యమంత్రిగారికి తెలియకుండా, మంత్రిపుంగవులకు తెలియకుండా జీవో కేవలం అధికారులు ఇచ్చారనే భావన కలిగించే ప్రయత్నం చేస్తున్నారు . మా సభ్యులు క్లియర్‌గా అడుగుతున్నారు . Particular G.O. was issued with the specific signature of the Chief Minister. మీరు దీనికి సంబంధించిన పైలును సభాసమక్షంలో వుంచుతారా? అంటె, దానికి జవాబు లేదు .

ఎడ్యుకేషన్ మినిష్టరుగారు ఆయన కూడా చెప్పరు . ఆయనకూడా ఒప్పుకోవడం లేదు . సభా సమక్షంలో ఫైలును వుంచుతారా ? చిన్న క్లారిఫికేషన్ ఇవ్వండి.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – స్పీకరుగారు, ఇక్కడ ఒక స్పెసిఫిక్ ఇష్యూ వచ్చింది . రూలు ఆఫ్ రిజర్వేషన్సు ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్సులలో, కాలేజీలలో , స్కూల్సులలో – ఏడెడ్ స్కూల్సులలో అమలు చేయడానికి కొంత లీగల్ కాంప్లికేషన్సు మూలంగా – కంటెంప్టు ఆఫ్ కోర్టు వచ్చినప్పుడు వారు ఇష్యూ చేశారు. డిపార్టుమెంటు ఇష్యూ చేసింది . దీని మీద ముఖ్యమంత్రిగారి దగ్గరికి ఫైలు పోయింది . ముఖ్యమంత్రిగారి దగ్గరికి టోటల్‌గా వున్న పోస్టులను భర్తీచేయడానికి ఫైలు పోయింది తప్ప రిజర్వేషన్లు పాటించాలా లేదాయని కాదు . We have no objection - We will act on that immediately. స్పీకరు దగ్గరకూడా పెడతాము . లీగల్ హర్డిల్స్‌ను ఏ విధంగా అధిగమించాలి, జీవో ఏ సందర్భంగా ఇచ్చారో మా నోటీసుకు రాగానే , కెబినెట్‌లో కూడా ఇమ్మిడియెట్‌గా డిస్కస్ చేసి, లీగల్ హర్డిల్స్ ఎట్లా ఓవర్‌కమ్ చేయాలో ....

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి – ఇంప్లిమెంటు ఎందుకు చేయడం లేదు .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – లీగల్ హర్డిల్స్ గురించి చెప్పాలి . హౌసుకు ఎస్యూరెన్సు ఇస్తున్నాను . శ్రీ రఘువీరారెడ్డిగారు నాలుగు రోజులలో చట్టం తీసుకురావాలని అడిగారు . మళ్లీ ఎటువంటి ప్రాబ్లమ్స్ రాకుండా చేయాలి . రెండు రోజుల్లో తెస్తే, మళ్లీ ఎక్కడ అయినా లోపాలు వుండవచ్చు . కాబట్టి మళ్లి సమస్యలు రాకుండా ఆలోచన చేయాలని అధికారులకు చెప్పుతున్నాము . ఎట్టి పరిస్థితిలో కూడా లీగల్ హర్డిల్స్‌ను ఓవర్‌కమ్ చేస్తామని, రూలు ఆఫ్ రిజర్వేషన్స్ పాటించడం జరుగుతుందని, మొత్తం మీద వీటిని ఫిలప్ చేయడం జరుగుతుందని మీ ద్వారా తెలియచెస్తున్నాను .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి – ఇంకా 5 సంవత్సరాలు కావాలా? ..

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – నొ ... నొ ... ఇమ్మిడియేట్‌గా చేస్తాము .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – అధ్యక్షా, This is now very clear. ఒక సంవత్సరం రోజులు అయినా కూడా హైకోర్టు జడ్జిమెంటుకు వ్యతిరేకంగా ఆర్డినెన్సును తీసుకురావడానికి చేతకాలేదా? సుప్రింకోర్టులో ఎస్ఎల్‌పి కూడా వేయడానికి టైమ్ లేదా? ముఖ్యమంత్రిగారు తెలియనట్లు వున్నారు . నియామకాల కోసం ఉత్తర్వులు ఇచ్చినందుకు విద్యాశాఖాధికారులపై ముఖ్యమంత్రిగారు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు . ఈ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రప్రభుత్వం గత నెలలో నిర్ణయం తీసుకున్నది . ముఖ్యమంత్రికి తెలియకుండానే నిర్ణయం తీసుకున్నారా? ఇంకా రిజర్వేషన్ అనవసరం అని జీవో జారీ చేశారా? ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి తెలియదా? తీర్పుపై అప్పీలుకు వెళ్లకపోవడానికి తీవ్రంగా స్పంధించారు, అప్పీలు వున్నాయో లేదో తెలియదు, నియామకం ఉత్తర్వులు నిలిపి వేసి, అప్పీలు వేయాలని , శ్రీ ఎం . వెంకటేశ్వరరావు – మంత్రిగారిని, సంబంధిత అధికారులను ఆదేశించారు . ఇంకొకటి –––ఇటువంటి సున్నితమైన జీవో . జారీ చేయకుండా వుండాలని శాఖాధిపతులను ఆదేశించారు . ఏ విషయం తెలియకుండానే జీవో నెం . 75 జారీ అయిపోయిందా? ఎట్లా అండి? ఎవరిని నమ్మించే ప్రయత్నం చేస్తారు? హైకోర్టు జడ్జిమెంటుపై సుప్రింకోర్టుకు వెళ్లడానికి సంవత్సరం రోజులు పట్టిందా మీకు? ఎందుకు ఇంత డిలే? మీ ఉద్దేశ్యం ఏమిటి? చెప్పకపోతే ఎలా? ఇప్పటికి కూడా బాక్‌లాగ్‌పోస్టుల వివరాలు లేవు . ఎ న్నో రకాల తప్పుడు లెక్కలు చెప్పుతున్నారు . కేవలం రెండు వేలు మాత్రమే వున్నాయని అంటున్నారు . కనీసం 20 – 30 వేల వెకెన్సిస్ వున్నాయి . 50 వేల మంది వున్నారు . విలేజి కార్యదర్శుల విషయంలో రిజర్వేషన్ పాటించలేదు . కార్పొరేషన్సులో పాటించలేదు – అసలు మొత్తం గవర్నమెంటు డిపార్టుమెంటులలో ఎంప్లాయిమెంటు

ఎంత? ఎంత మంది ఏడెడ్ ఎంప్లాయిస్ వున్నారు? టెంపరరి ఎంప్లాయిస్ సంఖ్య ఎంత? కాంట్రాక్టు పై తీసుకున్న సంఖ్య ఎంత? మొత్తం ఉద్యోగాల డిటేల్సు వున్నాయా? అందులో రిజర్వేషన్సు ప్రకారం ఏ ఏ వర్గాలకు ఎంత ఇచ్చారనే విషయం హౌసుకు వైట్ పేపరు పెడతారా? ఇంకో నాలుగు రోజుల్లో పెడతారా? సోమవారం, మంగళవారం కాని పెడితారా చెప్పండి? మినిష్టరుగారు ఏదో అన్యాయంగా, కాకి లెక్కలు చెప్పుతున్నారు . ఇది ఒక విధంగా మసి పూసి మారేడుకాయ చేసే కార్యక్రమం తప్ప మరొకటి కాదు . రిజర్వేషన్సుకు సంబంధించి, ప్రమోషన్సుకు సంబంధించి మిగిలిన 14 రాష్ట్రాలలో ఇంప్లిమెంటు చేయడం జరిగింది . ఆర్టికల్ 16 – 4 (ఎ) ఎమెండుమెంటు చేయడం జరిగింది . కాన్స్టిట్యూషన్ 92 ఎమెండు ప్రకారం మన రాష్ట్రంలో కుడా అమలు చేయాలి . కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పాసు చేసిన మేరకు డైరెక్షన్ ఇచ్చింది .

మ. 2.00

ఎందుకు మీరు ఇంప్లిమెంట్ చెయ్యడం లేదు. ఎప్పుడు చేస్తారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజుః అధ్యక్షా, మనం డిస్కస్ చేయబోయే ముందు బ్యాక్‌లాగ్ వేకెన్సీల గురించి కొంత అవగాహనతో మాట్లాడాలి. మూడు సార్లు కాన్సిక్వెంట్‌గా రిక్రూట్‌మెంట్ చేసినా, ఫిలప్ కాని వేకెన్సీలను బ్యాక్‌లాగ్ వేకెన్సీలని అంటారు. రెగ్యులర్ వేకెన్సీలకు, దీనికి సంబంధం లేదు. ఇవన్నీ ఐడింటిఫై చేసి, చిట్టచివరి వేకెన్సీని కూడా నింపుతాము.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, అవగాహన లేకుండా మాట్లాడరాదు, బ్యాక్‌లాగ్ వేరు. తెలుసుకుని మాట్లాడాలి. ఉన్నవన్నీ ఫిలప్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, బ్యాక్‌లాగ్ ....

ఛైర్మన్ః నో, నో, ఇంక డిస్కషన్ వద్దు. కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః డిస్కషన్ కాదు అధ్యక్షా, బ్యాక్‌లాగ్ వేకెన్సీల నిర్వచనం గురించి మంత్రిగారు చాలా గొప్పగా చెబుతున్నారు. నాకు అర్థం కాలేదు. అసలు గవర్నమెంట్‌లో ఒక్కొక్క శాఖలో ఎన్ని వేకెన్సీలున్నాయి? ఎస్.సిలకు 16 శాతం, ఎస్.టిలకు 6 శాతం ఉండాలి. ఆ రకంగా ఉన్నాయా, లేదా? బి.సిలకు ఏ మేరకు ఇవ్వాలనేది ఉందా? అన్ని శాఖలలో టోటల్ స్ట్రెంగ్త్ ఎంత? ఎస్.సి, ఎస్.టి, బి.సిలకు ఏ మేరకు స్ట్రెంగ్త్ ఉండాలో ఆ మేరకు ఉందా అనేది చెబితే బ్యాక్‌లాగ్ పూర్తయిందా, లేదా అనేది మాకు తెలుస్తుంది. బ్యాక్‌లాగ్ వేరు, రెగ్యులర్ వేకెన్సీల సమస్య వేరు అని రకరకాలుగా చెబుతున్నారు. వారికి రావలసిన వాటా వచ్చిందా, లేదా? మధ్యప్రదేశ్‌లో బ్యాక్‌లాగ్ తగ్గించడానికి ఒక మెథడ్ తయారు చేశారు.

ఛైర్మన్ః నో నో, ఇది రిలవెంట్ కాదు. మంత్రిగారూ మీరు చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మధ్య ప్రదేశ్‌లో ఒక విధానం పెట్టారు. దాని ప్రకారం ఆ పోస్టులను భర్తీ చెయ్యడానికి 81వ సవరణ ప్రకారం మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక పద్ధతి పెట్టింది. ఏదయినా ఒక శాఖ, కార్యాలయం ప్రారంభం అయినప్పటి నుంచీ ఎన్ని పోస్టులు మంజూరు ఆయ్యాయి, ఎంత మంది ఎస్.సి, ఎస్.టిలు నియామకం అయ్యాయి అనేది చూశారు. రెండిటికి మధ్యన వ్యత్యాసం బ్యాక్‌లాగ్ అవుతుంది. ఫలితం బాగా వచ్చింది. కనీసం ఈ ప్రభుత్వం మొత్తం ఉన్న గవర్నమెంట్ ఎంప్లాయిస్

ఎందరు, రిజర్వేషన్ ప్రకారం రావలసిన పోస్టులు వచ్చాయా, వాటిలో ఎంత మంది రిక్రూట్ అయ్యారు, ఎన్ని కావాలి అనే వివరాలతో వైట్ పేపర్ ఇచ్చే ఏర్పాటు చేస్తారా? ఈ రోజు కాకున్నా, సోమవారానికయినా ఇస్తారా?

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. ఆర్. పుష్పరాజు: చాలా సమాచారం నా వద్ద ఉంది. భయపడే సమస్య లేదు. రాష్ట్ర ప్రభుత్వంలో గల మొత్తం ఉద్యోగుల సంఖ్య, కార్పొరేషన్స్, డిపార్ట్‌మెంట్స్‌లో కానీ ఎస్.సి, ఎస్.టిలు ఎందరు ఉన్నారు, వారికి సంబంధించిన పోస్టులెన్ని ఉన్నాయి అనే మొత్తం డేటా గవర్నమెంట్ వద్ద ఉంది. ప్లేస్ చెయ్యమంటే చేస్తాను. బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఎన్ని ఉన్నాయనేది, ఎన్ని ఫిలప్ చేశామనేది సభ దృష్టికి తెచ్చాము. ఆ సమాచారం గౌరవ సభ్యులకు పాసాన్ చేస్తాము. అన్ని బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చెయ్యడం జరుగుతుంది. చిట్టచివరి వేకెన్సీని కూడా చేస్తాము. రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌అంటే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కానీ కాంట్రాక్ట్ నియామకాలలో కానీ అన్నిటిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేసి తీరుతాము అని సభాముఖంగా తెలియచేస్తున్నాను.

శ్రీ డి. గోపాల్(సూర్యాపేట): ఎప్పటికి చేస్తారు? రెండు సంవత్సరాల నుంచీ చెబుతున్నాము.

( ఇంటరప్షన్స్ )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఇంతవరకూ బ్యాక్‌లాగ్ వేకెన్సీలకు సంబంధించిన నియామకాలు పూర్తి చేసే విషయంలో సరైన విధంగా ముందుకు రావడం లేదు. అట్లాగే కాంట్రాక్ట్ పోస్టులకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తించే విధంగా ఆలోచించడం లేదు. విలేజ్ సెక్రెటరీస్ విషయంలో ఏ మాత్రం ఆలోచించడం లేదు. విద్యావాలంటీర్స్ విషయంలో ఏ మాత్రం ఆలోచించడం లేదు. గవర్నమెంట్, కార్పొరేషన్స్,యూనివర్సిటీలలో కానీ, ఎయిడెడ్ సంస్థలలో కానీ ఏ ఒక్క విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పూర్తిగా పాటించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసనగా, కనీసం వైట్ పేపర్‌ను సోమవారం నాటికి సమర్పించడానికి కూడా ముందుకు రాకపోవడం పట్ల మా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తున్నాము. 75 జి.వోను విత్‌డ్రా చేస్తూ దానికి బదులు బిల్లు తెచ్చి, 8000లకు పై ఉన్న ఎయిడెడ్ పోస్టులను వెంటనే ఫిలప్ చేయడం, వాటికి సంబంధించిన రిజర్వేషన్స్ అమలు చెయ్యకపోవడం పట్ల నిరసనగా కాంగ్రెస్ పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(షేం, షేం అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా , కాంట్రాక్ట్ పద్ధతిలో ఇప్పటి వరకూ భర్తీ చేసిన 8,130 పోస్టులలో 1,832 ఎస్.సి, ఎస్.టిలకు రావాలి. దీని విషయంలో క్లారిటీ రాకుండా చేశారు. యూనివర్సిటీలలో 4545 పోస్టులను భర్తీ చేశారు. వాటిలో 1023 పోస్టులు ఎస్.సి, ఎస్.టిలకు రావాలి. ఆ వివరాలు ఇవ్వలేదు. డిపార్ట్‌మెంట్స్‌వారీగా చేస్తే, జ్యుడిషియరీలో చాలా తక్కువగా ఉంది. హైకోర్టుకు ఒక ఉత్తరం వ్రాస్తే కాగ్నిజెన్స్‌లోకి తీసుకుంటుంది. కనీసం హైకోర్టుకు తెలియచేస్తామని కూడా చెప్పడం లేదు.
5 శాతం గల అగ్రకులాల పెద్దలకు ఉద్యోగావకాశాలు 70 శాతం ఉన్నాయి. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న విధానానికి నిరసనగా ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ (ఎం) పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేశారు)

ఛైర్మన్: సభ రేపు ఉదయం గం. 8.30 నిమిషముల వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి శుక్రవారం, తేదీ 15, నవంబర్, 2002 ఉదయం గం. 8.30 లకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం గం. 2.07 నిమిషములకు వాయిదా పడినది.)

-----------